WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
గురువారం ఏప్రిల్ 24, 2025 | సంపుటి - 21 | సంచిక 217 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. అయితే ఫలితాలు వచ్చి 24 గంటలు కూడా గడవక ముందే ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పరీక్షల్లో తాము ఫెయిలయ్యామన్న మన స్తాపంతో మంగళవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నలుగురు విద్యార్థులు బలవన్మరణాని కి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

▸▸తరువాయి 5లో

## వాళ్లను ఊరికే వదలబోం

### గట్టిగా బదులిస్తాం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



2

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలి పెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు.



# ఉగ్ర వేట మొదలైంది

జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండ

**శ్రీనగర్, (నినాదం):** ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అమానుష దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టి, బాధితులకు న్యాయం చేసేందుకు బలగాలు పూర్తి స్థాయిలో దృష్టిసారించాయని ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గాం దాడులు తప పనేనంటూ అంతగా ప్రాచుర్యంలో లేని కశ్మీర్ రెసిస్టెన్స్ మిలిటెంట్ గ్రూప్ ప్రకటించుకుంది. 85,000 మందికి పైగా బయటవ్యక్తులు (ఔట్ సైడర్స్) కశ్మీర్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకోవడం ద్వారా డెమోగ్రాఫిక్ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మిలిటెంట్ గ్రూప్ సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారంనాడు తాము ఎవరిపై దాడి చేశామో ఆ టూరిస్టులు సాధారణ టూరిస్టులు కాదని, భారత భద్రతా ఏజెన్సీలతో ముడిపడిన వ్యక్తులని పేర్కొంది.

▸▸తరువాయి 2లో

## గుణపాఠం నేర్పుతాం : నరేంద్ర మోదీ



పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో.. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో క్యాబినెట్ భద్రతా కమిటీ(సీసీఎస్) అత్యవసర సమావేశమైంది. ఈ సమావేశంలో కీలక విషయాలపై చర్చిస్తున్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌కు వెళ్లిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. అటు నుంచి వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఉగ్రదాడిపై స్పందించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్

2

## తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన

- ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు
- కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలి: మీనాక్షి నటరాజన్
- మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలి : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీ భవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు.

▸▸తరువాయి 2లో

## ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు

- వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు
- మంచి వ్యక్తి.. సమర్థమైన వ్యక్తి :సీఎం చంద్రబాబు



**అమరావతి (నినాదం):** టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. వీరయ్య హత్యను జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. తాను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసిందని చెప్పారు. హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

▸▸తరువాయి 2లో

## కలకలం రేపుతున్న పోక్సో కేసులు



- 2024లో దాదాపు 449 కేసులు... ఈ ఏడాది మార్చి వరకు 157 కేసులు నమోదు

వివరాలు 2లో..

## నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు, (నినాదం):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు సాధించడానికి అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

▸▸తరువాయి 2లో

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

రజతోత్సవ సభను విజయవంతం చేసుకుందాం: కేటీఆర్

పహల్గం ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు నివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు

- హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్
- రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారు

సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణం



**ఎల్కతుర్తి, హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు.

▸▸తరువాయి 10లో

## అఘోరీ అరెస్ట్

- ఉత్తర ప్రదేశ్ లో అరెస్టు, చేవెళ్ల కోర్ట్ లో హాజరు పరిచిన పోలీసులు
- 14రోజులు రిమాండ్ విధించిన చేవెళ్ల కోర్ట్
- కంది జైలుకు తరలింపు
- పూజల పేరుతో లక్షల్లో మోసం
- వివరాలు వెల్లడించిన మొకిల పోలీసులు



**చేవెళ్ల, (నినాదం ):** రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనంగా మారిన లేడి అఘోరి అలియాస్ శ్రీనివాస్ ఓ మహిళాను మోసం చెసిన కేసులో సైబారాబాద్ పోలీస్ విభాగంలోని మొకిల పోలీసులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ములోఅరెస్టు చేశారు.

2










Protium

# ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)

నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్: ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

## బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయాల సేవల నోటీసు.

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం ఎన్‌బిఎఫ్‌సి వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీ, అనుషంగీక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా ప్రత్యామ్నాయ సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీస్ తేది | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్ఆర్) |
|---|---|---|---|
| రుణ ఖాతా నెం. GS144EEL2467018, 1. (రుణగ్రహీత) ఎ. న్యూ టేస్టీ టైమ్ ఫుడ్ కోర్ట్, (ప్రొప్రైటర్ మాలోత్ సరోజ భర్త బూర్గుల సతీష్ (సహ- రుణగ్రహీత), బి. మాలోత్ సరోజ భర్త బూర్గుల సతీష్, సి. బూర్గుల సతీష్ బూర్గుల రాములు, డి. బూర్గుల ఉపేంద్ర భర్త బూర్గుల సతీష్, 2. చిరునామాలు: ప్లాట్ నెం 228, టీచర్స్ కాలనీ, మీర్‌పేట్, బి ఎన్ రెడ్డి నగర్, హనుమాన్ దేవాలయం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500079 మరియు ఇ.నెం. 5/135, ప్రభాత్ నగర్, పాల్వంచ, పిఓ పాలోంచ, జిల్లా భద్రాద్రి కొత్తగూడెం, గవర్నమెంట్ హై స్కూల్ దగ్గర, తెలంగాణ-507115 మరియు ఇ.నెం. 3 177/54/1, ప్లాట్ నెం. 66, విఘ్నేష్‌పురి కాలనీ, సరూర్ నగర్, మండలం, మీర్‌పేట్, కె వి రంగారెడ్డి, హైదరాబాద్ తెలంగాణ 500097 మరియు ఇ.నెం. 1-35, బీరిశెట్టి గూడెం, నర్సింహులపేట్ మండల్ దాల్తా, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506324. | 02.03.2025 | 11 మార్చి, 2025 | 10 ఏప్రిల్, 2025 నాటికి రూ. 44,76,516.16/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల పదహారు మరియు పైసలు పదహారు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తుల వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అబిడ్స్, చందర్‌ఘాట్ స్కూల్ లేన్ వద్ద మున్సిపల్ నెం.లు 5-8-599, 5-8-599/ఏ మరియు 5-8-599/సితో గల ఆవరణములోని రతన్‌మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 16.31 చ.గ.ల భూమి గల అవిభాజ్యవాటాతో పాటు 587 చ.అ.ల విస్తీర్ణముతో విడిగా మున్సిపల్ నెం. 5-8-599, 599/ఏ/ఎస్/6తో రెండవ అంతస్తులోని షాప్ నెం. ఎస్6 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 35' వెడల్పు రోడ్డు, చందర్‌ఘాట్ హైస్కూల్ లేన్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారు, పడమర: లేన్. రతన్‌మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్ నెం. ఎస్6 యొక్క సరిహద్దులు: ఉత్తరం: షాప్ నెం. ఎస్-7, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ప్యాసేజ్ మరియు కారిడార్, పడమర: షాప్ నెం. ఎస్-8

పైన తెలిపిన రుణగ్రహీత ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసానములతో, రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు హక్కు కలిగివున్నారు.
SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు. సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం బదిలీ లేదా అమ్మకపు తేదీ కంటే ముందుగా ఏసమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)కు చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)చే వెచ్చించిన వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తి అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, తేది: 24.04.2025 — సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

# తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన

టాస్క్ –2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్, టాస్క్–3లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కో ఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్ర నేతలు తెలంగాణలో జరుగుతున్న జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలి: మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని.. బ్రిటిష్ వాళ్లతో కూడా పోరాటం చేసిందని ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. విస్తృత భావజాలం ఉన్న పార్టీ అని.. జాతీయ స్థాయి ఆలోచనలతో కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలతో నడుస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని సూచించారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం వారి చిత్తశుద్ధితో సీరియస్‌గా పని చేయాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ప్రస్తుతం గుజరాత్ మోడల్‌గా పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని సూచించారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ సూచించారు.

# ఉగ్రవేట మొదలైంది

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పలువురు పర్యాటకులు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఇందుకోసం శ్రీనగర్ నుంచి అదనపు విమానాలను నడుపుతున్నారు. పలువురు పర్యాటకులు శ్రీనగర్‌లో హోటళ్లను ఖాళీ చేసి టాక్సీల్లో వెళ్లిపోతున్న దృశ్యాలు స్థానిక టీవీల్లో ప్రసారమవుతున్నాయి. "ఇలాంటి పరిస్థితుల్లో మా పర్యటనను ఎలా కొనసాగించగలం?" అని ఢిల్లీ నుంచి వచ్చిన పర్యాటకుడు సమీర్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఉద్రిక్తతల మధ్య ప్రయాణం కొనసాగించలేమని, వ్యక్తిగత భద్రతకు తాము ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండ కాగా, పహల్గాం ఉగ్రదాడిని అత్యంత పాశవిక దాడిగా నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడిని సామాజిక మాధ్యమంలో తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా అండగా ఉంటుందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇటలీ ప్రధాని మెలోని సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. అమాయక ప్రజానీకంపై ఉగ్రదాడులు ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అన్నారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పహల్గాం ఘటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మా అతిథులు లోయను (కశ్మీర్) విడిచిపెట్టి వెళ్లిపోతుండటంతో హృదయం బరువెక్కిపోయింది, అయితే ఇదే సమయంలో వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులు సురక్షితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వ యంత్రాగానికి ఆదేశాలిచ్చామని చెప్పారు. మరోవైపు, ఉగ్రదాడులకు పాల్పడిన వారి వెనుక ఎవరున్నారనేది అధికారికంగా ఇంకా ధ్రువీకరణ కానప్పటికీ పాక్ తీవ్రవాద గ్రూపులే ఈ అమానుషానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, పహల్గాం దాడిలో పలువురు టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడంపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ ఖాన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

**గుణపాఠం నేర్పుతాం : నరేంద్ర మోదీ**

సింగ్.. పాకిస్తాన్‌కు పరోక్షంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్తాన్ పేరును ప్రస్తావించకుండానే.. 'ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని ప్రజలకు హామీ ఇస్తున్నాను. ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడమే కాకుండా.. తెర వెనుక కూర్చుని భారత గడ్డపై ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్న వారికి గుణపాఠం నేర్పుతాం' అని రాజ్‌నాథ్ సింగ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోని పర్యాటక కేంద్రమైన బైసారన్ మైదానంలో మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 20 మంది టూరిస్టులు చనిపోయారు. 2019 పుల్వామా దాడి తరువాత కశ్మీర్ లోయలో జరిగిన అత్యంత ఘోరమైన దాడి. దీనికి ప్రతీకార చర్య ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పుల్వామా దాడి తరువాత భారత్.. ఉగ్రవాదులపై సర్జికల్ స్ట్రైక్ చేపట్టింది. ఇప్పుడు కూడా అదే తరహాలో దాడి చేసే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. మరోవైపు ప్రధాని నేతృత్వంలో జరుగుతున్న అత్యున్నత స్థాయి సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది.

**వాళ్లను ఊరికే వదలబోం..**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్న వారిని ఉపేక్షించేది లేదని, త్వరలోనే భారత్ గట్టి జవాబిస్తుందని హెచ్చరించారు. "ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిస్తాం. ఉగ్రవాదుల వెనుక ఉండి కుట్రలు నిడిపిస్తున్న వారిని సైతం టార్గెట్ చేస్తాం" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఘటన, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠితో సుమారు రెండున్నర గంటల సేపు రాజ్‌నాథ్ బుధవారంనాడు సమావేశమయ్యారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ అన్నారు. దాడికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు. భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు**

ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# అఘోరీ అరెస్ట్

మొకిల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం లోని ప్రగతి రిసార్ట్ కు చెందిన సినీ నిర్మాత ను లేడి అఘోరి అలియాస్ శ్రీనివాస్ (28). సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకొని తనను ఆధ్యాత్మిక రక్షకుడుగా చూపిస్తూ ఆమెను భావోద్యోగ పూరితంగా ప్రభావితం చేసి, తన కుటుంబన్ని ద్రుష్టశక్తులనుంచి రక్షించేందుకు తంత్ర పూజలు చేయవల్సిన అవసరం ఉందని చెప్పి తనను నమ్మించి ఒక సారి 5 లక్షలు తరువాత మరోసారి బెదిరించి 4.80లక్షలు తీసుకున్నాడు. బాధితురాలుని కత్తులతో, తుపాకులతో తంత్ర శక్తులతో చంపేస్తానని బెదిరుస్తూ ఇంకా 5 లక్షలు ఇవ్వమని డిమాండ్ చేసాడు. దింతో బాధితురాలు భయంతో పోలీసులను ఆశ్రయించిండిన్నారు. 308(5), 318(1), 351(3), 352 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని నిందితుడి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాని ఏర్పాటు చేసుకొని అరెస్టు చేశామున్నారు. నిందితుడి వద్దనుంచి హోండాయి i20 కార్, 5,500 రూపాయలు స్వాధీనం చేసుకున్నామున్నారు. తనను తాను అఘోరి మాత అని చెప్పుకుంటూ ఆధ్యాత్మిక వేశాధారణలో కనిపిస్తు ప్రజలను మాయమాటలు చెపుతూ ఆర్థికంగా లబ్ధిపొందుతున్నాడున్నారు. నిందుతుని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి చేవెళ్ల కోర్ట్ లో హాజరుపరిచగా 14రోజులు రిమాండ్ విధించిందిన్నారు. దింతో కంది జైలుకు తరలించాముని మొకిల సిఐ వీర బాబు తెలిపారు.

**"ప్రజలకు సూచనలు":**

– సైబారాబాద్ పోలీస్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.
– తంత్ర శక్తులు ఉన్నాయని, పూజల పేరుతో డబ్బు డిమాండ్ చేసి మోసగాళ్లను నమ్మొద్దన్నారు.
– ఇటువంటి అనుమానాస్పద కార్యకలాపాలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు

12 బృందాలతో దర్యాప్తు చేయిస్తున్నామన్నారు కరుడుగట్టిన నేరస్తులతో వీరయ్యను హత్య చేయించారని, 53 కత్తిపోట్లు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అని సీఎం కీర్తించారు. యువగళం సమయంలో 100 రోజులు లోకేష్‌తో తిరిగారని గుర్తు చేశారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలోనూ రైతులకు అండగా నిలబడ్డాడన్నారు. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేకపోతున్నానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సీసీటీవీ కెమెరాల నుండి క్లూస్ కూడా తీసుకుంటున్నామని.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీఎం సూచించారు. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారన్నారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతామని.. కఠిన శిక్ష విధిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ కుటుంబ సభ్యుల్లాగా వీరయ్య కుటుంబాన్ని చూసుకుంటామన్నారు.

నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదని.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదన్నారు. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలి పెట్టబోమని తేల్చి చెప్పారు.
వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు..ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ల్యాండ్ అసైన్మెంట్ ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీమ్ వర్క్ ద్వారా పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాను 5వ స్థానం నుంచి మూడవ స్థానానికి తీసుకురావాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పి–4 కార్యక్రమం కింద ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. దీపం పథకం మొదటి దశలో సబ్సిడీ అందించామని, అదే విధంగా రెండవ దశలో కూడా లబ్ధిదారులకు అందించడంలో ఎంపీడీవోలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. త్వరలో 9,407 కోట్ల రూపాయలతో తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వర్తింప చేస్తామన్నారు. తాగునీటి విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ వద్ద అందుబాటులో నిధులు ఉంచారన్నారు.

Chola
Enter a better life

# చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

## డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. (లు). : HL25ERI000133411 1. శ్రీ/శ్రీమతి సమ్మయ్య రెండ్ల 2. శ్రీ/శ్రీమతి రెండ్ల మధునక్క ఇరువురి నివాసం: ఇ.నెం 1-21, కథేర్సాల, చెన్నూర్, మంచిరియల్, హనుమాన్ టెంపుల్ దగ్గర, ఆదిలాబాద్, తెలంగాణ - 504201 మరియు ఇ.నెం. 1-15, కథేరసాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా, కథేరసాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 504201 | Rs. 24,50,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 25,54,176/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు యాభై నాలుగు వేల నూట డెబ్బై ఆరు మాత్రమే) | మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, కథెరసాల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 80 చ.అ.లు కలిగిన ఇం.నెం. 1-15 (అస్సెస్‌మెంట్ నెం.15) గల గృహముతో కలుపుకొని 488 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్, కథెరసాల శివారు వద్ద ఉన్న ఆస్తి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మల్లెవేన రాయమల్లు భూమి, ఉత్తరం: వాసాల రమేష్ ఇల్లు, దక్షిణం: రత్న భాస్కర్ రెడ్డి భూమి. |
| 2 | రుణ ఖాతా నెం. (లు). : HL24DCH000092687 1. శ్రీ/శ్రీమతి ఎన్ లక్ష్మి 2. శ్రీ/శ్రీమతి సంజుటి కృష్ణ ఇరువురి నివాసం: ఇ.నెం. 5-79, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్ హయత్‌నగర్, కె వి రంగా రెడ్డి, కృష్ణవేణి హైస్కూల్ దగ్గర, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 501505 మరియు ఇం.నెం.5-70, ప్లాట్ నెం.58 ఉత్తర భాగం, అబ్దుల్లాపూర్ గ్రామ పంచాయితీ, అబ్దుల్లాపూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501512. | Rs. 30,00,000/- | 18.04.2025 15.04.2025 నాటికి రూ. 31,33,515/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పదిహేను మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 166.6 చ.గ.ల విస్తీర్ణము సర్వే నెం.లు 239 భాగము మరియు 240 భాగము లోని ప్లాట్ నెం.58 ఉత్తర భాగములో నిర్మించబడిన 528.38 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన నెం. 5-70 గల గృహం యావదాస్తి. సరిహద్దులు - ఉత్తరం - ప్లాట్ నం. 57, దక్షిణం - ప్లాట్ నం. 58 దక్షిణ భాగం, తూర్పు - ప్లాట్ నం. 51, పశ్చిమం - 20' వెడల్పు రోడ్డు. |
| 3 | రుణ ఖాతా నెం. (లు). : HL05WGL000015852 1. శ్రీ/శ్రీమతి శ్రీనివాస్ బండారి 2. శ్రీ/శ్రీమతి సరిత బండారి ఇరువురి నివాసం: ఇ.నెం. 18-3-45/బి, కాశికుంట, వరంగల్, నా, వరంగల్, తెలంగాణ - 506002 మరియు ప్లాట్ నెం. 8 పార్ట్ సర్వే నెం. 108, 111 & 112 నాగేంద్ర నగర్ కశికుంట శంబునిపేట్ ఉరుస్ ఫోర్ట్ వరంగల్ వరంగల్ అర్బన్, నాగమ్మయ్య టెంపుల్ సమీపాన, హన్మకొండ- 506005. | Rs. 28,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 29,43,824/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు మాత్రమే) | వరంగల్ (ఫోర్ట్), సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలోని మరియు వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, వరంగల్ సిటీ & జిల్లా (అర్బన్), ఉరుస్ ఖిల్స్ (ఫోర్ట్)- వరంగల్ మండలం (పూర్వపు వరంగల్ మండలం), నాగమయ్య టెంపుల్ సమీపాన ఉన్న ఉరుస్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.లు 108, 111 & 112, విస్తీర్ణం 200.24 చ.గ.లు (లేదా) 167.42 చ.మీ.లు గల ఖాళీ ప్లాట్ నెం. 8 (భాగము8) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు - మడిశెట్టి ప్రసాద్ ఓపెన్ ప్లాట్, పశ్చిమం - నజీర్ ఓపెన్ ప్లాట్, ఉత్తరం - 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం - ఇతరుల యొక్క ఓపెన్ ప్లాట్ నెం.8 (భాగం). |
| 4 | రుణ ఖాతా నెం. (లు). : X0HLHBD00001963314 1. శ్రీ/శ్రీమతి దామోదర్ గల్లా 2. శ్రీ/శ్రీమతి మీనా రవి ఇరువురి నివాసం: ప్లాట్ నెం 102, సిబిఆర్ రెసిడెన్సీ, లాంకో హిల్స్ రోడ్, మణికొండ, మొయినాబాద్, తెలంగాణ - 500075 మరియు ప్లాట్ నెం 102, సిబిఆర్ రెసిడెన్సీ, లాంకో హిల్స్ రోడ్, మణికొండ హెచ్‌పి గ్యాస్ గోడౌన్ పక్కన మొయినాబాద్ - 500075. | Rs. 31,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 29,77,507/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఏడు మాత్రమే) | ఆం.ప్ర., రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, మణికొండ జాగీర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 1000 చ.గ.లు లేదా 836.0 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 39 భాగము మరియు 45/1/ఎ భాగము లో భాగముగా ఏర్పడిన ప్లాట్ నెం. 1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం - ప్లాట్ నెం. 2, దక్షిణం - రోడ్డు, తూర్పు - సర్వే నెం. 39 & 45/1లో భాగం, పశ్చిమం - 25'-0- వెడల్పు రోడ్డు. |
| 5 | రుణ ఖాతా నెం. (లు). : HL09KHL000064295 1. శ్రీ/శ్రీమతి విజయ కుమార్ కుమ్మరి 2. శ్రీ/శ్రీమతి ఇందిరా దమ్మల్ల ఇరువురి నివాసం: ఇ.నెం. 3-7-182/22/ఎ/1/ఎ/1, సుందరయ్య నగర్, గాంధీ చౌక్, ఎఫ్‌సిఐ గోడౌన్స్ దగ్గర, ఖమ్మం, తెలంగాణ - 507003 మరియు 141/ఇ, ఇ.నెం. 3-7-182/22/ఎ/1/ఎ/1, ప్లాట్ నెం. 6 పార్ట్ సుందరయ్య నగర్, ఖమ్మం 507003. | Rs. 21,50,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 22,57,289/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సుందరయ్య నగర్, ఖమ్మం రెవెన్యూ యొక్క మింజుమలే, రెవెన్యూ సర్వే నెం. 141/*C, లోని ప్లాట్ నెం.6 ప్రకారం 100 చ.గ.ల విస్తీర్ణము గల పూర్తి ఇంటి స్థలము మరియు అన్ని స్థాపనలు మరియు అన్ని శానిటరీతో 29.06 చ.అ.ల ప్లింత్ ఏరియా పై నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్‌తో నూతనముగా కేటాయించబడిన ఇం.నెం. 3-7-182/22/ఎ/1/ఎ/1తో ఆర్‌సిసి రూఫ్ నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: ఇతర ప్లాట్, ఉత్తరం: ప్లాట్ నెం.6లోని కోలిపాక కృష్ణయ్య ఇల్లు, దక్షిణం: ఎ.మాధురి ఇల్లు ప్లాట్ నెం.6 భాగం |
| 6 | రుణ ఖాతా నెం. (లు). : HL25SDD000083041 1. శ్రీ/శ్రీమతి సొన్నయిల రాకేష్ 2. శ్రీ/శ్రీమతి సొన్నయిల సుమిత్ర ఇరువురి నివాసం: తండ్రి స్నైల రాకేష్ కేరాఫ్ ఎస్ నగేష్ 7-45 పోచమ్మ నగర్, మండలం మోమిన్‌పేట్ మోమిన్‌పేట్ మోమిన్‌పేట్ మోమిన్‌పేట్ కె.వి. రంగారెడ్డి తెలంగాణ 501202, బసవేశ్వర దేవాలయం, రంగారెడ్డి, తెలంగాణ - 501202 మరియు యు/సి ఇల్లు, ప్లాట్ నెం 66 మోమిన్‌పేట్ గ్రామపంచాయతీ మోమిన్‌పేట్ గ్రామం మోమిన్‌పేట్ మండలం వికారాబాద్ జిల్లా తెలంగాణ-501202 | Rs. 20,00,000/- | 18.04.2025 11.04.2025 నాటికి రూ. 20,87,621/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఇరవై ఒకటి మాత్రమే) | టి.ఎస్., వికారాబాద్ జిల్లా, ఎస్.ఆర్.ఓ. వికారాబాద్ వద్ద నమోదైన టి.ఎస్., వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండలం, మోమిన్‌పేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ప్లాట్ నెం.66 విస్తీర్ణంలో ఉత్తర దక్షిణం 50' అడుగులు × తూర్పు పడమర 27' అడుగులు =1350' చదరపు అడుగులు లేదా 150 చదరపు గజాలు లేదా 125.41 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న సర్వే నెం. 343లోని విక్రేత యొక్క ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం -ప్లాట్ నెం. 57 దక్షిణం - 20'-0" వెడల్పు రోడ్డు, తూర్పు - ప్లాట్ నెం.65. పశ్చిమం- ప్లాట్ నెం.67. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేన్నట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
ప్రదేశం: మంచిర్యాల, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, వికారాబాద్, తెలంగాణ — అధీకృత అధికారి
తేది: 18.04.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

केनरा बैंक — కెనరా బ్యాంక్ — భారత ప్రభుత్వ రంగ సంస్థ — सिंडिकेट Syndicate

అబిడ్ రోడ్ బ్రాంచ్ (0606)
ఇ-మెయిల్ : cb0606@canarabank.com
ఫోన్ నెం.040-23438698/31/33

## లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో గల పేర్లు వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవల లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ ఎల్‌ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్‌ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు.
దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/ వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరిచెదరు.

| క్ర.సం. | బ్రాంచ్ పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెంబర్ | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 1138 | రూ.24,072.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మహ్మద్ ఖాజా షాహబుద్దీ ఇం.నెం.11/5/152, ఫ్లాట్ నెం.203, అంబ్రేల్ల టవర్స్, రెడ్ హిల్స్ - 500004. |
| 2 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 52 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అజామ్ మోయినుద్దీన్ 4-1-1/7ఎ, బఫన బిల్డింగ్స్, కింగ్ కోఠి, హైదరాబాద్- 500001 |
| 3 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 678 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | విజయలక్ష్మి భర్త భగవాన్‌దాస్ ఇం.నెం.4-1-1225/404, అనంతలక్ష్మి రెసిడెన్సీ, బొగ్గులకుంట, కింగ్ కోఠి -500001 |
| 4 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 621 | రూ.12,036.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | చందర్ ప్రభ ఆర్-97, 2వ అంతస్తు, ఖిర్కి ఎక్స్‌టెన్షన్ మల్వియ నగర్, ఎన్‌డి- 110017 |
| 5 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 1003 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కమ్లా సి మన్‌కని 3.4.760/1, 4వ అంతస్తు, అమ్రిత్ చాయఅపార్ట్‌మెంట్స్, బర్కత్‌పుర- 500001 |
| 6 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 64 | రూ.23,315.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | దీపక్ తోలరామ్ బాబన్ మెస్సర్స్ హేమం ట్రేడింగ్ ఎల్‌ఎల్‌సి పి.ఓ. బాక్స్47077, దుబాయి యుఎఇ zzzzzz |
| 7 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 139 | రూ.9,977.02 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎ. ఇందిరా బాయి క్లర్క్, ల్యాండ్ రెవెన్యూ కమీషనర్ నాంపల్లి స్టేషన్ రోడ్- 500009 |
| 8 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 686 | రూ.7,670.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | హూర్ ఫాతిమా పోస్ట్ బాక్స్ 8796 రియాద్ కె.ఎస్.ఎ. |
| 9 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 739 | రూ.20,385.03 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మంజుల వర్షిణి భర్త లేట్ రాజ్ కుమార్ గుప్తా ఇం.నెం.6 1 1057, సెన్సేషన్ సినిమా కాంపౌండ్, లక్డికాపూల్, ఖైరతాబాద్ - 500004 |
| 10 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 72 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | డా॥ ఎ. రవి కుమార్ ఫ్లాట్ నెం.5, లా హాస్పిటల్ కర్లు, స్కాట్‌ల్యాండ్ |
| 11 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 410 | రూ.7,316.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కనీజ్ ఫాతిమా ఇం.నెం.3-5-782/52/1/ఎఫ్/1, పర్ద గేట్, కింగ్ కోఠి - 500029 |
| 12 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 371 | రూ.7,049.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సిరాజున్నీషా ఖాదీర్ కేరాఫ్ సదిఖ్వ అహ్మద్, ఇం.నెం.1 ఎ.సి.గార్డ్స్- 500001 |
| 13 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 56 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఆర్.కోటేశ్వర రావు-ఆర్. విఎ ఇం.నెం.1-10-17, అశోక్ నగర్, హైదరాబాద్- 500009. |
| 14 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 617 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సౌమ్య పి.ఎస్.నెం.96/112, 3వ మెయిన్ రోడ్, టాటా సిల్క్ ఫార్మ్, బసవనగుడి - 560004 |
| 15 | అబిడ్ రోడ్ (0606) 7382932142 | 536 | రూ.52,611.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అశోక్ కుమార్ ఫ్లాట్ నెం.3, అమర్‌దీప్ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం.13/2, సెక్టార్-9, రోహిణి-110085. |

తేది : 24.04.2025, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ప్రశాంతంగా ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్

## రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి78.57 శాతం పోలింగ్

**హైదరాబాద్, (నినాదం):**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం నమోదు అయ్యింది.ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తుతో తీసుకువచ్చిన పిదప పరిశీలన చేసిన తర్వాత స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది.



# ఇది వండిపెట్టినా వడ్డించుకో చేతగాని ప్రభుత్వం..

అలంపూర్ : కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి భక్త యాత్రికుల కోసం అవసరమైన వసతి గృహాలు ఏర్పాటు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం వాటిని ఉపయోగంలోకి తేవడానికి కూడా చేతకావడం లేదని బీజేపీ ధ్వజమెత్తింది. ప్రజాపాలనపై ఏమాత్రం అవగాహన లేని ప్రభుత్వం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం బీజేపీ నాయకులు రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ క్షేత్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా సుమారు రూ.37 కోట్ల నిధులతో నిర్మించిన యాత్రికుల వసతిగృహ భవన సముదాయాన్ని సందర్శించి మాట్లాడారు. భవనం నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగంలోకి తేలేకపోతుందని విమర్శించారు. అన్నం వండి వడ్డించినా కూడా తినలేని దీనస్థితిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ కోరిక మేరకు ప్రసాద్ స్కీమ్ భవన సముదాయంలో అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి లక్షల విలువైన గదుల సముదాయాన్ని, భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నశాలను అప్పగించినా వాటిని నేటికి వాడుకోలేకపోతున్నారని ఆరోపించారు. యాత్రికల కోసం కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ప్రసాద్ స్కీమ్ భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు నిత్యం ఓపి సౌకర్యం కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, సంబంధిత శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు స్పందించి దవఖానను వినియోగంలోకి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తుచేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE CUM CHEIF JUDICIAL MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT::KUSHAIGUDA
O. S. NO. 43 OF 2025

Between:
P.N. Amaravathi
.... Plaintiff
And
G. Ranjith Kumar & others
....Defendants

To,
1). G. Shivani D/o. Late G. Mallesh, R/O.H.No.1-5-32, Old Alwal, Secunderabad, T.S.
2). G.Manjula W/o. Late G. Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
3). G.Shiva Shankar S/o. Late G.Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
4). G. Shivarani D/o. Late G.Krishna R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
...Defendant No. 4,5,6,7

Please take notice that, the Plaintiff has filed the O.S. No. 43 of 2025 before the Hon'ble Pri Senior Civil Judge cum Cheif Judicial Magistrate Medchal Malkajgiri District at kushaiguda, against Defendant No. 4,5,6,7, and the above matter is posted to 1-05-2025 at 10.30 A.M for your appearance in the above said case, if you fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against Defendant No.4,5,6,7.
// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR
Advocate
H.No. 20-112/A, ROAD NO.4, SHARADA NAGAR, RANGA REDDY DISTRICT AT:: HYDERABAD, PIN: 500060
Cell No. 9346468920

# ఉన్నత చదువుతో జిల్లాకు మంచి పేరు తేవాలి

## • మంత్రి సీతక్క



ములుగు ప్రతినిధి, (నినాదం): ఉన్నత చదువుతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన నిర్వహించగా మంత్రి పాల్గొని విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఇంటర్‌లో మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పించడం జరిగింది. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికా జీ-20 సదస్సుకు డిగ్రీ కళాశాల విద్యార్థులు



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్): దక్షిణాఫ్రికాలో జరిగే జీ -20 సదస్సులో పాల్గొనే వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఆన్ లైన్ ఇంటర్వ్యూ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ గౌడ్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో మే నెల చివరి వారంలో జరగబోయే జీ-20 స్టూడెంట్ సదస్సు ఫైనల్ ఇంటర్వ్యూకు వనపర్తి విద్యార్థిని, విద్యార్థులు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి నలుగురు స్టూడెంట్స్ ఎంపికయ్యారని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి గణేష్, జవహర్ లాల్ ఉన్నారని సూచించారు. సుమారుగా మూడు గంటల పాటు గూగుల్ మీటింగ్ ద్వారా ఐదు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఇంటర్వ్యూ ప్యానెల్ కు హాజరై పాల్గొన్న స్టూడెంట్స్ కు జీ -20 సదస్సు, పర్యావరణం, వ్యవసాయ మార్కెట్లో మధ్యవర్తుల సవాళ్లు-పరిష్కారాలు, సుస్థిర -సమ్మిళిత అభివృద్ధి, అనే అంశాలపై ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడిగి ఫైనల్ ఇంటర్వ్యూకు గైడెన్స్ ఇచ్చినట్టు ప్రోగ్రాం అధ్యక్షులు దామ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా, జీ -20 ప్రాజెక్టు మేనేజ్మెంట్ గణేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా HYDERABAD - CHAMPAPET బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 25.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:
Muthoot Finance Ltd
Ground Floor, H. No: 9-5-1, Beside D-Mart, Champapet - X- Road, Hyderabad District, Telangana State, Pin – 500079.
Phone No - 04024532997/09188902799 09567263857.
Email id - mgcha820@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా ADILABAD - M G ROAD బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 24.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:
Muthoot Finance Ltd
Ground Floor, H.No: 4-3-7/2/5, Plot No: 15, Bhuktapur, Near Gandhi Printing Press, Adilabad, Adilabad District, Telangana State, Pin – 504001.
Phone No – 9567165944, 9188903408
Email id - mgadi2243@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

## HINDUJA HOUSING FINANCE LIMITED

రిజిస్టర్డ్ కార్యాలయం:27-ఎ, డెవలప్‌డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, ఇండియా. E-mail: auction@hindujahousingfinance.com

అనుబంధం- IV-A (రూల్ 8(6)లోని నిబంధనను చూడండి)

ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం - IV-A) (రూల్ 8(6))

[illegible] ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") [illegible] లిమిటెడ్ (HHFL), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, [illegible] ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001కు తనఖా [illegible] యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క [illegible] www.bankeauctions.com [illegible]

ఆస్తి తనిఖీ తేదీ: 18-05-2025. ఇ-వేలం తేదీ/సమయం: 28-05-2025 1100 గంటలు-1300 గంటలు. [illegible] తేదీ: 26-05-2025 [illegible]

**1** AP/WGL/KRNR/A000000605. [illegible]
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 11,61,782/- | రిజర్వ్ ధర రూ. 23,15,781/- | బయానా రూ. 2,31,578/- | స్వాధీనత తేదీ: 22-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28.10.2024 & రూ. 10,97,881/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**2** AP/WGL/WRNG/A000000198. [illegible]
బకాయి ఉన్న మొత్తం రూ. 2,43,163/- | రిజర్వ్ ధర రూ. 12,87,600/- | బయానా రూ. 1,28,760/- | స్వాధీనత తేదీ: 12.09.2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26.04.2023 మరియు రూ. 2,24,031/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**3** AP/KRM/JGTL/A000000175 & CO/CPC/CPCO/A000000238. [illegible]
బకాయి ఉన్న మొత్తం రూ. 11,49,595/- | రిజర్వ్ ధర రూ. 15,08,160/- | బయానా రూ. 1,50,816/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 10,71,273/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**4** AP/KRM/JGTL/A000000159. [illegible]
బకాయి ఉన్న మొత్తం రూ. 8,03,436/- | రిజర్వ్ ధర రూ. 15,93,976/- | బయానా రూ. 1,59,398/- | స్వాధీనత తేదీ: 15-02-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 7,50,837/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**5** AP/KRM/JGTL/A000000158. [illegible]
బకాయి ఉన్న మొత్తం రూ. 7,87,638/- | రిజర్వ్ ధర రూ. 13,05,736/- | బయానా రూ. 1,30,574/- | స్వాధీనత తేదీ: 19-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,57,077/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**6** AP/WGL/KMAM/A000000081. [illegible]
బకాయి ఉన్న మొత్తం రూ. 5,42,433/- | రిజర్వ్ ధర రూ. 13,55,340/- | బయానా రూ. 1,35,534/- | స్వాధీనత తేదీ: 22-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28/10/2024 మరియు రూ. 5,15,167/-
స్థిరాస్తి వివరణ: [illegible]

**7** AP/WGL/WRNG/A000000385. [illegible] షామీర్‌పేట్, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506167. మరియు ఇం.నెం. 2-28/1 షామీర్‌పేట్ గ్రామం జనగాం మండలం & జిల్లా, షామీర్‌పేట్, జనగాం, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506167
మొత్తం బకాయిలు రూ. 9,92,404/- | రిజర్వ్ ధర రూ. 12,84,960/- | బయానా రూ. 1,28,496/- | స్వాధీనత తేదీ: 21-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 8,48,057/-
స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ జనగాం పరిధిలోని తెలంగాణ- 506167, జనగాం జిల్లా, జనగాం మండలం, శామీర్‌పేట్ గ్రామ పంచాయతీ, శామీర్‌పేట్ గ్రామం వద్ద ఉన్న నివాస భూమి ఇంటి నెం. 2-28/1 (అసెస్‌మెంట్ నం: 170)లో 80.00 చ.గ.లు/66.88 చ.మీ.ల విస్తీర్ణములో 417.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎ. వెంకటరమణ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: ఎ. మల్లయ్య ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎ. శ్రీను ఇల్లు.

**8** AP/WGL/KRNR/A000000403 & AP/WGL/KRNR/A000000627. 1. శ్రీ కాళిదాస్ క్రాంతి....రుణగ్రహీత 2. శ్రీమతి కాళిదాసు ఉమా....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 2-7-38 దిబివాడ, కరీంనగర్, అర్బన్ కరీంనగర్, తెలంగాణ, భారతదేశం 505001
17-04-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 26,80,135/- | రిజర్వ్ ధర రూ.34,30,220/- | బయానా రూ.3,43,022/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 24,35,479/-
స్థిరాస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు కరీంనగర్ టౌన్, ధోబివాడ (ముకరంపుర) లోకాలిటీ వద్ద ఉన్న 108.33 చ.గ.లు లేదా 90.99 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 732.00 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగిన ఇం.నంబర్ 2-7-38 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్. ఐచాన్ యొక్క ఇం.నెం.2-7-15. పడమర: 30'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 10'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మైసమ్మ ఆలయం.

**9** AP/KRM/JGTL/A000000078 & CO/CPC/CPOF/A000001374. 1. శ్రీ మాదాసు రాధా....రుణగ్రహీత 2. శ్రీ మాదాసు సాయిరాం ....సహ-రుణగ్రహీత ఇం.నెం:1-4-307 కోరుట్ల జగిత్యాల, టిఎస్, కోరుట్ల, సెమిఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం 505326
11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 23,87,523/- | రిజర్వ్ ధర రూ.27,20,880/- | బయానా రూ.2,72,088/- | స్వాధీనత తేదీ: 05-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 23,06,380/-
స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల టౌన్ వద్ద ఉన్న సర్వే నెం. 1239/1 నుండి 9లోని మొత్తం 153.70 చ.గ.లు లేదా 128.50 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, (రోడ్డు ప్రభావిత ఏరియా 13.82 చ.గ.లు), 139.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు కలిగిన నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహం (ఇంటి నెం. ఇంకా కేటాయించబడలేదు). సరిహద్దులు: తూర్పు: 21 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: నీలి చిన్న వెంకటి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మాచా రాధా భాయ్ అలియాస్ మాచా రాధా ఓపెన్ ప్లేస్, దక్షిణం: మచా రాధా భాయ్ అలియాస్ మచా రాధా ఓపెన్ ప్లేస్.

**చెల్లింపు విధానం: - అన్ని చెల్లింపులు కరీంనగర్‌లో చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చేయబడతాయి.**

ప్రత్యేక సూచనలు/జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయడాన్ని నివారించాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించవు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్ విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలను చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

**10** AP/WGL/WRNG/A000000369. 1. శ్రీ మాలోతు శ్రీనివాస్..రుణగ్రహీత 2. శ్రీమతి మాలోతు పద్మ..సహ రుణగ్రహీత. 6-120, ఎవి తాండా. చింత నెక్కొండ, వరంగల్ 506122 చింత నెక్కొండ, మెయిన్ రోడ్ దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506122 మరియు ఇంకా: 6-191, అద్దబాట తండా, చింతనెక్కొండ, వరంగల్, ఎవి తండా, చింతా నెక్కొండ, సెమిఅర్బన్, తెలంగాణ 506122.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,41,489/- | రిజర్వ్ ధర రూ.16,34,870.40 | బయానా రూ.1,63,487/- | స్వాధీనత తేదీ: 05-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ.7,36,886/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్ పరిధిలోని మరియు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, అద్దబట్ట తాండ గ్రామం & జిపి వద్ద ఉన్న టైల్స్ ఫ్లింత్ ఏరియా 401.20 చ.అ.లు, 500.66 చదరపు గజాలు లేదా 418.62 చదరపు మీటర్లు విస్తీర్ణము గల గ్రామ పంచాయతీ ఇం.నెం. 6-191 గల ఖాళీ ప్రదేశముతో గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పర్వతగిరి నుండి చింత నెక్కొండ రోడ్డు. పశ్చిమం: 14'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 14'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మాలోతు బాలు ఇల్లు.

**11** AP/KRM/JGTL/A000000228 & CO/CPC/CPOF/A000002405. 1. శ్రీ మేడి రాకేష్ గుప్తా....రుణగ్రహీత 2. శ్రీమతి మేడి మధు శ్రీ....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 6-55/4, మెయిన్ రోడ్, మల్లాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల్, టిఎస్. 505331, మెట్‌పల్లి అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం - 505331.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.33,46,399/- | రిజర్వ్ ధర రూ.59,15,203/- | బయానా రూ.5,91,520/- | స్వాధీనత తేదీ: 15-02-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 32,76,514/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లాపూర్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1967.07 1967.07 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 350.32 చదరపు అడుగులు, 259.98 చ.గ.లు లేదా 217.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 754/6లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ కలిగిన ఇంటి నెం. 6-55/4 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇట్టేడి పెద్ద గంగారాం ఇల్లు, ఉత్తరం: యెగ్యారపు వెంకటాద్రి ఇల్లు, దక్షిణం: మేడి విశ్వనాథం మరియు ఇతరుల ఇల్లు.

**12** AP/WGL/KMAM/A000000023. 1. శ్రీ నాగలింగం ప్రొద్దుటూరి ... రుణగ్రహీత 2. శ్రీదేవి ప్రొద్దుటూరి.... సహ రుణగ్రహీత. 1-1-11/1 నర్సంపేట రోడ్ మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్, నర్సంపేట రోడ్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం 506101
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,44,162/- | రిజర్వ్ ధర రూ.50,60,040/- | బయానా రూ.5,06,004/- | స్వాధీనత తేదీ: 23-07-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26/10/2024 మరియు రూ. 15,88,468/-
స్థిరాస్తి వివరణ: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, హహబూబాబాద్ గ్రామం & రెవెన్యూ పరిధిలోని 69.50 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన ఇం.నెం. 1-1-11/1 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రొద్దుటూరి సత్య నారాయణ ఇల్లు ఇంటి నెం.1-1-11/ఏ & జాయింట్. పడమర: మొహమ్మద్ ఖాజా స్థలం, ఉత్తరం: పి.డబ్ల్యుడి రోడ్డు. దక్షిణం: ప్రొద్దుటూరి లక్ష్మీ కాంతయ్య ఇల్లు.

**13** AP/KRM/JGTL/A000000094 & CO/CPC/CPOF/A000001757. 1. శ్రీ పడఘనే సురేష్....రుణగ్రహీత. 2. శ్రీమతి హోప్పే దామిని....సహ-రుణగ్రహీత. ఇం.నం 5-85/1 సుంకెట్, గ్రామీణ, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం 503225.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,94,386/- | రిజర్వ్ ధర రూ.19,80,472/- | బయానా రూ.1,98,047/- | స్వాధీనత తేదీ: 06-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 8,26,733/-
స్థిరాస్తి వివరణ: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం, సుంకెట్ గ్రామపంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.15 లోని డోర్ నెం.6-86/5 లో 221.65 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ తో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి భవనం (1116.00 చదరపు అడుగులు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల జిపి రోడ్. పశ్చిమం: 18 అడుగుల జిపి రోడ్. ఉత్తరం: ఎస్‌సి కమ్యూనిటీ ఓపెన్ ప్లేస్, దక్షిణం: రవి ఓపెన్ ప్లేస్.

**14** AP/KRM/PDPL/A000000044 & AP/KRM/PDPL/A000000085 & CO/CPC/CPOF/A000001928. 1. శ్రీ పర్శ ప్రభాకర్....రుణగ్రహీత 2. శ్రీ పర్శ మల్లేశ్వరి....సహ రుణగ్రహీత. ఇం.నెం: 7-3-26, జనగామ, సెమిఅర్బన్, రామగుండం, తెలంగాణ, భారతదేశం - 505206
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,42,908/- | రిజర్వ్ ధర రూ.30,21,600/- | బయానా రూ.3,02,160/- | స్వాధీనత తేదీ: 30-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05/11/2024 మరియు రూ.18,68,490/-
స్థిరాస్తి వివరణ: భారతదేశం -505206, తెలంగాణ, జనగామ, రామగుండం. జనగామ, రామగుండం. సెమిఅర్బన్, రామగుండం, ఇం.నెం. 7-3-20, సమీపంలో, రామగుండం మునిసిపాలిటీ ప్రాంతం జనగామ రెవెన్యూ గ్రామం, జనగామ గ్రామం యొక్క ప్రాంతం సర్వే నం: 264/ఎఫ్ విస్తీర్ణం 211.75 చదరపు గజాలు, 177.23 చదరపు మీటర్లకు సమానం, సర్వే నెం: 264/ఎఫ్‌లోని ఓపెన్ ప్లేస్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రేత ఓపెన్ ప్లేస్ & 5-అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 12-అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గుండబోయిన శంకరయ్య ఇల్లు (ఇం.నం. ఇంకా కేటాయించబడలేదు), దక్షిణం: కుదుకల కనుకయ్య ఇల్లు (ఇం.నం: 7-3-20).

**15** AP/WGL/WRNG/A000000331. 1. శ్రీ పట్టాపురం శివ కుమార్ ....రుణగ్రహీత 2. శ్రీమతి మిడిదొడ్డి సంధ్య....సహ రుణగ్రహీత. 2-20, వడ్లకొండ, పర్వతగిరి వరంగల్ వడ్లకొండ, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506365
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.12,20,873/- | రిజర్వ్ ధర రూ.15,84,480/- | బయానా రూ.1,58,448/- | స్వాధీనత తేదీ: 22-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 8,82,736/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్- 506365 పరిధిలోని వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామం & జిపి వద్ద ఉన్న 518.00 చ.అ.ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియాతో 302.00 చదరపు గజాలు లేదా 252.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ కలిగిన ఇల్లు ఇంటి నంబర్ 2-26 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పార్వతగిరి నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్, పశ్చిమం: కందికొండ కొమురయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: పట్టపురం రమేష్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్.

**16** AP/WGL/KMAM/A000000078. 1. శ్రీ ప్రసాద్ గోత్రు....రుణగ్రహీత 2. శ్రీమతి కళ్యాణి గోత్రు....సహ-రుణగ్రహీత. 7-152, అంబేద్కర్ నగర్, కల్లూరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రామీణ, కల్లూరు, తెలంగాణ, భారతదేశం-507209
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,85,408/- | రిజర్వ్ ధర రూ.13,69,600/- | బయానా రూ.1,36,960/- | స్వాధీనత తేదీ: 20-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,72,384/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం-507209, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు గ్రామం, అంబేద్కర్ నగర్, ఆర్‌సిసి 215 చదరపు అడుగులు మరియు టిన్:305 చదరపు అడుగులు, మొత్తం 520 చదరపు అడుగులు, విస్తీర్ణం 226.66 చదరపు గజాలు లేదా 189.51 చదరపు మీటర్లు, కొత్తగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కృపానందం ఇల్లు.. పడమర: భాస్కర్ రావు ఇల్లు. ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: జి కాంతయ్య ఇల్లు.

**17** AP/KRM/JGTL/A000000004. 1. శ్రీ రాజన్న గుమ్ముల.... రుణగ్రహీత 2. శ్రీ గుమ్ముల భాగ్యలక్ష్మి....సహ-రుణగ్రహీత ఇంటి సంఖ్య: 4-3-45/బి, బీట్ బజార్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505327
26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.15,20,211/- | రిజర్వ్ ధర రూ.56,64,400/- | బయానా రూ.5,66,440/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09/07/2024 మరియు రూ. 12,98,990/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల పరిధిలోని జగిత్యాల మున్సిపాలిటీ క్రింద జగిత్యాల టౌన్ & జిల్లా, శివారు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఏరియా 315.00 చగ..లు 263.38 చ.మీ.లు, ఓపెన్ ఏరియా 143.98 చ.గ.లు 120.38 చ.మీ.లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1539.23 చ.అ.లు, 171.02 చ.గ.లు 143.00 చ.మీ.లు ఫ్లింత్ ఏరియా కలిగిన సర్వే నెం. 1410లోని నెం.4-3-45/8:ఎన్ గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: గుమ్ముల శివ కుమార్ స్థలం, పశ్చిమం: వి. వెంకటి ఇల్లు (హౌస్ నెం.4-3-45/ఏ), ఉత్తరం: 26 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: హన్మండ్లు ఇల్లు (హౌస్ నం. 4-3-41).

**18** AP/WGL/WRNG/A000000463. 1. శ్రీ రాజేష్ అట్టెం....రుణగ్రహీత 2. శ్రీమతి వనితా అట్టెం....సహ-రుణగ్రహీత ఇంటి నెం. 3-63, బారిగలపల్లి, ఇంచర్ల, ములుగు, ములుగు సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506352
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.9,65,989/- | రిజర్వ్ ధర రూ.19,18,513/- | బయానా రూ.1,91,851/- | స్వాధీనత తేదీ: 18-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 8,18,723/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు మరియు సబ్ రిజిస్ట్రార్ ములుగు పరిధిలోని ములుగు మండలం జిల్లా, బరిగలనిపల్లి (ఇంచెర్ల) జిపి గ్రామం వద్ద ఉన్న 188.83 చదరపు గజాలు లేదా 157.99 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ఇం.నెం. 3-63 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి రాజయ్య భూమి. పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: కె సాంబయ్య ఇల్లు. దక్షిణం: సిహెచ్.శేఖర్.

**19** AP/WGL/WRNG/A000000465. 1. శ్రీ రమేష్ ఒగ్గు....రుణగ్రహీత 2. శ్రీమతి భాగ్యశ్రీ ఒగ్గు....సహ రుణగ్రహీత 3. శ్రీ సాయిప్రసన్న ఒగ్గు....సహ రుణగ్రహీత. ఇం.నెం. 7-7-150/ఏ, జమ్మికుంట, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505122. ఇంకా: ఇం.నెం. 1-3-6, జమ్మికుంట గ్రామం మరియు మండలం, కరీంనగర్ జిల్లా, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-505122
23-04-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.31,86,245/- | రిజర్వ్ ధర రూ.37,17,476/- | బయానా రూ.3,71,748/- | స్వాధీనత తేదీ: 01-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09-07-2024 మరియు రూ. 30,63,054/-
స్థిరాస్తి వివరణ: హుజురాబాద్ ఎస్ఆర్ఓ మరియు కరీంనగర్ డిఆర్ఓ- 505122 పరిధిలోని తెలంగాణ, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట గ్రామం, మండలం మరియు మున్సిపాలిటీ, మేధారివడ్డ వద్ద 95.38 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 801.08 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 388.87 చదరపు అడుగులు కలిగిన ఇల్లు నం. 1-3-6తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎంపి రోడ్డు, పశ్చిమం: ఎంపి రోడ్డు, ఉత్తరం: వడ్లకొండ సాయిలు యొక్క ఇం.నెం.1-3-7, దక్షిణం: గైని రాజమల్లమ్మ ప్లాట్.

**20** AP/WGL/WRNG/A000000575. 1. శ్రీమతి స్వర్ణలత సిద్ధి... .రుణగ్రహీత 2. శ్రీ సిద్ధి చక్రపాణి....సహ రుణగ్రహీత. ఇం.నెం. 2-24, కొండపర్తి, కాజీపేట, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506003
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,00,301/- | రిజర్వ్ ధర రూ.7,61,120/- | బయానా రూ.76,112/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 5,37,996/-
స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని వరంగల్ జిల్లా, ఐనవోలు మండలం, కొండపర్తి గ్రామం వద్ద ఉన్న 65.14 చదరపు గజాలు లేదా 54.46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ఇంటి నెం.2-24 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు. పశ్చిమం: ఎం. నారాయణ రెడ్డి ఇల్లు ఉత్తరం: వరగంటి శ్యాంసుందర్ రెడ్డి ఇల్లు దక్షిణం: ఇతరుల ఓపెన్ ప్లేస్.

**21** AP/WGL/WRNG/A000000077. 1. శ్రీ సంతోష్ కుమార్ కుచన .... రుణగ్రహీత 2. శ్రీ భవానీ కుచన .... సహ రుణగ్రహీత. 18-7-1, కరీమాబాద్, కరీమాబాద్, గుండుబావి, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.12,19,273/- | రిజర్వ్ ధర రూ.19,20,880/- | బయానా రూ.1,92,088/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 10,33,436/-
స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్ (ఫోర్ట్) పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎ.సి. షీట్ రూఫ్ నిర్మాణం, 114.00 చదరపు గజాలు, 95.31 చదరపు మీటర్లకు సమానం మరియు ఫ్లింత్ ఏరియా 560.00 చ.అ.లు వరంగల్ సిటీ & (అర్బన్) జిల్లా, కరీమాబాద్, గుండు బావి వద్ద ఉన్న జి.డబ్ల్యు.ఎం.సి. ఇం.నెం. 18-7-1 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఎ.సి. షీట్ రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-0" వెడల్పు రోడ్, పడమర: వి. శ్రీనివాస్ ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్, దక్షిణ: కె. సదానందం యొక్క ఇం.నెం.18-7-2.

**22** AP/WGL/WRNG/A000000275 & CO/CPC/CPCO/A000000169. 1. శ్రీ సిలువేరు ప్రవీణ్ కుమార్ .... రుణగ్రహీత 2. శ్రీ సిలువేరు రమ్య .... సహ రుణగ్రహీత. నెం. 2-121 గొర్రెకుంట గీసుకొండ వరంగల్ ప్రస్తుత చిరునామా నెం. 45-7-128 గొర్రెకుంట, గీసుకొండ వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506006. ఇంకా: ప్లాట్ నెం.2, సర్వే నెం 581. హెచ్.నెం.485-7-12. మున్సిపల్ ఇం.నెం. 45-7-10/1 (పాత) పి.పి. ఇం.నెం. 7-10/1 (పాతది), గొర్రెకుంటలో ఉంది, గీసుకొండ మండలం, వరంగల్ రూరల్ జిల్లా. సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506006.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.14,64,371 | రిజర్వ్ ధర రూ.31,79,200/- | బయానా రూ.3,17,920/- | స్వాధీనత తేదీ: 22-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/10/2024 మరియు రూ.13,92,680/-
స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ పరిధిలోని తెలంగాణ, వరంగల్ రూరల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంట గ్రామం, సర్వే నెం. 581 లోని డోర్ నంబర్ 45-7-128 (కొత్తది), మున్సిపల్ హౌస్ నంబర్ 45-7-10/1 (పాతది), జి.పి. హౌస్ నంబర్ 7-10/1 (పాతది) గల 178 చ.గ.ల భూమిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. 970.00 చ.అ.ల సరిహద్దులు: తూర్పు: ఎస్ శ్రీలత యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). పశ్చిమం: ప్రేమ్‌కుమార్ శెట్టి యార్ యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). ఉత్తరం: జి. మల్లయ్య యొక్క హౌస్ నంబర్ 45-7-123. దక్షిణం: ఉన్న 80"-0" వెడల్పు రోడ్డు.

**23** AP/WGL/WRNG/A000000127. 1. శ్రీలత బానోత్....రుణగ్రహీత. 2. శ్రీ రవీందర్ ధరావత్....సహ-రుణగ్రహీత. 12-186/1, తొర్రూర్, మెయిన్ రోడ్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506163
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,93,870/- | రిజర్వ్ ధర రూ.20,44,853/- | బయానా రూ.2,04,485/- | స్వాధీనత తేదీ: 23-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 6,53,845/-
స్థిరాస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ అధికార పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, తొర్రూర్ రెవెన్యూ గ్రామం, తొర్రూర్ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న జి.పి. ఇంటి నెం. 12-186/1 గల 75 చ.గ.ల ప్లాట్ ఏరియాలో 253.37 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ధరావత్ లక్ష్మి యొక్క ఇంటి నెం.12-186. పశ్చిమం: సునావత్ షాజాజీ ఇల్లు. ఉత్తరం: 20 అడుగుల జి.పి. రోడ్, దక్షిణం: వస్రాం శ్రీనివాస్ ఇల్లు.

**24** AP/WGL/KMAM/A000000049. 1 శ్రీ వీరస్వామి చింతమల్ల ...రుణగ్రహీత 2. శ్రీమతి ధనలక్ష్మి చింతమల్ల....సహ-రుణగ్రహీత. 11-6-149/ఎ, మేకలబాద పార్క్-2, ఖమ్మం, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం - 507001
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.7,56,596/- | రిజర్వ్ ధర రూ.11,89,300/- | బయానా రూ.1,18,930/- | స్వాధీనత తేదీ: 21-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 5,80,374/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ, ఖమ్మం జిల్లా, నెహ్రూనగర్, శివారు, మేకలబండ పార్క్-2 వద్ద ఉన్న ఇం.నెం. 11-6-149/ఎ గల 143.50.00 చదరపు గజాలు లేదా 119.98 చదరపు మీటర్లు విస్తీర్ణము గల నిర్మిస్తున్న ఇం.నం: 11-6-149/ఎ యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి గల్లీ, పశ్చిమం: పావురాల రాములు ఇల్లు., ఉత్తరం: ఇతరుల ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఆంథోటి లక్ష్మయ్య ఇల్లు.

**25** AP/WGL/WRNG/A000000078. 1. శ్రీ వినీత్ గోర్రే....రుణగ్రహీత 2. శ్రీ ఆడమ్ గోర్రే....సహ-రుణగ్రహీత 3. శ్రీమతి పావని గోర్రే....సహ-రుణగ్రహీత. 10-20, దామెర, ఎల్కతుర్తి, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 505476
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,04,076/- | రిజర్వ్ ధర రూ.22,10,231/- | బయానా రూ.2,21,023/- | స్వాధీనత తేదీ: 20-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 5,73,552/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా, ఎల్కతుర్తి మండలం, దామెర రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 619.92 చ.అ.ల ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియాతో కవర్ చేయబడిన సర్వే నెం. 38/1 లోని 10-20 382.78 చదరపు గజాలు లేదా 320.04 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 10-20 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్డు.. పడమర: గొర్రె కొమ్రయ్య ఇల్లు, ఉత్తరం: గొర్రె దేవయ్య ఇల్లు. దక్షిణం: యెల్లయ్య ఇల్లు.

**26** AP/WGL/WRNG/A000000462. 1. శ్రీ విరాగోని రాజు....రుణగ్రహీత 2. శ్రీమతి విరాగోని సరిత....సహ-రుణగ్రహీత. 18-3-238/7 & 9/1 కాశికుంట కరీంబాద్ వరంగల్, పట్టణం, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,63,366/- | రిజర్వ్ ధర రూ.13,25,112/- | బయానా రూ.1,32,511/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 30/07/2024 మరియు రూ. 7,58,160/-
స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని ఆధార్ నంబర్.5389 8926 0170, వరంగల్ జిల్లా, కరీమాబాద్, కాశీకుంట, నివాస భూమి 68.29 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 18-3-238/789/1తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18-3-238/7/9 (భాగం), పశ్చిమం: ఇతరుల ఇల్లు ఉత్తరం: 20-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: సయ్యద్ షా అలీ యొక్క ఇం.నం. 18-3-255.

**27** AP/KRM/JGTL/A000000258. 1. శ్రీ యల్లా జల....రుణగ్రహీత 2. శ్రీ యల్లా మహిపాల్ రెడ్డి....సహ-రుణగ్రహీత. 4-51/7, ముత్యంపేట, మల్లియల్ జగిత్యాల్, అర్బన్, తెలంగాణ, భారతదేశం - 505452
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.10,74,366/- | రిజర్వ్ ధర రూ.16,48,526/- | బయానా రూ.1,64,853/- | స్వాధీనత తేదీ: 12-03-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/11/2024 మరియు రూ. 9,84,173/-
స్థిరాస్తి వివరణ: కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, ముత్యంపేట శివారు & జిపి వద్ద ఉన్న 546.57 చ.అ.ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా, మొత్తం 287.34 చదరపు గజాలు లేదా 240.25 చదరపు మీటర్లు విస్తీర్ణము కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 4-51/7 గల ఆస్తి యావత్తు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: యల్లా మల్లా రెడ్డి ఓపెన్ ప్లేస్, పశ్చిమం: యల్లా తిరుపతి రెడ్డి ఇల్లు & ఓపెన్ ప్లేస్ & రోడ్డు, ఉత్తరం: కాంధారి ముత్యం రెడ్డి ఓపెన్ ప్లేస్, దక్షిణం: యజమానుల ఇల్లు.

**28** AP/KRM/JGTL/A000000116. 1. శ్రీమతి మొలంగూర్ దివ్య వాణి రుణగ్రహీత 2. శ్రీ మొలంగూర్ బాబు గౌడ్....సహ-రుణగ్రహీత. హౌ 1-4-261/2 చైతన్య నగర్ మెట్‌పల్లి జగిత్యాల, సెమిఅర్బన్, తెలంగాణ, భారతదేశం - 505325. మరియు ఇంకా: ఇం.నెం. 2-1-బిఎ0017 సర్వే నం. 1343/ఎ, ప్లాట్ నం. 7 గంగా లక్ష్మీ సీడ్స్ ఏరియా మెట్‌పల్లి జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ భారతదేశం - 505325
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.21,95,037/- | రిజర్వ్ ధర రూ.24,41,760/- | బయానా రూ.2,44,176/- | స్వాధీనత తేదీ: 20-09-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05.06.2024 మరియు రూ. 20,53,688/-
స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, మెట్‌పల్లి మున్సిపాలిటీ, మెట్‌పల్లి టౌన్, సర్వే నెం. 1343/ఏలోని 144 చ.గ.లు లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 120 చ.గ.ల విస్తీర్ణము గల భూమి (రోడ్డు ప్రభావిత ఏరియా 24 చ.గ.లు) లోని ప్లాట్ నెం. 7 పై 604.71 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగిన భూమి, ఇం.నెం. 2-1-బిఎ0017 గల ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లెడ నారాయణ యొక్క ఇల్లు, ఇంటి నెం. కేటాయించబడలేదు. పశ్చిమం: 18" వెడల్పు రోడ్డు. ఉత్తరం: ద్యావరశెట్టి సంతోష్ ఇల్లు, పి.నం.6. దక్షిణం: పిట్టల నరేందర్ ఇల్లు, పి.నం.8.

**29** AP/WGL/WRNG/A000000129. 1. శ్రీమతి లక్ష్మీ కొండ.... రుణగ్రహీత 2. శ్రీ సత్య నారాయణ కొండ....సహ-రుణగ్రహీత. 1-13-360, యెల్లముల రోడ్డు, బస్ స్టాండ్ దగ్గర, అర్బన్, జనగాం, తెలంగాణ, భారతదేశం - 506167.
26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.13,61,708/- | రిజర్వ్ ధర రూ. 14,78,400/- | బయానా రూ.1,47,840/- | స్వాధీనత తేదీ: 23-07-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/02/2024 మరియు రూ. 10,74,435/-
స్థిరాస్తుల వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్-5, జనగాం, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ అధికార పరిధిలోని జనగాం జిల్లా, జనగాం టౌన్ మరియు మండలం వద్ద ఉన్న మొదటి అంతస్తులో 456.00 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 456.00 చ.అ.లు ఫ్లింత్ ఏరియాతో సర్వే నెం. 429, 436 మరియు 432 లలోని ప్లాట్ నెం. 168లో 80.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో ఇం.నెం. 1-12-బిఎ0019 గల ఇల్లు. సరిహద్దులు:- తూర్పు: ప్లాట్ నెం. 164, పశ్చిమం: రోడ్డు. ఉత్తరం: ప్లాట్ నెం. 167, దక్షిణం: ప్లాట్ నెం. 169.

**30** AP/WGL/KMAM/A000000065. 1. శ్రీమతి మంజుల కుక్కల....రుణగ్రహీత 2. శ్రీ ఆనంద రావు కుక్కల....సహ-రుణగ్రహీత. 2-629/2, బోదులబండ జిపి, నేలకొండపల్లి, మెయిన్ రోడ్, రూరల్, నేలకొండపల్లె, తెలంగాణ, భారతదేశం - 507160
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,83,356/- | రిజర్వ్ ధర రూ.13,83,648/- | బయానా రూ.1,38,365/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 7,84,571/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం- 507160, ఖమ్మం జిల్లా, నెలకొండపల్లి మండలం, బోదులబండ గ్రామం వద్ద ఉన్న 153-47 చదరపు గజాలు లేదా 128.32 చదరపు మీటర్లు విస్తీర్ణము గల ఇం.నెం. 2-629/2 గల నూతనముగా నిర్మిస్తున్న గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎరికి జకరయ్య ఇల్లు, పశ్చిమం: జిపి రోడ్., ఉత్తరం: కుక్కల నాగయ్య ఇల్లు, దక్షిణం: కుక్కల ఈదయ్య ఇల్లు

**ప్రదేశం: తెలంగాణ తేదీ: 24.04.2025 సం/-అధీకృత అధికారి- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం- 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26 )మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. 8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 26-మే-2025న లేదా అలోగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను పూర్తి చేసి, డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, బయానా కొరకు అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001 చిరునామాకు మే 26, 2025న మధ్యాహ్నం 03:00 గంటలలోపు సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా దాఖలు చేయవలెను. సీల్డ్ కవర్‌పై ఆస్తి కొరకు (పైన పేర్కొన్న విధంగా) "Bid for participating in E-Auction Sale అని వ్రాయవలెను. 9. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 10.అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 11. ఒకసారి చేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి., 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, కె.శంకర్, రీజినల్ ఆఫీస్, నెం.8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్. 13. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 14. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 15. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 16. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌కి చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 17. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 18. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 22. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 23. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ కె.శంకర్, మొబైల్ నం. 9676399441 & 9704128567. 24. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

సంపాదకీయం

# భారతదేశంలో ఫాసిజం - కారణాలు


భారత దేశంలో ఫాసిజం ఎదగటానికి కారణాలు ఏమిటనేది ఇప్పుడు అందరూ తేల్చుకోవాల్సిన విషయం. అది తేలితేనే ఫాసిజానికి వ్యతిరేక పోరాటాన్ని సరిగ్గా చేపట్టవచ్చు. యూరప్ దేశాల్లో ఫాసిజం రావడానికి ఆర్థిక విషయాలే కారణం అయ్యాయి కాబట్టి భారతదేశంలో కూడా ఫాసిజానికి మూలాలను ఆర్థిక కారణాల్లోనే వెతకటానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశంలో ఫాసిజం తలెత్తటానికి కారణం ఆర్థిక అంశాలే అని చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభం లోనైనా ఉండాలి లేదా 'సామ్రాజ్యవాద భారతదేశం' సంక్షోభంలోనైనా ఉండాలి లేదా ప్రజలు పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయక తప్పదని, వర్గ పోరాటాలు తీవ్రతరమైనా చేసి ఉండాలి. సామాజిక, ఆర్థిక విషయాల పట్ల కొద్దిపాటి అవగాహన ఉన్న ఎవరైనా ఈ దేశంలో ఇప్పుడు ఈ మూడూ లేవని చెప్పటానికి పెద్ద పరిశోధన చేయక్కర్లేదు. గత ఏడెనిమిది దశాబ్దాలుగా ఈ దేశంలో పెరిగిన పారిశ్రామికీకరణ వల్ల లక్షలాది గ్రామాలలోని కోట్లాదిమంది గ్రామీణ ప్రజలు కులవ్యవస్థలో మునిపిడిన ఆర్థికవ్యవస్థ, అణచివేత, అవమానాలు, కడుపు నింపుకోవడానికి సరిపడా తిండిలేని స్థితి నుండి మారి, ఈ రోజు మెరుగైన స్థితికి చేరారు. చాలామంది చదువుకుని, చదువు లేకపోయినా పట్టణాలకు వలస వెళ్ళి, కులవృత్తిని సంబంధం లేని గౌరవప్రదమైన ఉద్యోగాలనూ, ఉపాధులనూ పొందగలిగారు. కనీసం, దేశ స్వాతంత్ర్య కాలం నాటి మిశ్రమ ఆర్థిక విధానం అలాగే కొనసాగి ఉన్నా ఈ సరళి మరింత వేగంగా, మరింత అభివృద్ధిదాయకంగా జరిగి ఉండేది. ప్రధానంగా తొంభై దశాబ్ద తర్వాత ఉద్యోగాలను కల్పించే ఉత్పత్తి, సేవా రంగాలన్నీ వేగంగా ప్రభుత్వ యాజమాన్యం నుండి ప్రైవేటు యాజమాన్యంలోకి వెళ్లిపోయాయి. దేశీ, విదేశీ కార్పోరేట్ ప్రైవేట్ కంపెనీలన్నీ ఇప్పుడు వస్తు ఉత్పత్తి కంటే సేవా రంగాల్లో ఎక్కువ లాభాలను గడిస్తున్నాయి. రెండింటిలోనూ ప్రత్యక్ష మానవ శ్రమ ద్వారా కంటే అత్యాధునిక యాంత్రీకరణ ద్వారా ఎక్కువ పని జరుగుతున్నది. అలాగే, మానవ శ్రమదోపిడీ కంటే సహజ వనరులను హస్తగతం చేసుకోవటం ద్వారా కార్పోరేట్లు తమ సంపదను అనేక రెట్లకు పెంచుకుంటున్నారు. ఫలితంగా ప్రజలకు కొన్ని ఉపాధులు దొరుకు తున్నా, గతంలో దొరికినన్ని భద్రత కలిగిన ఉద్యోగాలు దొరకటం లేదు. ప్రజలు సహజ వనరుల మీద కలిగి ఉన్న సమిష్టి హక్కును కోల్పోతున్నారు. లక్షలాది మంది విస్థాపనకు గురవుతున్నారు.

ఇది ఆదర్శనీయమైన అభివృద్ధి నమూనా కాదని, ఇది విధ్వంసకర అభివృద్ధి అని కొంతమందికి తెలుసు. సామాన్య ప్రజలకుమాత్రం ఆ సమయానికి ఉన్న స్థితి నుంచి మెరుగైన స్థితికి వెళ్లటమే తెలుసు. అందువల్ల వాళ్లు పట్టణాలకు వలసలు వెళ్ళినా మెరుగైన జీవితం వెతుక్కుంటున్నారు. ఈ వలసలను పెట్టుబడిదారులు ఉద్దేశ్య పూర్వకంగా కూడా ప్రోత్సహించవచ్చు. వ్యక్తులుగా కొంతమంది, వారికి అబ్బిన చైతన్యంతో, ఇంతకంటే మెరుగైన సమాజం కోసం ఈ కొత్త శ్రమ దోపిడీని, వనరుల దోపిడీని వ్యతిరేకించవచ్చు. కానీ నష్టపోతున్న విశాల ప్రజా రాశులు తమని ఈ ఆర్థిక వ్యవస్థ బాధిత వర్గంగా భావించుకోవటం లేదు. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో జరిగిన రైతాంగ పోరాటాలూ, బస్తర్ లో కార్పోరేట్ల ఖనిజ దాహానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆదివాసి పోరాటాలూ మినహాయిస్తే, కారణాలేమైనా, దేశంలో పెట్టుబడిదారులు వ్యతిరేకంగా చెప్పుకోదగ్గ పోరాటాలు నమోదు కాకపోవటాన్ని మనం గమనించాలి. కాబట్టి, పెట్టుబడి దారీ వ్యవస్థ తక్షణం ఈ దేశ ప్రజలతో వచ్చిన ముప్పేమీ లేదు. మరో రకంగా చెప్పాలంటే ఈ కాలంలోని సగటు పౌరుల ఆర్థిక స్థాయి పాత తరాలు కలిగి ఉండిన స్థాయి కంటే పెరిగిందిగాని తగ్గలేదు. ఈ విషయాన్ని వారు ఖర్చు చేసే విధానాన్ని బట్టి కూడా అంచనా వేయవచ్చు. ప్రజల్లో లేని ఆర్థిక సంక్షోభం ఈ దేశపు ఫాసిజాన్ని వివరించలేదు. అంటే, ఆర్థిక శక్తులు ఈ దేశపు ఫాసిజానికి కారణం కాదు. కనీసం ప్రాథమిక కారణం కాదు. అయితే, గత మూడున్నర దశాబ్దాలనుండి దేశంలో అంతర్జాతీయ కార్పోరేట్ల కోసం అమలైన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పులు ఇక్కడి జాత్యహంకార వర్గాలు మరింత బలపడటానికి బాగా తోడ్పడ్డాయి. ఈ పరిణామం పరోక్షంగా ఫాసిజానికి మార్గం సుగమం చేసింది.

సాధారణంగా ఆయా దేశాల్లోని రాజకీయ సంక్షోభం లేదా అనిశ్చితి వంటివి కూడా ఫాసిజం తలెత్తటానికి కారణాలౌతాయి. అయితే, ఈ దేశంలో అటువంటి పరిస్థితి ఎమర్జెన్సీ సమయంలో కొద్దికాలం తప్ప ఎన్నడూ లేదు. నిజానికి ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో సంక్షోభమే యూరోప్ దేశాల్లో ఫాసిజానికి కారణమయ్యాయి. కానీ మనదేశంలో ఈ రెండూ లేకుండానే మనం ఫాసిజంలోకి వచ్చేశాం. అదే మనదేశ ప్రత్యేకత. అయితే ఎవరి అవసరం ఈ దేశాన్ని ఈ తరహా ఫాసిజంలోకి నడిపిస్తున్నదో తెలుసుకోవాలంటే ఈ దేశ చరిత్రలోకి వెళ్ళాల్సిందే. ఈ దేశంలోని సామాజిక వ్యవస్థ, ఆ వ్యవస్థలో తరతరాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించిన వర్గాల స్వభావాన్ని పక్క నబెట్టి ఇక్కడ జరిగే ఏ పరిణామాన్నీ అర్థం చేసుకోలేం. ఇక్కడ రెండు వేల సంవత్సరాలపాటు జనాభాలో పది శాతం కూడా లేని బ్రాహ్మణ, క్షత్రియ, సంపన్న వైశ్య, శూద్ర భూస్వామ్య వర్గాలవారు మిగిలిన తొంభై శాతం ప్రజలపై అంతులేని సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను అమలు చేశారు. ఈ మనువాద ప్రయోజనాలకు ముస్లిం, బ్రిటిష్ పాలకులను తరిమి వేయటం మీద కంటే, వాళ్ళకు సామంతులుగా ఉంటూ అయినా, స్థానిక అణగారిన ప్రజలను తమ కాళ్ల కింద తొక్కి పెట్టటంలోనే ఎక్కువ ఆసక్తి ఉండింది. ఇప్పటికీ వారి విధానం అదే. వీళ్ళ ఆధిపత్య దాహానికి తొంభై శాతం ప్రజలను చదువు లేకుండా, గౌరవం లేకుండా, ఆర్థికంగా మరింత పై స్థాయికి ఎదిగే అవకాశం లేకుండా చేశారు. రెండు వేల ఏళ్ల వారి సుదీర్ఘ ఆధిపత్యానికి రెండు వందల ఏళ్ల నుండి బీటలు వారటం మొదలైంది. బ్రిటీష్ వారు సృష్టించిన ఆధునిక ఉద్యోగ, ఉపాధి, విద్యా, రాజకీయ అవకాశాలు ఒక వైపు, ఆ ఫలితంగా ఎదిగిన సంఘ సంస్కర్తలు, సామాజిక విప్లవకారుల తిరుగుబాటు మరొకవైపు బ్రాహ్మణీయ వర్గాలకు సామాజికంగా అందరిలో ఒక్కరిగా మాత్రమే బ్రతకాల్సిన పరిస్థితుల్ని తీసుకువచ్చాయి. ఆధునిక ప్రజాస్వామిక వాదుల భారత జాతీయవాదం సైతం వర్ణధర్మ బ్రాహ్మలకు రుచించలేదు. తాము తరతరాలుగా అనుభవించిన ఆధిపత్యం చేజారటాన్ని ఆ వర్గాలు జీర్ణించుకోలేక పోయాయి. వారికి మధ్యతరగతి కమ్యూనిస్టుల నుండి, నక్సలైట్ల నుండి ఎదురైన దెబ్బలతో గాయపడుతూ, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా తమతో సమాన స్థాయికి నిమ్నకులాలు చేరటాన్ని జీర్ణించుకోలేకపోతున్న శూద్ర సంపన్న కులాలు తోడయ్యాయి. ఈ అగ్ర వర్ణ, అగ్రకులాల కలిసి తమ గత వైభవాన్ని తిరిగి, ఆధునిక కాలానికి తగినట్లుగా పునరుద్ధరించుకుని, సుస్థిరం చేసుకునే ప్రయత్నమే హిందుత్వ. దానికి ఆకర్షణీయమైన పేరే హిందూ ధర్మ పరిరక్షణ. ఈ ప్రాజెక్టును గత వంద సంవత్సరాల నుండి విజయవంతంగా నాయకత్వం వహిస్తున్న సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని దేశంలోని అగ్రకులాలు బాగా ముందుకు తీసుకుపోయాయి. మంద బలం కోసం బీసీలనూ, గిరిజనులనూ, ఆ తరువాత దళితులనూ ఒక పథకం ప్రకారం కలుపుకున్నారు. అంటే ఏ వర్గాలతో తాము ఊరేగే పల్లకీ మోయబడిందో ఆ వర్గాలతోనే ఆ సంస్థ చాలా గొప్పదని నమ్మించ చేయగలిగారు. పాలక వర్గాల సంస్కృతే అట్టడుగు వర్గాల సంస్కృతి అనుకుంటున్న నిమ్న వర్గాలు అనుకరణ జాడ్యంలో పడి తమను తాము మర్చిపోతున్నారు.

అగ్రవర్ణ, అగ్రకుల శక్తుల లక్ష్యం హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించటం. అందులో పై మూడు వర్ణాలు, వాళ్లకు అవకాశం లేనపుడు శూద్ర అగ్రకులాలు ఏ శ్రమ చేయకుండా సంపదనూ, అధికారాన్నీ, గౌరవాన్నీ , సర్వసుఖాలనూ అనుభవించాలి. హిందూ మతంలోని మిగతా శూద్ర ప్రజలంతా వారికి సేవలు చేయాలి. అదే హిందూ రాజ్యంలో జరిగేది. అందుకోసం హిందూ ధర్మమే గొప్పదని ప్రచారం చేయాలి. హిందూ ధర్మంలో మాటికి తొంభై శాతం మందికి నష్టం తప్ప లాభమేమీ లేకపోయినా, అందులో ఏదో గొప్పతనం ఉండే ఉంటుందని అంతా నమ్మేలా ఉదరగొట్టాలి. అది నమ్మిన తర్వాత హిందూ ధర్మ గొప్పతనం ఫలానా వారి వల్ల ప్రమాదంలో పడిందని, అందరికీ ఒక బూచి శత్రువును చూపించాలి. ఆ బూచి ముస్లిమ్స్ కావచ్చు, క్రిస్టియన్స్ కావచ్చు, కమ్యూనిస్టులు కావచ్చు, హేతువాదులు కావచ్చు. సాధారణంగా సందర్భాన్ని బట్టి, స్థలాన్ని బట్టి ఈ వర్గాల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకుంటారు. వారి మీద అవాస్తవమైన, విపరీత మైన ద్వేషాన్ని హిందూమత అనుయాయుల్లో పెంచుతారు. అందుకోసం అంతులేని అబద్ధాలు, అతిశయోక్తులు, వక్రీకరణలను దిగుతారు. ఫలితంగా మత ఆధారిత విద్వేషం పెరుగుతుంది. ప్రైవేట్ హింసకూ, మూకదాడులకూ, అణచివేతకూ, అవమానాలకూ, భయాలకూ లక్షిత గ్రూపులు గురవుతుంటాయి. ఇలా మెజారిటీ ప్రజలను మత ప్రాతిపదికన తమ వైపుకు తిప్పుకునే బ్రాహ్మణ, అగ్రకుల జాత్యహంకార వర్గాలు ఇక్కడ అధికారంలోకి వచ్చారు.


ఈ హిందుత్వ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ఉన్న అధికార గణమంతా వీరి సిద్ధాంతాలకు ఐచ్చికంగా సహకరించడమో లేక లొంగిపోవడమో జరుగుతున్నది. రాజ్యాంగ సంస్థలన్నీ మతతత్వ సంస్థల చెప్పుచేతుల్లోకి వెళ్లి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు ఎప్పుడైనా తమ హక్కుల కోసం అందోళన చేస్తే దేశభక్తి గల పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆ వర్గ ప్రజలకే దేశభక్తి లేదని, వారు పరాయి దేశస్థుల భావజాలంలో ఉన్నారని వారిపై దాడులకు దిగుతున్నారు. ఇక, ఈ కాలానికి తగిన దేశీ, విదేశీ ఆర్థిక దోపిడీదారు లందరూ ఎవరికి వీలైనంత వారు దోచుకోవచ్చు. స్వదేశీ "కార్పోరేట్లు"గా ఎదిగే అవకాశం మాత్రం కొన్ని వర్గాలకే రిజర్వు చేయబడుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు సమాంతరంగా రాజ్య అణచివేత పెరుగుతుంది. ఈ పాలిత ప్రతిపక్షాలను, స్వతంత్ర మీడియాను ప్రజాసంఘాలను శత్రువులుగా పరిగణిస్తున్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, ఒకే మతం, ఒకే సంస్కృతి, ఒకే చట్టం, ఒకే భాష, ఒకే కేంద్రీకృత అధికారం మొదలగు సిద్ధాంతాలు అందరి మెదళ్ళలోకి ఎక్కించబడుతున్నాయి. అవి రాజుల కాలం నాటి కాలం నాటి విషయాలు కదా అని అలోచించే వారు అటువంటి రామరాజ్యం, హైందవ రాజ్యమే కావాలంటారు. ఇవన్నీ ఫాసిస్టు రాజ్య మౌలిక లక్షణాలు. వాటికి హిందుత్వ శక్తులే కారణం. ఈ పరిణామాలు కేవలం రెండు మూడు దశాబ్దాల వేగవంతమైన ఆర్థిక విధానాల ఫలితం కాదు. ఇది వంద సంవత్సరాల బ్రాహ్మణీయ శక్తుల కల. వారి ప్రాజెక్టు ఫలితం. కాబట్టి ఈ దేశంలో ఫాసిజానికి బ్రాహ్మణీయ శక్తులే ప్రాథమిక కారణం. 'పెట్టుబడి' అనేది హిందుత్వ శక్తులు పుట్టిస్తోయి ఫాసిస్టులుగా ఎదగటానికి సహాయం మాత్రం చేసింది.



డాక్టర్ ఎస్. తిరుపతయ్య,
మానవ హక్కుల వేదిక,
9849228212

## స్థానిక సమస్యల పరిష్కారం...

# పంచాయితీ రాజ్ లక్ష్యం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతి నిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకు న్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతి పదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమ ర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజా స్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వం తరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయ వంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేం ద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 - అంచెల పంచా యతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదిం చింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీ రాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతి పదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభిం చారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.1) జిల్లా స్థాయిలో - జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో - పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాల నలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహా యించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహిం చాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీ యంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# సమ్మిళిత అభివృద్ధికి స్థానికుల చేతిలో సుపరిపాలన

పురాతన వేదకాలం నుంచే గ్రామ సభల పేరుతో అభివృద్ధి పథకాల రచనలు చేయడం ప్రారంభమైంది. ఈ స్థానిక స్వయం పాలన విధానమే నేడు చట్టరూపం పంచాయతీరాజ్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. రాజ్యాంగ 73వ సవరణ చట్టం, 1992 ద్వారా 24 ఏప్రిల్ 1993 నుంచి అమలులోకి వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థ నేడు స్థానికుల స్వయం పాలనకు రాచబాటలు వేసింది. ఈ విధంగా స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఏర్పడిన పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు తేదీని ఆధారంగా చేసుకొని ప్రతి ఏట 24 ఏప్రిల్ రోజున దేశ వ్యాప్తంగా "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" లేదా "నేషనల్ పంచాయతీరాజ్ డే"ను పాటించుట ఆనవాయితీగా వస్తోంది.

**పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యాలు:**

భారత రాజ్యాంగ సవరణ రూపంలో అమలులోకి వచ్చిన పంచాయతీ రాజ్ వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి, అట్టడుగు వర్గాల సంక్షేమం, సమన్యాయం, మహిళా వికాసం, మహిళా సాధికారత, పారదర్శకత, జవాబుదారీతనం, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామీణ పౌర సమాజ సాధికారత లాంటి ప్రయోజనాలు కల్పించడం జరుగుతున్నది. పరిపాలన వికేంద్రీకరణ, ఈ-పరిపాలన వినియోగం, స్థానికుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, ఆర్థిక చేయూతను ఇవ్వడం లాంటి బాధ్యతలు పంచాయతీరాజ్ వ్యవస్థకు అప్పగించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేదికగా స్థానికులకు అవగాహన కల్పించడం, చర్చలు జరపడం, ఉత్తమమైన పథకాలు లేదా విజయవంతమైన ప్రయోగాలకు అవార్డులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇదే వేదికగా స్థానికులు తమ పరిపాలనను తాము చేసుకోవడం, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణ మహిళల్ని శక్తినంతులుగా మార్చడం, పరిపాలనలో అంతర్జాల వినియోగం పెంచడం లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది.

**మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ:**

నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడంచెల పాలనా వ్యవస్థలను రాజ్యాంగం కల్పించింది. గ్రామ స్థాయి గ్రామ పంచాయతీ స్వయంపాలన, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థలుగా పంచాయతీరాజ్‌ను విభజించడం జరిగింది. మన రాజ్యాంగమే పంచాయతీరాజ్ వ్యవస్థను "స్వయంపాలన వ్యవస్థలు"గా నామకరణం చేయడం ముదావహం. నేడు దేశవ్యాప్తంగా 2.63 లక్షల పంచాయతీలు, 31.47 లక్షల ఎన్నికైన అభ్యర్థులు, అందులో 14.54 లక్షల మహిళా అభ్యర్థులు ఉండడం విశేషం. స్థానిక సంస్థలు స్వయంపాలనకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా తామే నిర్ణయాలు తీసుకుంటూ గ్రామీణాభివృద్ధి దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్న నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ముందుకు రావాలని సామాన్యులు కోరుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థలు బలపడితే పట్టణాలకు వలసలు తగ్గడం, వాతావరణం ప్రతికూల మార్పులను కట్టడి చేయడం, సమ్మిళిత గ్రామీణ సమగ్రాభివృద్ధికి బాటలు పడడం జరుగుతుందని, అలా జరిగితేనే అసలైన లక్ష్యాలు నెరవేరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్ బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 - ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి. చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్ర భారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంత రాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి- పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు. న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయో పాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో-విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# పుష్టి మత స్థాపకుడు వల్లభాచార్యుడు...



అన్య మత మార్పిడులు అధికమై, హైందవ సనాతన సాంప్రదాయాలు కనుమరుగు అవుతున్న విషమ పరిస్థితులు, పుష్టి మత స్థాపకుడు శ్రీపాద వల్లభాచార్య అవతరణకు కారణ భూతాలు అయినాయి. వైదిక నిష్టా గరిష్ఠుల కుటుంబంలో జన్మించి వైష్ణవ మతాచార్యుడు అయిన జగద్గురు, మహాప్రభు శ్రీమత్ వల్లభాచార్య, భారతా వనిలో శుద్ధ అద్వైతాన్ని పాటించే పుష్టి మత స్థాపనా చార్యులు అయినారు. క్రీస్తుశకము 1479 లో (విక్రమార్క శకం 1535) చైత్ర కృష్ణ పక్ష ఏకాదశి( వరూధిని ఏకాదశి) నాడు లక్ష్మణ భట్టు, ఎలమగర దంపతులకు రెండవ కుమారునిగా వల్లభుడు అవతరించారు. 100 సోమ యాగాలు చేశాక, తాను తమ వంశములో ఉదయిస్తానని శ్రీకృష్ణ భగవానుడు, వల్లభుని పూర్వజు లైన యజ్ఞ నారాయణా చార్యులకు చేసిన ఆదేశానుసారం, ఆయన తరువాతి వారైన లక్ష్మీ నారాయణ భట్టు, శతాధిక సోమ యాగాలు పూర్తి చేసిన క్రమంలో, కాశీలో వల్లభుడు భూమిపై అవత రించారు. బాల్యం నుండే వేదాలు ఉపనిషత్తులు, అష్టాదశ పురాణా లు పఠించి, తర్వాతి కాలంలో, ఆది శంకర, రామానుజ, మధ్వా చార్య, బౌద్ధ, జైన సిద్ధాంతాలపై ఆమూలాగ్ర అవగాహన పొంది, దేశం నలుమూలల పర్యటించి, భక్తి మార్గం నిర్దేశకులు అయినారు. "భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటిం బిక జీవన విధానంలోనూ, కృష్ణ భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసారు. భారతావనిలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి చోట్ల " కొత్త ప్రతిపాదన" ప్రభావం చూపి, వందలాదిగా వల్లభుని అనుసరించారు. వైష్ణవ మత వ్యాప్తికి, నడుము బిగించి, దేశాటన చేస్తూ, వివిధ చోట్ల భిన్న మతస్థులతో వాదోపవాదాలు జరిపి, తన మతానికి వారిని మళ్ళించారు. శ్రీకృష్ణ దేవరాయల దర్బారులో, మధ్వాచార్య, శంకరాచార్య అనుయాయుల మధ్య జరిగిన చర్చలలో పాల్గొని, 27 రోజులు విస్తృతంగా చర్చించి, శైవులకు ఓడించి, సభికులను ఒప్పించి, మెప్పించి, కనకాభిషేకం చేయించుకున్నారు. అదే సమయంలో, ఆచార్య "జగద్గురు" బిరుదాంకితులు అయినారు. ఉజ్జయిని, ప్రయాగ, కాశీ, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్నాథ్ తదితరాలను సందర్శించి, చివరకు మధుర వద్ద, బృందావనంలో కొంతకాలం గడిపారు. శ్రీకృష్ణుడు స్వప్న సాక్షాత్కారియై, గోవర్ధన గిరిపై శ్రీనాథ విగ్రహం కలదని, దాన్ని వెలికి తీసి, ఆలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట చేసి, పూజాదికాలు జరిగేలా చూడాలని చేసిన ఆదేశానుసారం, 1520 లో శ్రీనాథ ఆలయం నిర్మించారు. అందుకే వల్లభుని మతాన్ని "శ్రీనాథ మతం" అంటారు. "చివరికి కాశీ" లో స్థిరపడ్డారు. బాదరాయణ బ్రహ్మ సూత్రాలకు, జైమినీ పూర్వ మీమాంస సూత్రాలకు, అను భాష్యం రచించారు. భాగవత దశమ స్కందానికి సుబోధిని వ్యాఖ్యాన గ్రంథ రచన చేశారు. మధురాష్టకం, చతు చతు శ్లోకీ, వచనామృతం, భాగవత ఏకాదశ స్కంధ అర్థ నిరూపణ కారిక, భక్తి వర్ధిని, అంతఃకరణ ప్రబోధ, సిద్ధాంత రహస్యం, పుష్టి ప్రవాహ మర్యాద, శ్రీకృష్ణ జన్మ పత్రిక, పురుషోత్తమ సహస్ర నామాలు, యమునాష్టకం, సిద్ధాంత ముక్తావళి, నవరత్నం లాంటి గ్రంథాలు ఎన్నో విరచించారు. శంకరాచార్యుని సిద్ధాంతాలతో విభేదించి, మాయావృతం కాని పరబ్రహ్మమే పరమ సత్యమని ప్రతిపాదించిన కారణంగానే, ఆయన వాదానికి శుద్ధ అద్వైతం అనే నామం శాశ్వతమైంది. పరమాత్మ సచ్చిదానంద స్వరూపం కాగా, జీవుడు సత్ చిత్ రూపం మాత్రమే. జీవుని నుండి, ఈశ్వ రుడు ఆనందాన్ని మరుగు పరిచాడు. అందుకే జీవుడు అజ్ఞాన వశుడై, సంసార బద్ధుడై, దుఃఖ బాధితుడు అవుతున్నాడు, అని తాత్విక చింతనను మిగుల ప్రచారం చేశారు. 1531 లో ఆషాఢ శుక్ల పక్షంలో తమ 52వ ఏట శ్రీనాధుని అజ్ఞాను వర్తియై, ప్రాపంచిక జీవితాన్ని వదిలి గంగానదిలో జల సమాధి అయినారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



ఎల్కతుర్తి: ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ముందుగా కాశ్మీర్‌లో పహల్గాం దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాలు ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి. కనుమరుగు అయ్యాయి.కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం.తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం ,మరోటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్రా బాధితులు,యూనివర్సిటీ విద్యార్థుల గొంతుకో, లగచర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు.30 నుండి 40 వేల వాహనాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

**భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు.**

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సులను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కట్టడానికి వారిని ప్రశ్నించడానికి బీజేపీని కూడా నిలదీయడానికి కదిలి రావడానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు.కేసీఆర్ బహుశా నాలుగున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కేసీఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలు ఎగరవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కేసీఆర్ ఏం మాట్లాడతారు చూడడం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు. రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరించినందుకు సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎక్కి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: నెం. 44, ఎస్.డి రోడ్డు, సికింద్రాబాద్.

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

**గమనిక:** చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 13.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 09.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు.

కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, నాంపల్లి వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **23 ఏప్రిల్, 2025**న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్ తండ్రి దినేష్ కుమార్ సి బాంకర్,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ భరత్ స్టీల్ ఇండస్ట్రీస్, రాణిగంజ్, సికింద్రాబాద్, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 9849000963. **2) మేఘ దీపేష్ బాంకర్ భర్త దీపేష్ దినేష్ కుమార్ బాంకర్,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003. ఫోన్: 9392494733. **3) శ్రావణ్ కుమార్ మాదపు తండ్రి వెంకట రామారావు,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: హోదా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్-ఆపరేషన్స్, ఓ/ఓ. ఇంటెక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, నివాసం: ప్లాట్ నెం. 85, దుర్గా విహార్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, ఫోన్: 9246538824. | రూ. 71,63,064/- (రూపాయలు డెబ్బై ఒక్క లక్ష అరవై మూడు వేల అరవై నాలుగు మాత్రమే) రుణ ఖాతా నెం. SECU5TF1703300016 కి సంబంధించి ఏదైనా ఉంటే తదుపరి వడ్డీ |

**స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ ఆస్తి:** ఆస్తి యజమాని పేరు: దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్. హైదరాబాద్, అమీర్‌పేట, ధరంకరం రోడ్డు వద్ద మున్సిపల్ నెం. 7-1-51లో మొత్తం 963 చ॥గ॥ల విస్తీర్ణములోని "మొఘల్ మర్యాద అపార్ట్‌మెంట్" నందు మొత్తం భూమి నుండి 44.33 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగి ఉండి కార్ పార్కింగ్‌తో సహా 1145 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302, మున్సిపల్ నెం. 7-1-51/ఎం/302 కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** కారిడార్ & స్టెయిర్‌కేస్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ నెం. 301.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: అమీర్‌పేట
తేది: 23.04.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## కలకలం రేపుతున్న ఫోక్సో కేసులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల కాలంలో చిన్నారులను టార్గెట్‌గా చేసుకుని చాలా మంది చిన్నారులపై అఘాయిత్యానికిపాల్పడుతున్న సంఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. వీటిపై 2024లో దాదాపు 449 కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఈ ఏడాది మార్చి వరకు 157 కేసులు నమోదు అయ్యాయి. ఇందులో ఇప్పటి వరకు పోలీసుల విచారణలో ఎక్కువ మంది పిల్లలకు తెలిసిన వారే ఈ అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఫోక్సో కేసులు నమోదు చేస్తున్నప్పటికీ చాలా మందిలో మార్పు రాలేదు. చిన్న పిల్లలను టార్గెట్‌గా చేసుకుని వాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనలు తెలంగాణ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్నాయి.
ఇప్పటికే ఈ కేసులపై న్యాయస్థానాల్లో చార్జిషీటులు ఫైల్ చేసి నిందితులకు శిక్షలు ఖరారు చేస్తున్నప్పటికీ.. ఫోక్సో కేసులపై అవగాహన లేకపోవడం.. చాలా మంది తల్లిదండ్రులు కూడా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్

**- ఒక్కరోజే ఆరుగురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య!**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఒక సబ్జెక్ట్ ఫెయిల్అయిందని.. హయత్ నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన అరుంధతి (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ చదువుతుంది. నిన్న విడుదలైన పరీక్ష ఫలితాల్లో బోటని సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని దారుణానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నాగోల్ లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి సోదరుడు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

**కెమిస్ట్రీలో ఫెయిలైనందుకు బంజారాహిల్స్‌లో మరొకరు..**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఓ సబ్జెక్ట్ ఫెయిల్ అయినందుకు తీవ్ర మనస్తాపానికి గురైన బంజారాహిల్స్ రోడ్ నంబర్-2లోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణుల కూతురు నిష్ఠ (16).. కెమిస్ట్రీలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అప్పటి వరకూ కళ్లముందే ఉన్న తమ కూతురు విగతజీవిగా మారడంతో రామకృష్ణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు.

**బల్కంపేటలో ఇంకొకరు..**

సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవంతినగర్ తోటలో నివాసముంటున్న ప్రైవేట్ ఉద్యోగి సత్యనారాయణ కుమారుడు ప్రశాంత్ (17) బల్కంపేటలోని 9 ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఓ సబ్జెక్టులో ఫెయిలయినట్లు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యామదాస్‌నగర్ (జీడీనగర్) గ్రామానికి చెందిన సాప్ల ఎల్లయ్య, గంగమ్మ దంపతుల కుమార్తె శరణ్య (17) అనే విద్యార్థిని, భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశ్, సునీత దంపతుల చిన్నకుమారుడు అఖిలేష్ యాదవ్ (17) అనే మరో విద్యార్థి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క పరీక్ష మాత్రమే జీవితం అనుకుని అర్థాంతరంగా ప్రాణాలొదిలారు ఈ యువకిశోరాలు. ఫెయిల్ అయితే మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాయొచ్చు. చదువే ప్రపంచం లేకపోతే నచ్చినపని చేస్తూ బతకొచ్చు. అంతేగానీ బేలతనం భయాలతో ఇలా ప్రాణాలొదిలి మీపైనే ప్రాణాలు పెట్టుకున్న కన్నోళ్లకు కడుపుకోత మిగల్చడం న్యాయం కాదు. ఓసారి ఆలోచించండి..



ఈరోజు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. - హైదరాబాద్

## అమానవీయ చర్య : ఎస్.వీ సుబ్బయ్య



హైదరాబాద్, నినాదం: జమ్మూ కశ్మీర్ పర్యాటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించిందని,ఇది అమానవీయ చర్య అని రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్.వి సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ దాడికి సంతాపంగా సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ ప్రాంగణంలో ఉద్యోగులతో కలిసి పుష్పాంజలి ఘటించి ఈ దాడిలో మృతి చెందిన వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.వి సుబ్బయ్య మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో సాయుధ ముఠా పాల్పడిన ఆటవిక చర్యను భారత జాతి ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్): జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగాపూర్ మాజీ సర్పంచ్ మద్దెల్ల రాజేంద్రపాణి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఉపేందర్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.



**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు,
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్. ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు అయిన మీరు మీ యొక్క స్థిరాస్తి/ల లు తనఖా ఉంచడం ద్వారా హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి ఆస్తి సదుపాయం/లకు బదులుగా గృహ రుణాన్ని పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. చెల్లించవలసిన బకాయిలు రాబట్టుకోవడానికి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ చివరిగా తెలిసిన చిరునామాకు పంపించబడినది. అయితే, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఈ విషయాన్ని ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిం చేయబడిన మొత్తం యొక్క వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) | డిమాండ్ ప్రకటన తేది & బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | **AP/HDB/SRPT/A000000066.** 1. శ్రీ పొదిల వినోద్ తండ్రి నాగార్జున, 2. శ్రీ పొదిల ఉత్తేజ భర్త వినోద్, నివాసం: ఇం.నెం. 4-56, అంతారం గ్రా॥, పెన్‌పహాడ్ మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ఇండియా-508213. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 43,12,439/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 42,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501505, తెలంగాణ, హైదరాబాద్, ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, పెద్ద అంబర్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 533, 535, 536 మరియు 537లలో 120 చ॥గ॥లు లేదా 100.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 50 (దక్షిణ భాగము)లో బిల్టప్ ఏరియా 910 చ॥అ॥లలో ఆర్‌సిసి రూఫ్‌తో పూర్తైన ఇం.నెం. 2-175/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 50 ఉత్తర భాగము, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 51, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 2 | **AP/HDB/MBNR/A000000564.** 1. శ్రీ సునీత అబ్బవత్తిని, భర్త శ్రీరాములు, 2. శ్రీ శ్రీరాములు అబ్బవత్తిని, తండ్రి అర్జునయ్య, సర్వే నెం. 57/ఎ/2, ప్లాట్ నెం 40, విద్యా నగర్ కాలనీ, వార్డ్ నెం. 16, కల్వకుర్తి టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ-509324 అదేవిధంగా ఇరువురి నివాసం: ఇం.నెం. 3-791, రాచూర్ గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509320. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 14,98,890/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పిన్‌కోడ్-509324, తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 57/ఎ/2లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 40 ఉత్తర భాగములోని గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 40 దక్షిణ భాగము, తూర్పు: ప్లాట్ నెం. 41, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 3 | **AP/VKB/VKBD/A000000022.** 1. శ్రీ చిన్న మొగులప్ప జంగిటి తండ్రి మొగులప్ప, 2. శ్రీమతి లావణ్య జంగిటి భర్త చిన్న మొగులప్ప, నివాసం: ఇం.నెం. 2-4, నందిపహాడ్, పల్లెర్ల పోస్ట్, మద్దూర్ మం॥, నారాయణ్‌పేట్, తెలంగాణ-509411. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 12,15,578/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 11,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధిలోని ఇండియా-509411, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, మద్దూర్ మం॥, నందిపహాడ్ గ్రా॥ వద్ద అసెస్‌మెంట్ నెం. 691, 77.3 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. ఇం.నెం. 6-10/2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మల్లేష్ యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: జంగిటి గోవిందు యొక్క ఇల్లు, పడమర: జంగిటి రాములు యొక్క ఖాళీ స్థలం. | |
| 4 | **AP/HDB/TRKP/A000000057.** 1. శ్రీ సల్మాన్ ఎండి, 2. శ్రీ అన్వర్ మొహమ్మద్ తండ్రి సర్వార్, 3. బెహూమ్ మహమ్మద్, 4. మొహమ్మద్ జాఫర్, 5. మొహమ్మద్ జిలాని, నివాసం: ఇం.నెం. 3-28/11, యాదగర్‌పల్లె (వెస్ట్) గ్రా॥, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501301 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,63,469/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 11,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501301, తెలంగాణ, హైదరాబాద్, ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద, రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, యాద్గర్‌పల్లి గ్రామపంచాయతీ, యాద్గర్‌పల్లి వెస్ట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 21లో మొత్తం విస్తీర్ణం 87 చ॥గ॥లు లేదా 72.73 చ॥మీ॥లలో 68 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 03 మరియు 19 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి. | |
| 5 | **AP/HDB/KOSG/A000000023.** 1. శ్రీ సాయప్ప ధండెం @సాయిలు తండ్రి బిచ్చప్ప, 2. శ్రీమతి ఎల్లమ్మ ధండెం, ఇం.నెం. 4-20/3, హరిజనవాడ, పోతిరెడ్డి పల్లి గ్రా॥, కోస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ-509339 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,07,891/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి మం॥, కోస్గి గ్రా॥, సర్వే నెం. 126/ఎ/1, 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ ఏరియాలోని ఇం.నెం. 1-10/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బండల ఈశ్వరయ్య భూమి, దక్షిణం: మైపాల్ రెడ్డి భూమి, తూర్పు: పాపిరెడ్డి భూమి, పడమర: మెయిన్ రోడ్డు. | |
| 6 | **AP/HDB/MBNR/A000000813.** 1. చంద్ర శేఖర్ పిట్టల తండ్రి వెంకటయ్య, 2. శ్రీమతి వెంకటేశ్వరమ్మ పిట్టల భర్త చంద్ర శేఖర్, నివాసం: ఇం.నెం. 1-1-9/14/బి, న్యూ మోతీ నగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 10,23,028/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, బోయపల్లి గ్రా॥, న్యూ మోతీ నగర్ వద్ద సర్వే నెం. 220లో మొత్తం ప్లాట్ ఏరియా 175.00 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 146.31 చ॥మీ॥ల గల ఇం.నెం. 1-1-9/14/బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పి. వెంకటేశ్వరమ్మ యొక్క ప్లాటు, దక్షిణం: పి. బాలమ్మ యొక్క ప్లాటు, తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 1.6 సేరి. | |
| 7 | **AP/HDB/MBNR/A000000792.** 1. శ్రీ అబ్దుల్ అమీర్ మొహమ్మద్, 2. శ్రీమతి రహీమ బేగం, 3. శ్రీ అబ్దుల్ మజీద్, నివాసం: ఇం.నెం. 1-132, ఉర్కొండపేట గ్రా॥, ఉర్కొండ మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509320. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,42,137/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 9,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509320, తెలంగాణ, నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ మం॥, ఉర్కొండ గ్రా॥ వద్ద 282.00 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-132 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల సేరి లేన్, దక్షిణం: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు. | |
| 8 | **AP/HDB/LBNG/A000000142.** 1. శ్రీ రాయప్ప బిజ్జారం తండ్రి సాయప్ప, 2. శ్రీమతి బిజ్జారం అంజిలమ్మ @చిన్న అంజిలమ్మ భర్త రాయప్ప, నివాసం: ఇం.నెం. 20-77, బిజ్జారం దగ్గర, బావులు, కోస్గి గ్రా॥ & మం॥, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 8,98,555/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509210, తెలంగాణ, కోస్గి మున్సిపాలిటీ, కోస్గి మం॥, నారాయణపేట జిల్లా, కోస్గి గ్రా॥ వద్ద సర్వే నెం. 1740లో ప్లాట్ ఏరియా విస్తీర్ణము 210.00 చ॥గ॥లు, నిర్మించిన ఏరియా 641.20 చ॥అ॥ల గల ఇం.నెం. 20-78/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పెద్ద భీమప్ప యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ భూమి. | |
| 9 | **AP/HDB/MBNR/A000000426.** 1. శ్రీ మౌలాలి పింజారి తండ్రి అబ్దుల్ నబి, 2. శ్రీమతి బడెమ్మ పింజారి భర్త అబ్దుల్ నబి, 3. శ్రీమతి నజీమ బేగం, నివాసం: ఇం.నెం. 3-101, హిందూపూర్ గ్రా॥, కృష్ణ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509352. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,11,102/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మక్తల్ పరిధి క్రింద ఇండియా-509352, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కృష్ణ మం॥, హిందూపూర్ గ్రామ కంఠం మరియు గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 03, 142.22 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 3-101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ఏరియా, దక్షిణం: సేరి, సుగప్పకు చెందిన భూమి, తూర్పు: మొహమ్మద్ అలి యొక్క ఇల్లు, పడమర: ఖాన్‌సాబ్ యొక్క ఇల్లు. | |
| 10 | **AP/HDB/SGRD/A000000133.** 1. శ్రీ రమేష్ మ్యాతారి తండ్రి నర్సయ్య, 2. శ్రీమతి విట్ట బాయి మ్యాతారి, నివాసం: ఇం.నెం. 2-32, సిర్గాపూర్ గ్రా॥ & మం॥, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-502287. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 7,98,735/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 7,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌ఖేడ్ పరిధి, ఇండియా-502287, తెలంగాణ, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, సిర్గాపూర్ గ్రా॥ & మం॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణం 875 చ॥అ॥లు లేదా 97.22 చ॥గ॥లు లేదా 81.28 చ॥మీ॥లలో (ఆర్.సి.సి) బిల్టప్ ఏరియా 360 చ॥అ॥లు లేదా 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు, ఖాళీ ప్రదేశం ఏరియా 515 చ॥అ॥లు లేదా 57.22 చ॥గ॥లు లేదా 47.84 చ॥మీ॥లు గల ఇం.నెం. 2-32 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: 3 అడుగుల సేరి & బి. రాములు యొక్క ఇల్లు, తూర్పు: 3 అడుగుల సేరి & ఎం. రాజు యొక్క ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | |
| 11 | **AP/HDB/LBNG/A000000569.** 1. శ్రీ అర్జున్ కత్తుల తండ్రి గాలయ్య, 2. శ్రీమతి శాలిని కత్తుల, నివాసం: ఇం.నెం. 1-1-ఎస్1-1554, లింగంవారిగూడెం, నారాయణపురం, సర్వాయిల్ గ్రా॥, నారాయణపూర్, తెలంగాణ, ఇండియా-508253. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 5,13,757/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 5,01,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చౌటుప్పల్ పరిధి క్రింద, ఇండియా-508253, తెలంగాణ, యాదాద్రి జిల్లా, నారాయణపూర్ మం॥, లింగవారి గూడెం హామ్లెట్‌లోని సర్వాయిల్ గ్రా॥ వద్ద 73 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 1-1-ఎస్1-1554 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కత్తుల లక్ష్మయ్య యొక్క ఇల్లు, తూర్పు: కత్తుల మల్లయ్య యొక్క ఇల్లు, పడమర: కత్తుల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 12 | **AP/HDB/HYDB/A000000447.** 1. రవీందర్ కుమార్ మిట్టాయి తండ్రి నరసింహ, 2. ఎం. సరిత భర్త రవీందర్ కుమార్, నివాసం: ఇం.నెం. 1-7-131/39, హరి నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500020. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 15,51,717/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చిక్కడపల్లి పరిధి క్రింద, తెలంగాణ, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, దాయిరహరినగర్ వద్ద 54 చ॥గ॥ల విస్తీర్ణము మరియు కామన్ ప్యాసేజ్ విస్తీర్ణము 10 చ॥గ॥లలోని ఇం.నెం. 1-7-131/39 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కామన్ ప్యాసేజ్, దక్షిణం: రాజయ్య యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కామన్ ఏరియా & 1-7-131/19/ఎ యొక్క పోర్షన్. | |
| 13 | **AP/HDB/SRPT/A000000200.** 1. శ్రీమతి చామకూరి కళ్యాణి భర్త సుధీర్, 2. శ్రీ చామకూరి సుధీర్ తండ్రి శ్రీరాములు, నివాసం: ఇం.నెం. 3-153, పోలుమల్ల గ్రా॥, మద్దిరాల మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508221. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 6,82,223/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, మద్దిరాల మం॥, పోలుమల్ల రెవెన్యూ గ్రా॥ వద్ద 133 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 2-109 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చామకూరి సురేష్ యొక్క ఇల్లు, దక్షిణం: చిలివేరి రమేష్ యొక్క స్థలం, తూర్పు: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు, పడమర: ఆలేటి మల్లారెడ్డి యొక్క స్థలం. | |
| 14 | **AP/GAJ/GAJL/A000000098.** 1. పద్మ మర్రోజు భర్త సీతారాములు, 2. మర్రోజు గోపిచంద్ తండ్రి సీతారాములు, 3. మర్రోజు ఉష శ్రీ తండ్రి సీతారాములు, నివాసం: ఇం.నెం. 2-4-579, న్యూ నాగోల్, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500035 మరియు 3 యొక్క నివాసం: ఇం.నెం. 1-1-456/1/2, నెహ్రూ నగర్, వార్డు నెం. 33, సూర్యాపేట టౌన్ & జిల్లా, తెలంగాణ-508213. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 50,59,954/-, ఎన్‌పిఎ తేది: 05.11.2024<br>రుణము మొత్తం రూ. 47,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట టౌన్ & జిల్లా, వార్డు & బ్లాక్ నెం. 1, నెహ్రూ నగర్, మధారం ఏరియా వద్ద 274 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-456/1/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మర్రోజు పద్మ యొక్క స్థలం, దక్షిణం: బోయినపల్లి లక్ష్మణ్ రావు యొక్క ఇల్లు, తూర్పు: 15 అడుగుల రోడ్డు, పడమర: పి. వెంకట్రామి రెడ్డి యొక్క ఇల్లు. | |
| 15 | **AP/HDB/MBNR/A000001011.** 1. శ్రీ చెన్నయ్య గౌడ్ ఈడిగి తండ్రి సవారి మొగులయ్య గౌడ్, 2. రాధమ్మ ఈడిగి భర్త చెన్నయ్య గౌడ్, నివాసం: ఇం.నెం. 3-79, కదంపల్లి గ్రా॥, కోస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 8,55,303/-, ఎన్‌పిఎ తేది: 06.01.2025<br>రుణము మొత్తం రూ. 8,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి మం॥, కదంపల్లి గ్రా॥ వద్ద 118.4 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-79 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శ్రీనివాస్ గౌడ్ యొక్క ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: రోడ్డు & సావరప్ప ప్లాటు, పడమర: వెంకటయ్య గౌడ్ యొక్క ఇల్లు. | |
| 16 | **AP/MHB/DVKD/A000000023.** 1. శ్రీ ఇర్షద్ జబ్బల్ తండ్రి ఇక్బాల్, 2. షమీం భాను భర్త ఇక్బాల్, నివాసం: ఇం.నెం. 3-03, చిన్నపోర్ల గ్రా॥, ఊట్కూర్ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509311. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 10,24,527/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, ఊట్కూరు మం॥, చిన్నపోలు గ్రా॥ వద్ద 335.45 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-03 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగుల రోడ్డు, దక్షిణం: మెయిన్ రోడ్డు, తూర్పు: గాజుల యూసుఫ్ ఖాళీ భూమి, అజ్లాపూర్ జావేద్ ఇల్లు & దారి, పడమర: ఇక్బాల్ హుస్సేన్ ఇల్లు & ఇతరుల భూమి. | |
| 17 | **AP/MHB/DNWD/A000000004.** 1. శ్రీమతి స్వప్న అక్కి భర్త శ్రీనయ్య, 2. శ్రీ శ్రీనయ్య అక్కి తండ్రి రాములు, నివాసం: ఇం.నెం. 2-23, జూపల్లి గ్రా॥, వెల్దండ మం॥, నాగర్‌కర్నూలు జిల్లా, తెలంగాణ, ఇండియా-509324. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 12,00,309/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024<br>రుణము మొత్తం రూ. 12,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధి క్రింద, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల, బడేపల్లి, సాయినగర్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 13, సర్వే నెం. 102లో 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 167 భాగములోని సగం పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 166, దక్షిణం: ప్లాట్ నెం. 167లో మిగిలిన భాగము, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 163. | |
| 18 | **AP/HDB/MBNR/A000001035.** 1. శ్రీ జమాల్ మొహమ్మద్ తండ్రి సలీం మొహమ్మద్, 2. శ్రీమతి సమ్రీన్ బేగం, భర్త జమాల్ మొహమ్మద్, నివాసం: ఇం.నెం. 13-123/1/ఎ/1, సర్వే నెం. 453/ఎ1, ప్లాట్ నెం. 21 & 21ఎ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, కొత్తకోట టౌన్, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381 మరియు ఇరువురి మరియొక్క నివాసం: ఇం.నెం. 12-169, కొత్తకోట టౌన్, విద్యానగర్ కాలనీ, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 38,48,375/-, ఎన్‌పిఎ తేది: 05.12.2024<br>రుణము మొత్తం రూ. 37,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21/ఎలో 1260 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 13-123/2/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 31, దక్షిణం: ఇతరుల భూమి,తూర్పు: ప్లాట్ నెం. 22/ఎ, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. పార్ట్-2: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 20, దక్షిణం: ప్లాట్ నెం. 21/ఎ, తూర్పు: ప్లాట్ నెం. 22, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. | |
| 19 | **AP/HDB/NLGD/A000000110.** 1. శ్రీమతి కల్లూరి జ్యోతి భర్త శ్రీనివాస్, 2. కల్లూరి శ్రీనివాస్ తండ్రి మల్లయ్య, నివాసం: ఇం.నెం. 246, ఎల్లారెడ్డిగూడ, నల్గొండ, దేవరకొండ, తెలంగాణ, ఇండియా-508001. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 6,18,500/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 7,60,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నల్గొండ పరిధిలోని ఇండియా-508254, నల్గొండ జిల్లా, తెలంగాణ, నార్కట్‌పల్లి మం॥, ఎల్లారెడ్డిగూడెం గ్రా॥ వద్ద సర్వే నెం. 888, నివాస జోన్ వెలుపల ప్లాన్ ప్రకారం కుదించబడిన మొత్తం ఏరియా 196 చ॥గ॥లు దానికి సమానమైన 163.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 53లోని భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంలు. 49 & 55, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 54, పడమర: ప్లాట్ నెం. 48. | |
| 20 | **AP/HDB/HYDB/A000000573.** 1. రామకృష్ణ చల్లగాలి తండ్రి కోటం రాజు, 2. శ్రీమతి అంజనాదేవి చల్లగాలి, భర్త రామ కృష్ణ, నివాసం: ఇం.నెం. 24-32, అశోక్ నగర్, రామచంద్రాపురం, హైదరాబాద్, తెలంగాణ-502032. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 59,67,939/-, ఎన్‌పిఎ తేది: 06.02.2025<br>రుణము మొత్తం రూ. 60,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శేరిలింగంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం-500133, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ & జిహెచ్ఎంసి సర్కిల్, తారానగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 15లో 103.00 చ॥గ॥లు లేదా 86.10 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 6లోని సూపర్ బిల్టప్ ఏరియా 1800 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్ 900 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 900 చ॥అ॥లు) నిర్మించబడిన పిల్లర్ల యొక్క ఆర్‌సిసి రూఫ్ నివాస ఇండిపెండెంట్ ఇంటి నెం. 2-31/8/3/6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 7, పడమర: ప్లాట్ నెం. 5. | |
| 21 | **AP/HDB/SRPT/A000000330.** 1. శ్రీ మొండికత్తి సతీష్ తండ్రి గోపయ్య, 2. శ్రీమతి మొండికత్తి ఝాన్సీ భర్త సతీష్, నివాసం: ఇం.నెం. 4-82, కాసరాబాద్ గ్రా॥, సూర్యాపే, తెలంగాణ, ఇండియా-508213. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,57,598/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట మం॥ మరియు జిల్లా, కాసరాబాద్ గ్రా॥ వద్ద 302 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన కొత్తగా నిర్మిస్తున్న ఇం.నెం. 8-34 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి సిసి రోడ్డు, దక్షిణం: జిపి సిసి రోడ్డు, తూర్పు: సిరిపంగి కిరణ్ యొక్క ఇల్లు, పడమర: బంకు శ్రీను యొక్క ఇల్లు. | |
| 25 | **AP/HDB/SRPT/A000000035.** 1. శ్రీ వటం బాలరాజు తండ్రి సోమ నర్సయ్య, 2. శ్రీమతి వటం ఝాన్సీ భవాని భర్త బాలరాజు, నివాసం: ఇం.నెం. 8-48, ఆదర్శ నగర్ కాలనీ, తిరుమలగిరి మం॥, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508223. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 18,95,295/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 19,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, 4వ బ్లాకు, గొల్లబజార్, తిరుమలగిరి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 432/ఎ, 431, 433/ఇ, 432/3, 431, 433/ఇ, 432/ఎ, 431, 438లలో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 206లోని సగం పూర్తైన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 213, తూర్పు: ప్లాట్ నెం. 205, పడమర: ప్లాట్ నెం. 207. | |
| 26 | **AP/HDB/SGRD/A000000053.** 1. శ్రీమతి జయమ్మ నీరడి భర్త వినయ్ సాగర్, 2. శ్రీ వినయ్ సాగర్ నీరడి తండ్రి రామయ్య, 3. శ్రీ వినోద్ నీరడి, నివాసం: ఇం.నెం. 1-75, నందికంది గ్రా॥, సదాశివ్‌పేట్ మం॥, ఆదిలాబాద్, సంగారెడ్డి, వాటర్‌ట్యాంక్ దగ్గర, తెలంగాణ, ఇండియా-502306. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 6,56,530/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 8,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సదాశివ్‌పేట్ పరిధిలోని ఇండియా-502306, తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, సదాశివ్‌పేట్ మం॥, వాటర్ ట్యాంక్ దగ్గర, నందికంది గ్రా॥ వద్ద 124 చ॥గ॥ల విస్తీర్ణములోని 270 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇం.నెం. 2-4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సలాఉద్దీన్ యొక్క ఇల్లు, దక్షిణం: 3 అడుగుల వెడల్పు లేన్ & వీర మల్లయ్య గౌడ్ యొక్క ఖాళీ ప్లాటు, తూర్పు: 15 వెడల్పు జిపి రోడ్డు, పడమర: ఎస్. శ్రావన్న యొక్క ఇల్లు (7-23). | |
| 27 | **AP/HDB/NLGD/A000000314.** 1. శ్రీ జటావత్ భీంసింగ్ తండ్రి రావూజ, 2. శ్రీమతి జటావత్ విజయ భర్త భీంసింగ్, నివాసం: ఇం.నెం. 1-298, చింతపల్లి తాండ, పెద్దవూర, తెలంగాణ, ఇండియా-508266. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 5,11,010/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 7,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నిడమనూర్ పరిధిలోని ఇండియా-508266, తెలంగాణ, నల్గొండ జిల్లా, పెద్దవూర మం॥, చింతపల్లి గ్రామ పంచాయతీవద్ద 366.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-298 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: జటావత్ బాలు యొక్క స్థలం, తూర్పు: జటావత్ భాస్కర్ యొక్క ఇల్లు, పడమర: జటావత్ రాంసింగ్ యొక్క ఇల్లు. | |
| 28 | **AP/HDB/MBNR/A000000822.** 1. శ్రీ శివకుమార్ మల్లెపూలు @శివకుమార్ మల్లెపోగు తండ్రి నర్సింలు, 2. శ్రీమతి నాగమ్మ మల్లెపోగు భర్త శివకుమార్, నివాసం: ఇం.నెం. 1-121, గోప్లాపూర్ గ్రా॥, జడ్చర్ల టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509301. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 10,27,642/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధిలోని ఇండియా-509301, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల టౌన్, గోప్లాపూర్ గ్రా॥, మొత్తం ప్లాట్ ఏరియా 117.77 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 98.47 చ॥మీ॥లలోని ఇం.నెం. 1-121/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: గుర్రాల బాల మైసమ్మ యొక్క ఇల్లు, తూర్పు: మల్లెపోగు నర్సింలు యొక్క ఇంటి నెం. 1-121, పడమర: ఈర్లపల్లి రాములమ్మ యొక్క ఇల్లు. | |
| 29 | **AP/HDB/MBNR/A000000578.** 1. శ్రీ ప్రవీణ్ కుమార్ చాపలి తండ్రి నాగరాజు, 2. శ్రీ నాగరాజు చాపలి తండ్రి భీమప్ప, 3. శ్రీమతి జయమ్మ చాపలి భర్త నాగరాజు, నివాసం: ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1, మోతీనగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,17,222/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, మోతీ నగర్ వద్ద 120 చ॥గ॥లు విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 30 | **AP/HDB/MBNR/A000000482.** 1. శ్రీ రాజేశ్వర్ ముక్తుంకారి తండ్రి బసోజి, 2. శ్రీమతి ఎం. శ్రీదేవి భర్త రాజేశ్వర్, నివాసం: ఇం.నెం. 1-7-218/6/డి, న్యూ గంజ్, కొత్తచెరువు రోడ్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,22,663/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మం॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 996/ఎఎలో 122 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2లోని ఇం.నెం. 1-7-218/6/డి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 31 | **AP/HDB/LBNG/A000000578.** 1. శ్రీ నాగేష్ చింతల తండ్రి శ్రీరాములు, 2. శ్రీమతి మహేశ్వరి చింతల భర్త నాగేష్, నివాసం: ఇం.నెం. 1-98ఎ, ప్యారారం, యాదాద్రి భువనగిరి టౌన్ & జిల్లా, తెలంగాణ, ఇండియా-508116. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 14,76,136/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ భువనగిరి పరిధిలోని ఇండియా-508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మం॥, ప్యారారం గ్రా॥ వద్ద 87 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-94 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 05 వెడల్పు రోడ్డు, దక్షిణం: చింతల యాదగిరి యొక్క ప్లాటు, తూర్పు: 10 వెడల్పు రోడ్డు, పడమర: చింతల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 32 | **AP/HDB/LBNG/A000000471.** 1. శ్రీమతి లత మేరుగు భర్త క్రిష్ణ @కృష్ణ గౌడ్, 2. శ్రీమతి కృష్ణ మేరుగు @కృష్ణ గౌడ్ మేరుగు తండ్రి సదానందం గౌడ్, నివాసం: ఇం.నెం. 6-17, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥, మెదక్ జిల్లా, తెలంగాణ, ఇండియా-502281. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,27,732/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 8,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ గజ్వేల్ పరిధిలోని ఇండియా-502281, తెలంగాణ, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥ వద్ద అన్ని ఏరియాల విస్తీర్ణము 797.94 చ॥అ॥లు లేదా దానికి సమానమైన 88.66 చ॥గ॥లలోని ఇం.నెం. 6-70 (గ్రామకంఠం) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: దండే కిష్టయ్య యొక్క ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర: మెరుగు మంజుల యొక్క ఇల్లు. | |
| 33 | **AP/HDB/KOSG/A000000080.** 1. శ్రీ రమేష్ నేనావత్ తండ్రి హరీష్ చందర్ నాయక్, 2. శ్రీమతి దేవమ్మ నేనావత్ భర్త రమేష్, 3. హరిచందర్ నాయక్, నివాసం: ఇం.నెం. 3-1, పిసి తాండ, కోస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 12,38,239/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 12,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ కోస్గి పరిధిలోని ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి మం॥, ముశ్రియా గ్రా॥ వద్ద సర్వే నెం. 260ఇ/4/2లో 242 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి లింగ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలము, దక్షిణం: వాల్వ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: హరిచందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, పడమర: సుబ్యా నాయక్ యొక్క ఇల్లు మరియు రోడ్డు. | |
| 34 | **AP/HDB/KKTP/A000000005.** 1. శ్రీ పూజారి రాము గౌడ్, తండ్రి పి. బాలయ్య, 2. శ్రీమతి పూజారి శ్రావణి భర్త రాము గౌడ్, నివాసం: ఇం.నెం. 5-90, సంపన్ బోలె గ్రా॥, జగన్ గూడ, శామీర్‌పేట్ మం॥, లాల్గాడి మలక్‌పేట్, తెలంగాణ, ఇండియా-500078. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 9,35,167/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 9,70,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శామీర్‌పేట్ పరిధిలోని ఇండియా-500078, తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మం॥, జగ్గన్‌గూడ గ్రామ పంచాయతీ వద్ద, సంపన్‌బోలె గ్రా॥ వద్ద సర్వే నెం. 254/భాగములో 71 చ॥గ॥లు లేదా 59.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 6-52 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: 16 వెడల్పు రోడ్డు, తూర్పు: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, పడమర: పి. మహేష్ యొక్క ఖాళీ స్థలం. | |
| 35 | **AP/HDB/HYDB/A000000931.** 1. శ్రీ పాల్త్య రాములు తండ్రి తూక్య, 2. శ్రీమతి పాల్త్య సుశీల భర్త రాములు, నివాసం: ఇం.నెం. 3-1ఎ, నేరెళ్ళకుంట తాండ, చెరుపుముందలి తాండ గ్రా॥, కుల్కచెర్ల మం॥, వికారాబాద్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509335. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 6,99,380/-, ఎన్‌పిఎ తేది: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 9,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ పరిగి పరిధిలోని ఇండియా-509335, తెలంగాణ, వికారాబాద్ జిల్లా, కుల్కచెర్ల మం॥, చెరుపుముందలి తాండ గ్రా॥, అంతరం గ్రామపంచాయతీ, నేరెళ్ళకుంట తాండ వద్ద అసెస్‌మెంట్ నెం. 327775000501, మొత్తం విస్తీర్ణం 169.62 చ॥గ॥లు, 141.82 చ॥మీ॥లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 847.87 కలిగిన ఇం.నెం. 3-1ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చిన్న గోబ్రియ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పాల్త్య సుందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: పాల్త్య తూక్య యొక్క ఖాళీ స్థలం, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు. | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 24.04.2025,
సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

# ప్రైవేట్ టీచర్ల మెడపై అడ్మిషన్ల కత్తి

- పిల్లలను స్కూల్స్‌లో చేర్పిస్తేనే కొలువు
- జీతాల కోసం ఉపాధ్యాయులకు టార్గెట్స్
- ఒక్కొక్కరు 15 మందిని చేర్పించాల్సిందే
- మండుటెండల్లో టీచర్ల క్యాంపెయిన్
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



**కోదాడ (నినాదం):** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోని టీచర్ల బతుకులు చిన్నాభిన్నమవుతున్నాయి. వేసవి సెలవుల్లో భార్య, పిల్లలతో సరదాగా గడపాల్సిన టీచర్లు అడ్మిషన్ల వేటలో పడ్డారు. జూన్లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే విద్యార్థులు కోసం అడ్మిషన్ల వేట మొదలైంది. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు పెట్టే రూల్స్ ఆ పాఠశాలల్లో పని చేయాలో? లేక బయటకు రావాలో.. తెలియని అయోమయ పరిస్థితు ల్లో ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. దీనికి తోడు ఈ ఏడాది మండుటెండల్లో క్యాంపెయిన్ చేయలేక దిక్కు తోచని స్థితిలో టీచర్లు ఉన్నారు.

**టార్గెట్ చేరుకుంటేనే జీతాలు**

ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్య లు నెల రోజుల క్రితం నుంచే ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను క్యాంపెయిన్ పేరిట గ్రామాలు, పట్టణాల్లోకి పంపిస్తున్నారు. ఓట్ల ప్రచారం, ఇంటింటి సర్వేలు చేసే వారిలా టీచర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట్లో పిల్లలు ఉన్నారా? ఉంటే ఏం చదువుతున్నారని అడిగి వారిని తమ పాఠశాలలో చేర్పించాలని పేరెంట్స్ ను బతిమాలుకుంటున్నారు. ఓసారి మా పాఠశాలలో వసతులు చూడండి. ఫీజులు పరిశీలించండి. ఫలితాలు చూడండంటూ ఆశ పెడుతున్నారు. కొందరు టీచర్లు వారి దగ్గర చదువుకునే పిల్లలను, వారి తల్లిదండ్రులను కూడా వదలడం లేదు. ఆ వీధిలో ఉండేవారినో, బంధువుల పిల్లలనైనా తమ స్కూలులో, కళాశాలలో చేర్పించాలంటూ ప్రాధేయపడుతున్నారు. రోజు ఫోన్ చేయడం, మెసేజ్ లు పెట్టి అభ్యర్థిస్తున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించాలి. అలా చేర్పిస్తేనే జీతాలు ఇస్తారు. లేకుంటే జీతం రాదు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో సదరు విద్యాసంస్థ నుంచి పరీక్షలకు హాజరైన విద్యార్థులు భారీ ఎత్తున ఫెయిల్ కావటంతో తల్లిదండ్రుల నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నామని లెక్చరర్స్ వాపోతున్నారు.

**సమ్మర్లో జీతాలియ్యరు.. పని మాత్రం చేయాల్సిందే**

కొన్ని స్కూల్స్ ఏడాదికి కేవలం 10 నెలలు మాత్రమే జీతాలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. కాదు కూడదంటే ఉద్యోగాలు వదిలేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. రెండు నెలలపాటు జీతాలు అందక కుటుంబాలను నడపటానికి టీచర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో తాను చదువు చెప్పే పాఠశాల ముందు పిల్లలు చూస్తూ ఉండగా ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు జీతం కోసం నిరసన వ్యక్తం చేసిన ఘటన వెలు గులోకి వచ్చిన సంగతి తెలిసిందే. జిల్లా కేం ద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో పోలుమల్లకి చెందిన నల్ల ఆదిరెడ్డి ఇంగ్లీష్ బోధించేందుకు జూన్లో లో జాయిన్ అయ్యాడు. అప్పటినుంచిఅడపాదడపగా జీతం ఇస్తుండగా ఆది రెడ్డి కుటుంబం గడవడం కష్టతరంగా మారింది. దీంతో ఆయన మార్చి 24న స్కూల్ కి వెళ్లడం మానేసి జీవనోపాధి కోసం సుతారి పనికి వెళ్తున్నట్లు తెలిపాడు. ఫిబ్రవరి, మార్చి 24 వరకు సుమారు 18 వేలు జీతం ఇవ్వాలని కోరగా మేనేజ్ మెంట్ సక్రమంగా స్పందించకపోవడంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేయడం గమనార్హం. ఇలాంటి ఘటనలు బయటకు రానివి కోకొల్లలు.

**సెలవుల్లో సైతం కొత్త అడ్మిషన్ల వేట..**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 250 ప్రైవేట్ పాఠశాలలు ఉంటే ఒక కోదాడ పట్టణంలో సుమారుగా 55 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇంకా కొత్త పాఠశాలలో కూడా ఏర్పడుతున్నాయి. దీనిని బట్టి అర్థం చేసుకోవాలి వీధికొక పాఠశాల ఏర్పాటు అయిందని... విద్య పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఉపాధ్యాయులు తప్పనిసరిగా అడ్మిషన్లు చేయాల్సిందే.కొంతమంది ఉపాధ్యాయులు తీవ్ర ఎండలతో టార్గెట్ నుంచి తప్పించుకోవ టానికి తమ సొంత ఖర్చులతో అడ్మిషన్ ఫీజులు చెల్లించి యాజమాన్యాల ఒత్తిడి నుంచి తప్పించుకుంటున్న పరిస్థితి. చెప్పేది ఒకటి చూపించేది మరొకటి స్కూల్స్ ప్రత్యేక తలను గ్రాఫిక్స్ చూపించడంతో పేరెంట్స్ ఆకర్షణకు లోనవుతున్నారు. డైలీ టెస్టు, ప్రతి రోజూ స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ, ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్, ఆటపాటల తో పాటు కరాటే, కల్చరల్ ప్రోగ్రాం అంటూ స్టాఫ్ పేరెంట్స్‌కు వివరిస్తున్నారు. స్టూడెం ట్సు స్కూల్స్ చేర్పించుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకూ కేవలం స్కూల్ ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, నోట్ బుక్స్ అంటూ ముక్కుపిండి వసూలు చేస్తు న్నారు. కార్పొరేట్ పాఠశాలలు ఆన్లైన్లో ఫిక్స్ చేసిన ఫీజులని చెబుతున్నారు. దీంతో ముందుగా క్యాంపైన్ తిరిగి పిల్లలను చేర్చిన టీచర్లపై పేరెంట్స్ ఒత్తిళ్లు పెరుగుతుండడం తో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై జిల్లా విద్యాశాఖ దృష్టి పెట్టి టీచర్లపై వేధింపులు నిరోధించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**ఎవరైనా ఉంటే చెప్పండి సార్.. ప్లీజ్..**

**– అనంతగిరి మండలానికి చెందిన సైదులు**

(పేరు మార్చాం) ఎంఎస్సీ(మాథ్స్), ఎంఈడీ చేసి సూర్యాపేటలోని ఒక కార్పొరేట్ స్కూల్లో మ్యాథ్స్ టీచర్గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా ఆయన ఇంటింటికి తిరుగుతు మీ అమ్మాయి, అబ్బాయిని మా స్కూల్లో చేర్పించండి. మీ పిల్లలను చేర్పించలేకపోతే మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే చెప్పండి సార్.. ప్లీజ్. మాకు టార్గెట్ విధించిన అడ్మిష న పూర్తిచేయకపోతే వేసవి సెలవుల్లో జీతాలు రావు, కనీసం ఓ ఐదారు మందిని కొత్తగా చేర్చ కపోతే వచ్చే అకాడమిక్ ఇయర్ లో ఉద్యోగమే పోతుంది సార్ అంటూ స్టూడెంట్స్ తల్లిదం డ్రుల వద్ద వాపోతున్నారు..

# భూభారతితో రైతన్నకు న్యాయం

**నూతనకల్ ఏప్రిల్ 23 నినాదం న్యూస్ :** ధరణి కారణంగా ఏళ్ళుగా తరపడి సమస్య..భూభారతి ద్వారా ప్రతి సాగు రైతుకు న్యాయం జరుగుతుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి తీసుకువచ్చిందని చెప్పారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలో లోపాలు రైతులు, అధికారుల మధ్యల గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు



ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్, కలెక్టర్ నందలాల్ పవర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ జయసుధ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జేన్న రెడ్డి వివేక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణంలోని మర్రికుంట సరస్వతి కాలనీకి చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి కొత్త వరలక్ష్మి మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన ఆత్మకూరు నారాయణ్ రెడ్డి సతీమణి ఆత్మకూర్ కళావతమ్మ ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, ఉమ్మల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహాసభకు కదం తొక్కాలి



**మల్హార్ ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారి ఆదేశానుసారం మలహర్ మండల నాయకుల ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ మలహార్ రావు మండలం వల్లెంకుంట,ఏడ్లపల్లి, మల్లారం, చిన్నతుండ్ల గ్రామాలలో మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల 27న ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, పలు చోట్ల అంటించడం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఊరు, వాడ కదలివచ్చి, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మలహర్ మండల మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,బీఆర్ఎస్ మండల నాయకులు తాజోద్దీన్, యాదగిరి రావు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్,బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సిఐఐ తెలంగాణ శాఖ చైర్మన్‌కు అభినందనలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)** కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీర్లకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై.. అవగాహన సదస్సు




**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 23, (నినాదం న్యూస్)** మేడ్చల్ జిల్లా, కీసర మండలములోని అన్నీ గ్రామాల లోని రైతులకు / ప్రజా ప్రతినిధులకు / పాత్రికేయులకు తెలియచేయునది యెమనగా భూ భారతి చట్టం, 2025 పై అవగాహనసదస్సు తేదీ:24.04.2025 ఉ: 10:00 గంటలకు జయా మోహన్ ఫంక్షన్ హాల్ చీర్యాల్ క్రాస్ రోడ్ నందు నిర్వహించబడును. కావున అందరూ ఇట్టి కార్యక్రమంలో పాలుపంచుకొని జయప్రదం చయగలరని మనవి అంటూ కీసర మండలము తహశీల్దార్ తెలిపారు.

# కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి

- బీఆర్ఎస్ నాయకులు బొచ్చు కరుణాకర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి ఊరి నుంచి బారీగా తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు బొచ్చు కరుణాకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల ప్రతిరూపంగా 2001 ఏప్రిల్‌లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని, ఆ పార్టీ ఉద్యమంతోనే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రజలను ఏకతాటిపై నడిపి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు అణిచివేతకు వెనకడుగు వేయకుండా ప్రజలను అంటిపెట్టుకొని రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. నాడు స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో ఆ తర్వాత 10 యేండ్లు అధికారంలో ఈనాడు ప్రతి పక్షంలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీ జెండానేనని ఆయన అన్నారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం పదేళ్ల పాలన మేలవింపు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమైందని, టిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల మహాప్రస్థానం సందర్భంగా ఈనెల 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా పాలన కాదని రాక్షస పాలన అని దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలకు రజతోత్సవ సభ భరోసానిస్తుందని ఆయన అన్నారు. పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పిలుపు మేరకు పరకాల ప్రాంత ప్రజలు, యువత, మహిళలు, కార్మికులు, రైతాంగం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## గంగాభవానీ జాతరను విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు

- ఆలయ ధర్మకర్త రామసహాయం సత్యనారాయణ రెడ్డి



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** మరిపెడ మండలంలోని తానంచర్ల శివారు పాలేరు నది ఒడ్డుపై స్వయంభుగా వెలిసిన గంగ భవాని జాతరకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చి గంగమ్మ తల్లిని ఆరాధించి మొక్కులు చెల్లించుకున్న భక్తులకు ఆలయ ధర్మకర్త రామ సహాయం సత్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం తానంచర్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్,ఖమ్మం, సూర్యాపేట జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారన్నారు. జాతరలో ఆలయ స్థల దాత స్వర్గీయ రామసహాయం రంగారెడ్డి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి గంగాభవాని తల్లి భక్తులకు మంచినీటిని అందజేశామన్నారు.అశేష భక్తజనంతో గంగా భవాని ఆలయం కిక్కిరిసిపోయిందన్నారు..రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగాభవాని జాతరకు అశేష జనం రావడం అభినందించెదగా విషయమన్నారు.గంగాభవాని జాతర ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించిన పోలీస్,రెవెన్యూ,పంచాయతీరాజ్,ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు,యాదవ పెద్దలకు, తానంచర్ల గ్రామ ప్రజానీకానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు



**చింతపల్లి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మండలంలోని చౌళ్ల తండా ప్రాథమిక పాఠశాలలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవి బుధవారం రెండు సైకిళ్ళను బహుమానంగాఅందజేశారు. సుమారు తొమ్మిది వేల రూపాయల విలువ గల సైకిళ్ళ ను బహుమతిగా ఇవ్వడం పట్ల తండా వాసులు రమాదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు ప్రేమలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించండి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి పాడిపశువులు రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గోపాల్ పేట్ మండలం పోలికే పహాడ్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 89 తెల్లని పశువులకు, 196 నల్లని పశువులకు టీకాలను వేశారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి జిల్లా అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు, అసిస్టెంట్ శ్రీనివాసులు, శివ, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కొడంగల్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు, అందుబాటు లో యున్న మందుల వివరాలు వైద్యాధికారి హేమంత్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని వైద్యాధికారికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.సత్వరమే పనులు పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంకన్న గౌడ్ ను ఆదేశించారు.

# వసూల్ రాజా పాడి కౌశిక్ రెడ్డి

- 50 లక్షలు ఇవ్వాలని గ్రానైట్ వ్యాపారికి బెదిరింపులు
- పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పై మహిళ ఫిర్యాదు కేసు నమోదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పై నిప్పులు చేరిగిన ప్రణవ్






**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సభ్య సమాజంలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలి కానీ పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను,ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం వంగపల్లి-గుండేడ్ గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి గ్రానైట్ వ్యాపారి కట్టా మనోజ్ రెడ్డి దగ్గర హుజురాబాద్ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేశాడని సాక్షాత్తు వాళ్ళ భార్య రమాదేవి సుబేదారి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం,అదీ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ప్రతినిధిపై మహిళ దరఖాస్తు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, కౌశిక్ రెడ్డి చర్యలవల్ల ఇప్పటికే హుజురాబాద్ పరువు దిగజారుతుందని ఇలాంటి చర్యల ద్వారా మరింత దిగజార్చుతున్నాడని వారు అన్నారు.గతంలో కూడా అనేకమందిని బెదిరించి ఇబ్బందులకు గురిచేసాడని ఇలాంటి ఎమ్మెల్యేలు ఎందుకు గెలిపించుకున్నామని హుజురాబాద్ ప్రజలు అంతర్మదనంలో పడ్డారని అన్నారు.హైదరాబాద్ లో నీతి మాటలు చెప్పే కేటీఆర్ మీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై మీ వైఖరేంటో తెలియజేయాలని,ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్ జరిపితే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు.10 మంది ఎమ్మెల్యేల విషయంలో ఉప ఎన్నికలు వస్తాయని కేటిఆర్ పదే,పదే చెప్పడం కాదనీ కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని,అప్పుడు మీరో,మేమో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి అరాచకాలు ఇంకెన్ని బయటపడతాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారని, కౌశిక్ రెడ్డి భాదితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు.ఎమ్మెల్సీగా హుజురాబాద్‌కు ఏం నిధులు తీసుకొచ్చావని అడిగితే ఇప్పటివరకు సమాధానం లేదని,ఉప ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు చేశారో అందరికి తెలిసిందే అని,ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,కమలాపూర్ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ-రవీందర్,హుజురాబాద్ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్, హుజురాబాద్ మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ, నాగమణి, వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉగ్రదాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..**

జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం ఉగ్రదాడిలో మంణించిన 26 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, పార్టీలకతీతంగా ఒక్కటిగా పోరాడి ఉగ్రవాద సంస్థల నివారణకు కృషి చేయాలని కోరారు.ఉగ్రదాడుల విషయంలో కేంద్రం కఠినంగా ఉండాలని,ఇలాంటివి జరగకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

## పటిక గుడుంబా బెల్లం పట్టివేత



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :**జమ్మికుంట బస్టాండ్ లో బుధవారం రాత్రి సుమారు 9:30 గంటల ప్రాంతంలో అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 60 కిలోల స్పటిక నల్ల బెల్లాన్ని జమ్మికుంట బ్లూ కోర్టు పోలీసులు పట్టుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, హుజురాబాద్ నుండి జమ్మికుంటకు ఆటోలో తరలిస్తున్న సుమారు 60 కిలోల పట్టిక నల్ల బెల్లాన్ని జమ్మికుంట బ్లూ కోర్టు పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఆటోలో తరలిస్తున్న పటిక బెల్లాన్ని అనుమానంతో పోలీసులు తనిఖీ చేయగా పరకాల మండల పరిధిలోని ఒక తండాకు చెందిన సుమారు ఐదుగురు వ్యక్తులు ఇది రవాణా చేస్తున్నట్లు సమాచారం. పట్టుకున్న స్పటిక బెల్లాన్ని ఎక్సైజ్ పోలీసులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

**నిద్ర మత్తులో ఎక్సైజ్ పోలీసులు...**

జమ్మికుంట పట్టణంలో విచ్చలవిడిగా గుడుంబా గంజాయి లభిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పట్టణ నడిబొడ్డున రాత్రి పూట స్పటిక బెల్లం రవాణా చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు యువకులు గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నప్పటికీ వాటిపై ఎక్సైజ్ శాఖ వహించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

## కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష తీవ్రంగా ఖం డించారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిపై బుధవారం ఆయన స్పందిం చారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన, గాయాలైన వారికి ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాశ్మీర్లో చిక్కుకుపోయిన టూరి స్టులందరినీ వెంటనే తమ తమ స్వస్థలాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సుమారు 500 మంది కాశ్మీర్లో ఉన్నారని, వారిని వెంటనే హైదరాబాద్ తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. బండి సంజయ్ పై ఉందని అన్నారు. హెూటళ్లలో బిక్కుబిక్కుమంటూ ఉన్న ప్రయాణికులను ప్రత్యేక విమానాలలో తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగర వ్యాప్తంగా కాశ్మీర్లో చనిపోయిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## పహల్గాం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం




**ఖమ్మం, ఏప్రిల్23( నినాదం న్యూస్ ):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత కిరాతక చర్య అని %ఎజూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం %జజూఎ% పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో %చీూ% రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మదగ్ధంచేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత పర్యటనకు రక్షణ కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్, దొంగల తిరుపతిరావు, మీరా సాహిబ్, బండారు రమేష్, .మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసు రావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గం ఉగ్రదాడి పిరికిపంద చర్య : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** పహల్గం ఉగ్రదాడికి నిరసనగా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే కే సత్నం ఆధ్వర్యంలో నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ లోయలోని పహల్గం ఉగ్రదాడిని పిరికి పందల చర్య అని అన్నారు. అమాయకమైన పర్యటకుల పైన దాడి చేయడం సిగ్గుచేటని, ఇలాంటి వారికి బుద్ధి చెప్పే ఒకరోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. అనంతరం పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ ఉగ్రవాదం నశించాలని నినాదాలతో కొవ్వొత్తుల ర్యాలీతో నిర్వహించారు. రాష్ట్ర ధార్మిక బోర్డు సభ్యుడు కేశవల్లి వెంకటరామిరెడ్డి గుండన్నగారి వెంకట్ రెడ్డి దేవర పాండురంగారెడ్డి డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి కుంచం శ్రీనివాస్ బొబ్బిలి కుమార్ గౌడ్ ప్రవీణ్ రెడ్డి జయసింహారెడ్డి అభిలాష్ బాబు శ్రీనివాస్ వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభకు ఉప్పెనలా తరలిరావాలి

### - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈ నెల 27న జరుగు చలో వరంగల్ సభకు గులాబీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఉప్పెనా తరలిరావాలని వెంకటాపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ ను గమ్యంగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా గులాబీ కార్యకర్తలు ప్రజలు ఉత్సాహంతో కదిలి వస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత రాష్ట్ర సమితి మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమవుతోందని, ఈ సభ ఒక రాజకీయ కార్యక్రమం కాదని ఇది ఒక విశాలమైన సంకల్పానికి సంకేతమన్నారు. ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్త దిశగా ప్రజలను నడిపిస్తూ ప్రభుత్వం ఉద్యమ కాలం నుండి సాధన వరకు మార్గ నిర్దేశకుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేటందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. గ్రామాలన్నీ ఒక్కటై ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయని ప్రతి వాడ ప్రతి గూడెంలోనూ ఉద్యమాత్మక జోష్ చల్లారని ఉత్సవాన్ని నింపుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఊరూ వాడ కదిలి వరంగల్‌లో నిర్వహించే కెసిఆర్ సభకు తరలి వచ్చిరజోత్సవసభనువిజయవంతంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి ఇలాకాలో దళితుల బహిష్కరణ సరికాదు

- అగ్రకులాల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**కోడంగల్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కుదురుమళ్ళ గ్రామంలో దళితుల బహిష్కరణ సరికాదని ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. ఈనెల 14 భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితులు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తుంటే అగ్రకులాలకు చెందిన కొంతమంది ర్యాలీని అడ్డుకొని అంబేద్కర్ చిత్రపటాన్ని చింపివేసి గ్రామంలోని దళితులను సాంఘిక బహిష్కరణ చేశారని, దేవాలయ బహిష్కరణ అడ్డుకున్నారని,ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వ్యక్తులు ఎంతటివారైనా వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య లు అన్నారు, కోడంగల్ లోని వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, అంబేద్కర్ సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం ఎం ఎన్ ఎస్, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్యాల మండలం కుదురుమళ్ళ గ్రా మంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఆ గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు ఆ ర్యాలీని అడ్డుకున్నారన్నారు, అడ్డుకోవడంతోపాటు కులం పేరుతో దూషించారని ఈ నెల 17న దుద్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎస్సై పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు, దళిత సంఘాలు పోలీస్ స్టేషన్ వెళ్లి అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారన్నారు, అగ్రకులాలపై దుద్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో గ్రామంలోని దళితులకు కిరాణా సరుకులు, ఆటోలలో ఎక్కించుకోకుండాసాంఘిక బహిష్కరణ చేశారన్నారు, దళితులకు అగ్రకులాలు సహకరిస్తే 10000 జరిమానా విధిస్తామని అగ్రకులాలు తీర్మానించుకున్నారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే దళితులను అడ్డుకోవడం చూస్తే కుల వివక్ష, అంటరానితనం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో దళితులకు రక్షణ లేకుంటే రాష్ట్రంలో దళితుల పరిస్థితి ఏందో అర్థం చేసుకోవాలన్నారు,

గత వారం రోజులుగా దళితులపై వివక్ష కొనసాగుతుంటే జిల్లా కలెక్టర్, ఎస్పీలు గ్రామాన్ని సందర్శించలేదన్నారు, దళితులు దేవాలయంలోకి వెళ్లి పూజ చేసుకోవాలని ప్రయత్నం చేస్తే అగ్రకులాలు అడ్డుకోవడం దారుణం అన్నారు , ఇప్పటికైనా ఈ ఘటనకు పాల్పడిన వారిపై అధికారులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు, లేని పక్షంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ నాయ కులు చిన్నికృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ అశోక్, మల్కన్న, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, సంజీవ్, గణేష్, రాములు, సాయిలు, వెంకటేష్, నరసింహులు, బందెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్ విడుదల

### - మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు
### - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్




**కోడంగల్ ,ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ అన్నారు, కోడంగల్ లో ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్ ను ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో విద్య రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఆరకోర నిధులతో విద్యాభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం అమలు చేయాలంటే దేశవ్యాప్తంగా నాలుగు లక్షల 82 వేల కోట్లు అవసరమని, బడ్జెట్లో 125 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు, విద్యారంగానికి జరుగుతున్న అన్యాయంపై చర్చించి భవిష్యత్తు పోరాటాల కోసం రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో ఈనెల 25, 26, 27 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు, ఈ సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మారుతి.నరేష్, శ్రావణ్, శివ,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

### - జిల్లా లేబర్ అధికారి వేణుగోపాల్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వేసవి కాలంలో కార్మికుల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కార్మిక శాఖ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వనపర్తి జిల్లా లేబర్ అధికారి వేణుగోపాల్ చెప్పారు. బుధవారం కొత్తకోట పట్టణంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి, కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని, కార్మికులు నీళ్లు తాగేందుకు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఎండల తీవ్రత దృశ్య కార్మికులు మధ్య మధ్యలో నీళ్లు తాగి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్యాలయ అధికారి రఫీ, మద్దిలేటి, కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, శేఖర్, ఏజాజ్ అలీ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

### డివి శ్రీనివాస రావు
### ఐ.పి.ఎస్, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలనీ, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారమని, అలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉందన్నారు. విత్తన వ్యాపార డీలర్లు బాధ్యతగా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు.రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పి.డి యాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆసిఫా బాద్ జిల్లా మహారాష్ట్రకి ముఖ్య సరిహద్దుగా ఉన్నదని, ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సర ఫరా అయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు తనిఖీలు నిర్వహించి, రైతులకు, డీలర్ల కు అవగాహన కల్పించాలన్నారు. సరిహద్దు లలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారిం చాలని ఎస్పీ తెలిపారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలని, సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసులకు ( డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్) లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## సహకార బ్యాంకుల అభివృద్ధి ద్వారా సహకార సేవలు విస్తరణ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** సహకార బ్యాంకుల అభివృద్ధి ద్వారా సహకార సేవలు విస్తరించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు అన్నారు. ప్రభుత్వం అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025ను ప్రకటించినందున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో జిల్లా సహకార ఆడిట్ అధికారి షేక్ మహమూద్, బ్యాంకు చైర్మన్ వినయ్ కుమార్, సి.ఈ.ఓ. కె.వి.ఎస్.ఎన్. మూర్తి, బ్రాంచ్ మేనేజర్ ఎం. బాజీరావు లతో కలిసి బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు మాట్లాడుతూ సహకార బ్యాంకులను అభివృద్ధి చేసేందుకు సహకార సేవలను మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ ఇవ్వడం జరుగుతుందని, కమర్షియల్ బ్యాంకులతో సమానంగా అన్ని రకాల సేవలు, తక్కువ వార్షిక అద్దెకు లాకర్ల సేవలతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి కొరకు బ్యాంకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. త్వరలోనే బ్యాంకు ఆన్ లైన్ సేవలు, గూగుల్ పే, ఫోన్ పే సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, లావాదేవీలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్ము కాశ్మీర్ పహెల్గావులో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని కాగజ్నగర్, కౌటాల మండల కేంద్రాలలో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కొవ్వొత్తులతో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదుల ను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి: సిఐ దేవేందర్ రావు



**చెన్నూర్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణం లోని ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాలు లో నిర్వహించిన రైజింగ్ సన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రాడ్యు యేషన్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి వ్యసనాలకు అలవాటు పడొద్దని, ముఖ్యం గా స్మార్ట్ ఫోన్లు, ఆన్ లైన్ గేమ్స్, సోషల్ మీడియా కు వీలైనంత దూరం గా ఉండాలన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు కూడా అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ సందర్బంగా మోటివేషనల్ స్పీకర్ వివేక్ విద్యార్థులు-తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయం పై అవగాహన కలిపించారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్ ను సిఐ దేవేందర్ రావు పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరోద్దీన్ అందజేశారు.పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టార్ రవి, టీచర్లు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**- జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి**

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**




**కొడంగల్ ,ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం కొడంగల్ మండలం పర్సాపూర్ రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రతిక్ జైన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.

కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని ఆ దిశగా రెవెన్యూ యంత్రాంగం పని చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని తెలిపారు. భూ సమస్యలను మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పరిష్కరించుకునే విధంగా భూభారతిలో మంచి అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు ,అనంతరం కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్మాణాలు చేపడుతున్న నూతన మున్సిపల్ కార్యాలయం, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనాలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని ఇంజనీర్ విభాగం అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై ప్రజల నుండి వినతి పత్రాలను కలెక్టర్ తీసుకున్నారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. తహసిల్దార్ విజయ కుమార్. ఎంపీడీఓ ఉషశ్రీ. మండల వ్యవసాయ అధికారి తులసి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఆర్,ఆర్ ప్యాకేజ్ సొమ్ము రికవరీ: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల నుంచి11లక్షల 94 వేల 180 రూపాయల సోమ్ము రికవరీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని (మంగళం పల్లి గ్రామం )నందు గతంలో సింగరేణి కొరకు జరిగిన భూసేకరణ లో మరణించిన వారి పేరు పై మంజూరైన ఆర్,ఆర్ ప్యాకేజి నిధులు 11 లక్షల 94 వేల 180 రూపాయలను అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి,చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందని,వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సోమ్ము రికవరి వసూలు చేశామని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్,కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ల అనిల్ కుమార్, కల్వల విలీషా,కనుకుంట్ల శ్రీనివాస్, కూర్ర రాజేందర్,మోడీ శ్రీనివాస్ పై మంథని రెవిన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం చేయడంలోనే ఆనందం

**రిటైర్డ్ ఉద్యోగి మల్లేశం రాజేశ్వరి దంపతులు**



**సుల్తానాబాద్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** మానసిక వికలాంగులకు అన్నదానం చేయడంలో నే ఆనందం ఉందని సిం గరేణి రిటైర్డ్ ఉద్యోగి ఎల గందుల మల్లేశం రాజేశ్వరి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఎల గందుల మల్లేశం రాజేశ్వరి దంపతుల పెళ్లిరోజు ని పురస్కరించుకొని స్థానిక మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు అన్న దానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెళ్లిరో జు, జన్మదిన రోజులలో విందులు వినోదాలకు డ బ్బులు వృధా ఖర్చు చేయొద్దని సంకల్పంతో మా నసిక వికలాంగులకు అన్నదానం చేపట్టడం జరి గిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ సంక ల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజకుమార్. బిజెపి నాయకులు కందునూరి కుమా ర్, కొలిపాక రవీందర్,సుంక వేణు,చొప్పరి సుమ న్, శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ మృతులకు నివాళులర్పించిన ముస్లీం పౌరులు




**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్).** కాశ్మీర్లో జరిగిన మారణ హెూమాన్ని సుల్తానాబాద్ ముస్లిం సమాజపు పౌరులు ముక్త కంఠంతో ఖండించారు.బుధవారం రోజు కొవ్వొత్తుల ర్యాలీతో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతుల కు నివాళు లర్పించారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పర్యా టకులను బలిగొన్న తీవ్రవాదులపై కఠిన చర్యలుతీసుకోవా లని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశా రు.అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న వారె వరైనా ఎక్కడి వారైనా ఈ తీవ్ర వాదులను అంతం చేయాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ యువకు లు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం పర్యటన

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**

అనంతగిరి మండలంలో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. గతంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు అయిన టువంటి అభివృద్ధి పనులు పరిశీలనలో భాగంగా మండలంలోని శాంతినగర్ అనంతగిరి, పాత గోల్ తండా, అజ్మీర తండా గ్రామాలలో పర్యటించారు. ఎస్.కె ఖలీల్ ఆధ్వర్యంలో ఈ బృందం పలు రికార్డులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో పనులకు సంబంధించి ఫోటోలు తీసుకుని వివరాలను అడిగి తెలుసుకు న్నారు. కేంద్ర బృందం వెంట సిపిఓ ఆఫీసర్ చైతన్య ఎంపీడీవో రామచంద్రరావుహర్ష పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక లారీ పట్టివేత

**కోదాడ,ఏప్రిల్ 23 (నినాదం న్యూస్,):**

అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని కోదాడ రూరల్ పోలీసులు మంగళవారం పట్టు కున్నారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం విభరితలపడు గ్రామానికి చెందిన షేక్ సుభాని ఆంధ్ర ప్రదేశ్ లోని నందిగామ వాగు నుండి ఏపీ-39-యు ఎన్ -3618 గల లారీలో అక్రమంగ ఇసుకను నందిగామ వాగు లో లోడ్ చేసుకొని కోదాడకు తరలిస్తుండగా రామాపురం క్రాస్ రోడ్డు పట్టుకున్నట్లుగా తెలిపారు. లారీ డ్రైవరు, ఓనర్ షేక్ అన్వర్ పాష లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి

- **మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**
- **అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్ ):** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివి జన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవస రమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సం వత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయ డం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటా యింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవ కాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూ మిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మా ర్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదావీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహ సిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్గా మ్యూటేషన్ జరుగు తుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతు లందరికి 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహ సిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతులకి బహుళ ప్రయోజనాలు

**సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**హుజూర్నగర్ ఏప్రిల్ 23 ( నినాదం న్యూస్):** రైతులకి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూ భారతి చట్టం రూపొదిం చారాని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వి ఆర్ ఎస్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం -2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూ భారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతర మైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు.ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు న్యా యం చేయడం జరుగుతుంది అని అన్నారు.

భూముల సమస్య సులభంగా పరి ష్కారం కోసం మార్పులు చేర్పులు (వికేంద్రీ కరణ ) చేయడం జరుగుతుందన్నారు.

గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికా రులకు ఏమాత్రం అధికారం అవకాశం లే కుండా ఉండేదని తెలిపారు. నూతన చ ట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరి గిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరిం చడం జరుగుతుందని తెలిపారు.భూ సమ స్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరి పాలన అధికారి, మండల సర్వేయర్లను నియ మించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుం దన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు.అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమ యాలలో రైతులు చిన్న చిన్న భూ విష యాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవే శపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్న లకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖిత పూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు.

సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు తహ సీల్దార్ మంగా, ఎంపిడిఓ జగదీష్, డి టి బాలరాజు, పి ఎ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ బాబు నాయక్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ సంఘటనపై మండిపడిన హిందూ సంఘాలు

**మల్లాజిగిరి చౌరస్తాలో టెర్రరిస్టు దిష్టి బొమ్మ దహనం పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు**





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్23,(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ముస్లిం తీవ్రవాదులు హిందువులపై నిర్వహించిన హత్యాకాండపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తమవు తున్నాయి. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఒక భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి నాయ కులతో పాటు బీజేపీ కార్పొరేటర్లు, ఇతర పార్టీల నాయకులు, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమంలో పాకిస్తాన్ ముర్దాబాద్ మోడీజీ ఆగే బడో, హమ్ తుమ్హారే సాత్ హై.. వంటి నినాదాలతో చౌరస్తా మార్మోగింది.

ఉగ్రవాదుల తీరును ఖండిస్తూ టెర్రరిస్టుల దిష్టిబొమ్మను ఉరివేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా పాకిస్తాన్ జెండాను చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ దేశంలోని హిందువులపై జరుగు తున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదుల మూలాలను నిరోధించేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తీవ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి రెండు నిమిషాల మౌనం పాటించారు.

## మే డే ను జయప్రదం చేయండి

**బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**




**నర్సంపేట, ఏప్రిల్ 23(నినాదం):**

మే 1న జరిగే మేడే ను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజుపిలుపునిచ్చారు. నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ లో మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ మార్కెట్ యార్డులో అమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి అమరులైన వారిని స్మరించుకుంటూ భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత స్మృతులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికుద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకొని జరుపుకునే మేడే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాడువాయి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల రవి, హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, మార్కెట్ నాయకులు మూట పెద్ద మనుషులు అన్నం రాజు, కడారి అనిల్, కుమారస్వామి,

## కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు




**జవహర్ నగర్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్ ):** సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అన్యాయం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకురాలు పండల మహేశ్వరి గౌడ్ అన్నారు. బుధవారం నోబుల్ స్కూల్ దగ్గర నుంచి అంబేద్కర్ నగర్ వరకు కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రదాడి పరికిపందల చర్య అని ఈ దాడిలో పలువురు పర్యాటకులు మృతిచెందడం, మరికొందరు గాయపడటం కలిచివేసిందన్నారు. నాగరిక సమాజంలో ఉగ్రవాదానికి ఎట్టి పరిస్థితుల్లోనూ చోటు ఉండకూడదు అన్నారు. పర్యటకులపై కాల్పులు జరపడం అత్యంత సిగ్గుమాలిన, అవమానకరమైన చర్య ఇది ఒక చీకటి రోజు అని పహల్గాంలో జరిగిన దాడి మనల్నితీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూర్పు విభాగం బిజెపి సీనియర్ నాయకులు గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, అనిల్ గుప్తా, శాగాఅనిల్, శ్రీనివాస్, వంశీ, తదితరులు బిజెపి కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జమ్మూకాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా మహల్గాం అమరవీరులకు నివాళు లర్పిస్తూ భారీ ఎత్తున కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు.

## పహాల్గామ ప్రాంతంలో అమరులైన వారికి ఘన నివాళి



**నేరేడుచర్ల ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్మూ కశ్మీర్ లోని పహాల్గామ ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల లో మరణించిన వారికి బుధవారం రాత్రి నేరేడుచర్ల పట్టణం లో మాతరం యూత్ ఆధ్వర్యంలో కోవొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...జమ్మూ కశ్మీర్ లో ని పహాల్గామ ప్రాంతం లో టూరిస్ట్ లను లక్ష్యంగా చేసుకొని జరిపిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఉగ్రదాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు.కార్యక్రమం లో జింకల భాస్కర్,యారవ సురేష్, సరికొప్పుల నాగేశ్వరరావు,కొనతం నాగిరెడ్డి,ధనుంజయ నాయుడు,రాపోలు నవీన్,బట్టు మధు,షేక్ యూసుఫ్, కొత్త లక్ష్మణ్,గుండ్రెడ్డి సైదిరెడ్డి,మొహమ్మద్ అలీ,పల్లెపంగు నాగరాజు,సతీష్,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,తాళ్ల నరేందర్ రెడ్డి,కాలం నాగయ్య,శంకర్ రెడ్డి,ఇంజమూరి శ్రీను,అంబటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టి ఆధ్వర్యంలో నివాళి




**హుజూర్ నగర్ ఏప్రిల్ 23 ( నినాదం న్యూస్ ):** కాశ్మీర్ లోని పహేల్గం లో టూరిస్ట్ లపై జరిగిన ఉగ్రవాదుల జరిపిన కాల్పులలో మరణించిన వారికి జనసేన పార్టి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది...ఈ సందర్భంగా జనసేన పార్టి నాయకులు సైదులు యాదవ్, షేక్ హసన్ మియా లు మాట్లాడుతూ ఉగ్రవాదుల జరిపిన ఈ దాడి హేయమైనదని, త్వరలో మూల్యం చెల్లించక తప్పదని తెలియజేశారు.. ఈ దాడిలో గాయలైన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్దిస్తునామని తెలిపారు.. కార్యక్రమం లో రాజు, గోపి మహేష్, రవి, ఆదిత్య, చారీ, అల్లా వుద్దిన్, ఉదయ్, సాయి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి**



**హుజూర్ నగర్ (గరిడేపల్లి)ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎల్ బి నగర్ గ్రామంలో ఉపాధి హామీ కింద ఆర్ సిబి(రోడ్డు కనెక్టివిటీ) పనిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉపాధి కల్పిస్తూ మన పొలాల బాటలు మనమే బాగు చేసుకునే అవకాశం ఒక ఉపాధి హామీ పథకం వల్లనే సాధ్యమవుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి,ఉపాధ్యక్షుడు సాముల వెంకటరెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ వనజ%ఓ%పంచాయతీ కార్యదర్శి శివ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవం మే డేను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.**

**చేవెళ్ల ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మే డే కార్మిక దినోత్సవం కార్మికులకు పండుగని ఎనిమిది గంటల పని విధానం కోసం కొంతమంది కార్మికులు ప్రాణత్యాగం చేశారని ఆ అమరులను తలుచుకుంటూ దేశవ్యాప్తంగా కార్మికులు మే డే ను జరుపుకుంటున్నారని అన్నారు ప్రపంచ కార్మికులారా ఏకం కండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ ఇచ్చిన నినాదంతో ప్రపంచంలోని కార్మికులందరూ ఏకం కావాలని వారి హక్కులను సాధించుకోవాలని కార్మికులందరికీ పిలుపునిచ్చారు కానీ నేటి పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక జీవోలు తీసుకొస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**- వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోడు చంద్రమౌళి**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగులకు పెన్షన్ పెంచుతామనే ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోడు చంద్రమౌళి మహాజన్ అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, గ్రామ కార్యదర్శి గుగ్గిళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇస్తామని, ఇతరత్రా సంక్షేమ పథకాలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు బానోతు భద్రయ్య నాయక్ ఆధ్యక్షతన వికలాంగుల హక్కుల చైతన్య సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో పెన్షన్ పెంపు డిమాండ్‌ను సాధించుకోవడం కోసం ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు చేయించుకోవడం కోసం జరిగే పోరాటంలో ప్రతి వికలాంగులు ఉద్యమంలో భాగస్వాములై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రయ్య నాయక్, జిల్లా కార్యదర్శి సామ అప్పిరెడ్డి, ఎమ్మార్పీఎస్ గోవిందరావు పేట మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి ఇరుస వడ్ల రజిత, నర్రా శివప్రసాద్ సింగారపు కుష్ణంరాజు, కందుల ప్రేమలతారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి



**నర్సంపేట, ఏప్రిల్ 23(నినాదం):** ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 20&21 & 23 & 24 వ వార్డుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎం.వి.రామారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జాతిపిత బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నాయకత్వంలో జరగబోయే రజతోత్సవ మహాసభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఒక్కటి కూడా నెరవేర్చకుండా దగా చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు,యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే యువరాజు,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య , పుల్లూరి స్వామి గౌడ్ 20 వార్ అధ్యక్షుడు రావుల సతీష్, రాంరెడ్డి 21 వార్డు అధ్యక్షుడు ఐలోని శ్రీనివాస్, తోటకూరి సదానందం 23 వ అధ్యక్షుడు టార్జాన్, మంద ప్రసాద్24 వార్డు అధ్యక్షుడు పెరుమాండ్ల రవి మహిళా నాయకురాలు స్వరూప పట్టణ నాయకులు చుక్క అనిల్,కొల్లూరి లక్ష్మీనారాయణ,కమల్, గండి లక్ష్మయ్య, మల్లారెడ్డి, బెదరకొండ శ్రీనివాస్, బోలే పాషా, రాజేందర్ నాలుగు వార్డుల నుండి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ జరిగిన సంఘటనపై క్యాండిల్ ర్యాలీ



అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)
కాశ్మీర్లో జరిగిన సంఘటనపై తగు చర్యలు తీసుకోవాలని ఉగ్రవాదాన్ని మట్టు పెట్టాలని చని పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించిన కొవ్వొత్తుల భారీ ర్యాలీ నిర్వహించారు .అల్వాల్ మీసేవ వద్ద అల్వాల్ సర్కిల్ పుర ప్రముఖులు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్ తూప్రాన్ లక్ష్మణ్,, కార్తీక్ గౌడ్, మాణిక్ రెడ్డి, మురళి, సురేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి అనిల్, బోగ కృష్ణమూర్తి, బాబీ, అధికారి పెద్ద కార్యకర్తలు అభిమానులు ఎత్తున పాల్గొన్నారు

## పాత్రికేయ కురువృద్ధులు నండూరి



రామ్మోహనరావు (పాతచిత్రం)

తెలుగు పత్రికలతో పరిచయం ఉన్న వారికి నండూరి రామమోహనరావు పేరు సుపరిచితమే. అయన సమాజం పట్ల నిబద్ధత కలిగిన సంపాదకులు. ఆయన ఎంతో మందికి గురుతుల్యులు, మార్గ నిర్దేశకులు. మరెంతో మందిని పాత్రికేయులుగా తీర్చి దిద్దిన గురువులు. పాత్రికేయునిగానే కాక, రచయితగా కూడా ప్రఖ్యాతి గాంచారు. పత్రికారంగంలో అంతటి సంగీత సాహిత్య కళా మర్మాలెరిగిన వ్యక్తి చాలా అరుదు.నండూరి రామమోహనరావు (ఏప్రిల్ 24, 1927– సెప్టెంబర్ 3, 2011) తెలుగు పాత్రికేయరంగ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మేధావి. చాలాకాలం ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదక బాధ్యతలు నిర్వహించారు. "బాల" అనే పత్రికలో, ఆంధ్రపత్రిక లోనూ 1940 వ దశకంలో అయన రచనలు ఎన్నో ప్రచురింప బడ్డాయి. "నరావతారం", "విశ్వరూపం" ఈయన ప్రముఖ రచనలు. సామాన్య జనాలకు సైన్సు విషయాలను పరిచయం చేయడంలో నండూరి కృషి మరవ లేనిది. అయన ఆంధ్రపత్రికలో మార్క్ ట్వేయిన్ నవలలకు తెలుగు అనువాదాలు కూడా చేసారు. దశాబ్దాల క్రితం నండూరి ఆంధ్రవార పత్రికలో పిల్లల కోసం రాబర్ట్ లూయీ స్టీవెన్సన్ కాంచన ద్వీపం, మార్క్ ట్వేన్ టామ్ సాయర్, హకల్ బెరీ ఫిన్, రాజూ పేద, విచిత్రవ్యక్తి అనువాద రచనలు ఆకట్టుకునేవి. అనువాదం కూడా మరో భాష నుంచి అనువాదాన్ని చేసినట్లు కాకుండా తెలుగులో అచ్చు స్వీయ రచనలానే వుండేది. ఆంధ్రపత్రిక ద్వారా ఆయన జర్నలిస్టు జీవితం ప్రారంభించి, 1948 నుంచి 1960 వరకు ఆయన ఆంధ్ర పత్రికలో పనిచేశారు. 1960లో సహ సంపాదకులుగా 'ఆంధ్రజ్యోతి'లో కాలూనారు.1960 నుంచి 1994 దాకాదాదాపు మూడున్నర దశాబ్దలు ఆయన 'ఆంధ్రజ్యో తి'లో రచనా జైత్ర యాత్ర కొన సాగించారు. బాధ్యతలు భుజ స్కందాలపై వేసుకున్నారు. ఆయన 1962, 1978, 1984, 1992 లలో అమెరి కాలో, 1982లో రష్యాలోను పర్యటించారు. ఆరు దశాబ్దాల కాలం గడిచినా, నండూరి నాటి పుస్తకాలకు ఆదరణ తగ్గక పోవడం విశేషం. నండూరి ఖగోళ, భౌతిక శాస్త్రాలను పరిశోధించి 'విశ్వరూపం' అనే పుస్తకం రచించారు. మానవాళి పరిణామ క్రమానికి సంబంధించిన నరావతారం, తత్త్వశాస్త్రాన్ని సులువుగా వివరించే 'విశ్వ దర్శనం' ఆయన కలం నుంచి జాలువారినవే. నండూరి.. సవ్యసాచి పేరుతో రాజకీయ వ్యంగ్య రచనలు, హరివిల్లు పేరుతో బాల గేయాలు, ఉషస్విని పేరిట కవితలు రచించారు. మిత్రలాభం, మిత్ర భేదం (పంచతంత్ర కథలు) పేరిట బాపు వేసిన బొమ్మలకు నండూరి మాటలను అందించారు. ఇంద్రగంటి శ్రీకాంత శర్మతో కలిసి 'మహా సంకల్పం' అనే సంకలనాన్ని వెలువరించారు. నండూరి రాసిన ఐదు పుస్తకాలను న్యూస్టూడెంట్ బుక్ సెంటర్ అధినేత బాబ్జీ ప్రచురించి 2006 మే 9వ తేదీన ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించి, ఆయనను సత్కరించారు. ఆంధ్రపత్రికలో పని చేసే రోజుల్లో కొడవటిగంటి కుటుంబరావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు, తెన్నేటి సూరి, పిలకా గణపతిశాస్త్రి వంటి దిగ్గజాలతో సాహిత్యంపై చర్చించేవారు. అలాగే ఆరుద్ర, శ్రీశ్రీ లతోపాటు 'ఆంధ్రజ్యోతి' పూర్వ సంపాదకుడు రామచం ద్రమూర్తి, తదితలతో నండూరికి సంబంధం, అనుబంధం ఉండేది.

నరావతారం, విశ్వరూపం,
విశ్వదర్శనం – భారతీయ చింతన
విశ్వదర్శనం – పాశ్చాత్య చింతన
అనుపల్లవి (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం)
చిరంజీవులు (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం),
వ్యాసావళి (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం)
అక్షరయాత్ర (సాహిత్య, సాహిత్యేతర వ్యాస సప్తతి), ఉషస్విని (కవితా సంపుటి) చిలక చెప్పిన రహస్యం (పిల్లల నవల), మయూర కన్య (పిల్లల నవల), హరివిల్లు (పిల్లల గేయాలు) వంటి రచనలు చేసారు.

అభినందన (హైదరాబాదు) సంస్థ నుంచి ముట్నూరి కృష్ణారావు అవార్డు (1988), జూలూరి నాగ రాజారావు (హైదరాబాదు) స్మారక అవార్డు (1989), మద్రాసు తెలుగు అకాడెమీ "ఉగాది వెలుగు" అవార్డు (1989), కళాసాగర్ (మద్రాసు) అవార్డు, అభిరుచి (ఒంగోలు) సంస్థ వారి "పాత్రికేయ రత్న" అవార్డు, ."జమీన్ రైతు" వజ్రోత్సవంలో నెల్లూరి వెంకట్రామా నాయుడు స్మారక అవార్డు (1990), ఆలూరి నారాయణరావు స్మారక ట్రస్టు (విజయవాడ) వారి సి.వై.చింతామణి అవార్డు, తెలుగు యూనివర్సిటీ వారి ఆనరరీ డాక్టరేట్ (1991), అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారి "శిరోమణి" అవార్డు (1992), క్రాంతి విద్యా సంస్థల (విజయవాడ) నుంచి ఉత్తమ జర్నలిస్టు అవార్డు (1994), రామకృష్ణ జైదయాళ్ హార్మొనీ అవార్డు (1994), సిద్దార్థ కళా పీఠం (విజయవాడ) వారి విశిష్ట వ్యక్తి అవార్డు (1994), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు ఉత్తమ జర్నలిస్టు అవార్డు (1996), తెలుగు యూనివర్సిటీ వారి తాపీ ధర్మారావు స్మారక అవార్డు (1997), అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి అవార్డు (1998), తదితర అవార్డులు అందుకున్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన అశోకనగరం గ్రామస్తులు

**నర్సంపేట, ఏప్రిల్ 23(నినాదం):**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం నుండి వరంగల్ కు పంచాయతీ శాఖ మంత్రి దన్సరీ సీతక్కమార్గమధ్యలో ఖానాపురం మండలం అశోక నగరం వద్ద బుధవారం గ్రామస్తులు కలువడం జరిగింది.ఈ సందర్భంగాఅశోక్ నగర్ గ్రామంలో రోడ్డుపై నిల్చున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ఈ సందర్భంలో ప్రభుత్వ పథకాలు బాగా అమలు జరుగుతున్నాయా,పంటలు ఎలా



పండాయని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో మీ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా సీతక్క హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్తి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని,సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్, అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ గుండ్ల యాకన్న, మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కదురు సారయ్య,అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుస మునీందర్, బొంపెల్లి అనిల్ జాడి వెంకటేష్,కాదురు సమ్మయ్య, కొత్త మల్లయ్య, బొమ్మ గాని ఉప్పలయ్య, కొత్త ఉప్పలయ్య,ఇరుకు సాగర్ రావు,అలవాల రమేష్, ఎండి సమ్మద్, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా





**చరిత్రలోనే పెద్ద సభ.. రజతోత్సవ సభ..**

**రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన కేటీఆర్**

**ఎల్కతుర్తి / హనుమకొండ/ఏప్రిల్ 23( నినాదం న్యూస్):**తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని, ఎవరికి ఏ కష్టం వచ్చినా కెసిఆర్ వైపు, తెలంగాణ భవన్ వైపు చూస్తారని గులాబీ జెండా తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే మాజీ ముఖ్యమంత్రి, గులాబీ అధినేత కెసిఆర్ హాజరయ్యే టిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నిర్వహించే రజోత్సవ సభ ఆషామాషీ సభ కాదని, చరిత్రలోని అతిపెద్ద సభ అని అభివర్ణించారు. కెసిఆర్ ఎప్పుడు ఉద్యమ సందర్భం వచ్చిన వరంగల్ వైపు చూసేవారని, వరంగల్ నేతల విజ్ఞప్తి మేరకు ఇక్కడే సభ నిర్వహించడం అందరికీ గర్వకారణమని అన్నారు. రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. 1200 ఎకరాల్లో సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని అలాగే మరో వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కరీంనగర్ హైదరాబాద్ వరంగల్ వైపు నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎవరికి ఇబ్బంది కలగని రీతిలో సభ వద్దకే వాహనాలు చేరుకుంటాయని తెలిపారు. సభకు వచ్చేవారు కిలోమీటర్ల కొద్ది నడవాల్సిన అవసరం లేదన్నారు. మండు వేసవి అయినందున 10 లక్షల వాటర్ బాటిల్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. 100 ప్రత్యేక వైద్య బృందాలు, 20 అంబులెన్సులు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ఉంటే సహాయం అందిస్తారని, విద్యుత్ సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున 2 జనరేటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ జరగకుండా, సభలో ఇలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా 2000 మంది వాలంటీలను నియమిస్తున్నామని తెలిపారు. 12796 గ్రామ పంచాయతీల నుండి, అలాగే అన్ని మునిసిపల్ డివిజన్లో నుండి చలో వరంగల్ అంటూ కార్యకర్తలు కదంతో కాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ ఇచ్చే సందేశం వినేందుకు ఉత్సాహంగా ప్రజలు ఉన్నారని, ఆయన ఇచ్చే సందేశాన్ని గ్రామ గ్రామానికి చేరవేయాలని అన్నారు. ఇది కాంగ్రెస్ వ్యతిరేక సభ కాదని, తమ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకుంటున్న వార్షికోత్సవమని, ఇది ఉత్కృష్ట సందర్భమని, అధికార యంత్రాంగం ఇప్పటివరకు సహకరించుకుంటూ వస్తుందని, ఇకముందు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట వంటి సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లను కట్టుకొని సభకు రావడం చూస్తుంటే.. ప్రజల్లో రైతాంగన్లో ఎలాంటి ఉత్సాహం ఉందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సభకు తరలి వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల ఉద్యమాన్ని నడిపిందని, పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, ప్రస్తుతం ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తుందని కేటీఆర్ అన్నారు. ఎన్నో ఉద్యమ సంస్థలు రాష్ట్రంలో దేశంలో పుట్టిన అవి కాలగర్భాన్లో కలిసిపోయాయని, కానీ 25 ఏళ్లు సమర్థవంతంగా కేవలం టిఆర్ఎస్ టిడిపి మాత్రమే ఉన్నాయని తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ హిమాలయాలకు తీసుకువెళ్లా రని ప్రశంసించారు. తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ భవన్ వైపు చూస్తారని, లెగిచర్ల బాధితులైన హైడ్రా బాధితు లైన మూసి బాధితులైన హెచ్ సి యు విద్యార్థులైనా ఎవరికైనా గులాబీ జెండా ఉందని ధైర్యం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎక్కడికక్కడ జన సమీకరణ కోసం పెద్ద ఎత్తున కష్టపడుతున్నారని తెలిపారు. పూర్వ వరంగల్ జిల్లా నేతలు బహిరంగ సభ ఏర్పాట్ల కోసం గత 15 రోజులుగా శ్రమిస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వి సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, తాటిపల్లి రాజయ్య, ధర్మ రెడ్డి, నాగూర్ల వెంకన్న, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్రావు, వద్దిరాజు రవిచంద్ర, వాసుదేవ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, స్థానిక నాయకులు తంగెడ మహేందర్, తంగడ నగేష్, శ్రీపతి రవీందర్, చిట్టి గౌడ్, గొల్లె మహేందర్, ఎల్తూరి స్వామి, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి...



**మహాముత్తారం, ఏప్రిల్ 23(నినాదంన్యూస్):** మండల విద్యాధికారిగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో పాశం సంజీవరెడ్డి సేవలు ఎనలేనివని అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ మండల రవీందర్ రెడ్డి అన్నారు. మహాముత్తారం మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజీ వరెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి సేవలు అమూల్యమని, విద్యార్థులను తన పిల్లలుగా భావించి వారి భవిష్యత్తు కోసం అనేక రకాల కార్యక్రమాలు చేసి మండలంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సంజీవరెడ్డి ఉద్యోగ విరమణ పొందడం చాలా బాధాకరమన్నారు. అయితే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తప్పనిసరిగా ఉద్యోగ విరమణ ఉంటుందని దానిని వారు ఆస్వాదించి భావి జీవిత సకల సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, సామాజిక రంగంలో ముందు ఉండి సామాజిక సేవలతో తన శేష జీవితం గడిపి ఆదర్శ ప్రాయంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఇమామ్ బాబా, పాఠశాల ఉపాధ్యాయ బృందం కుసుమ కృష్ణమోహన్, గీతారాణి, కామిడి సతీష్ రెడ్డి, సదానందం, రాజేంద్రప్రసాద్, మహాముత్తారం మండల పిఆర్టియు అధ్యక్షులు రవి నాయక్, సక్రాం నాయక్, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి. సదయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జీవ కారుణ్యానికి విఘాతాలు ప్రయోగశాలల్లో జంతువులు !

**(24 ఏప్రిల్ "ప్రపంచ ప్రయోగశాల జంతువుల దినం" సందర్భంగా)**

రాజ్యాంగాలు మానవాళికి స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాయి. తన మనుగడ కోసం ఏ పనికైనా సిద్ధం అంటున్నాడు నవ్య నరుడు. మనిషికి మనిషే శత్రువుగా మారాడు. పశుత్వం నిండిన మనిషి జంతువుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నాడు. తన స్వార్థం కోసం ఎంత దూరమైనా వెళ్లగలడు. ప్రపంచవ్యాప్తంగా పలు పరిశోధనలు లేదా అధ్యయనాల పేరుతో మిలియన్ల అమాయక జంతువుల ఉసురుపోసుకుంటూ, ప్రయోగాల మిషతో చంపడం అనాదిగా కొనసాగుతున్నది. ఈ విధం అమాయక మౌనజీవులను ప్రయోగశాలల్లో వినియోగిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఏట 24 ఏప్రిల్ రోజున "ప్రపంచ ప్రయోగశాల జంతువుల దినం" లేదా "వరల్డ్ డే ఫర్ లాబొరేటరీ ఆనిమల్స్" అనబడే కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

మనం నిత్యం వాడుతున్న ఔషధాలు, క్రిమిసంహారకాలు, ఏవియేషన్, యుద్ధ క్షేత్రాలు, కాస్మొటిక్స్, బాత్‌రూం క్లీనర్స్ ఆవిష్కరణల సందర్భాల్లో పరిశ్రమలు/ప్రయోగశాలలు అనేక రకాలైన పరీక్షలు, ప్రయోగాలు చేస్తారు. ఈ సందర్భంగా మిలియన్ల కొద్ది మూగ జీవులపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి మిలియన్ల కొద్ది జంతువుల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. జంతువులపై ప్రయోగాలు పూర్తి అయిన తర్వాతనే ఆ ఔషధాలను మానవ వాడకానికి అనుమతిస్తారు. నేటికీ అనేక ప్రయోగశాలల్లో ఎలుకలు, కుందేళ్లు, పిల్లలు, కుక్కలు లాంటి అమాయక జీవులు బోనుల్లో మగ్గుతూనే ఉన్నాయి. కప్పలు, బొద్దింకలు, వానపాములు, పలు జంతువులను డిసెక్షన్ చేసి వాటి లోపలి అవయవ భాగాలను అధ్యయనం చేయడం గత తరం జంతుశాస్త్ర విద్యార్థులకు తెలిసిన అనుభవమే.

ప్రపంచ ప్రయోగశాల జంతువుల దినం వేదికగా అవగాహన కల్పించడం, జంతువులపై ప్రయోగాలకు బదులుగా సరైన ప్రత్యామ్నాయాలు వెతకడం, జీవ కారుణ్య భావనలను విస్తరించడం, మానవీయ కోణంలో ఆలోచనలు చేయడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. ఇలాంటి జీవ హింసకు బదులుగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జంతువులు లేకుండానే ప్రయోగాలను పూర్తి చేద్దాం, మానవత్వాన్ని కాపాడుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## రామాలయ అభివృద్ధి పనులకు భూమిపూజ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో రూ.10 లక్షలతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని అన్నారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి ఇటుక బట్టిలకు తరలింపు

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**
**- రైతాంగానికి తీరని నష్టం**
**- జిల్లాలో వందల సంఖ్యలో బట్టీలు**
**- రూ.కోట్లలో నడుస్తున్న వ్యాపారం**
**- పర్మిషన్ లా పేరుతో నయాదందా**





కలప బుగ్గిపాలు



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 23(నినాదం న్యూస్)** మహబూబాబాద్ జిల్లాలో ఇటుక బట్టీల దందా జోరుగా సాగుతోంది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మోదులకుంట, మల్లయ్య కుంట నుండి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుండడంతో మరిపెడ ఇరిగేషన్ శాఖ డీఈ కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా 120 స్క్వేర్ మీటర్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు...కానీ ఇటుక బట్టి వ్యాపారులు తమ ఇష్టానుసారంగా నిర్మానుష్య ప్రదేశాలలో ఓ ఐదు సంవత్సరాలకు సరిపోను మట్టిని నిలువ చేసుకుంటున్నారు...అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండానే వందల సంఖ్యలో బట్టీలను నడుపుతున్నారు.పొలాలకు తరలించాల్సిన చెరువు మట్టితో ఇటుకలు తయారు చేస్తూ అప్పనంగా రూ.కోట్లు గడిస్తున్నారు.మరోవైపు రూ.లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.ఇప్పటికైనా స్పందిస్తే ఇటు ప్రభుత్వానికి,అటు గ్రామపంచాయతీలకు, మునిసిపాలిటీకి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.ఇటుకలు తయారు చేసి అమ్మడం ఒక వ్యాపారం.అది నిర్వహిం చాలంటే రెవెన్యూ,మైనింగ్ అధికారులతో సంబంధిత గ్రామ పంచాయతీల, మునిసి పాలిటీల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.అంతేగాకుండా కాలుష్య నియంత్రణ అధికారుల అనుమతి ఉండాలి. ప్రభుత్వానికి కొంత పన్ను కట్టాల్సి ఉంటుంది.కాని జిల్లాలో వ్యాపారులు అవేమీ పట్టించుకోవడంలేదు.ఎక్కడబడితే అక్కడ ఇష్టారాజ్యంగా ఇటుకబట్టీలు పెడుతున్నారు. ఇటుకల తయారీకి అనువైన భూమి,సరిపడా నీరు, విద్యుత్ సౌకర్యం ఉంటే చాలు ఎలాంటి అనుమతులు లేకపోయినా దందా కొనసాగిస్తున్నారు. అన్నదాతల అమాయక`త్వాన్ని ఆసరాగా చేసుకొని పంట భూములను బొందల గడ్డలుగా మార్చేస్తున్నారు.అంతే కాకుండా పంట భూముల్లో పోసుకునే చెరువు మట్టిని ఇటుకల తయారీకి వాడుతున్నారు .ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వం ఒక వైపు హరితహారంలో భాగంగా రూ. కోట్లు ఖర్చు చేసి మొక్కలు పెంచుతుంటే మరోవైపు ఇటుక వ్యాపారులు భారీ వృ క్షాలను నరికేస్తున్నారు.కొంత మంది వ్యాపా రులు ఫారెస్ట్ అధికారుల అండదండలను చూసుకొని భారీ వృక్షాలను నరికేస్తూ ఆ కట్టెలను ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు..ఇటుకల తయారీకి అను వైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వా నికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగ్గొడుతున్నారు.

**మైనింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంలి**

ఇటుక బట్టీలకు మట్టి తవ్వాలంటే మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది.కానీ వ్యాపారులు సంబంధిత అధికారులతో కొంత మేరకు పర్మిషన్ తీసుకుని గుట్టు చప్పుడుకాకుండా తమ పని పూర్తి చేసుకుంటున్నారు.జిల్లాలో దాదాపుగా వందల సంఖ్యలో ఇటుకబట్టీలు నడుస్తున్నాయి. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.ఇదంతా అధికారుల కళ్లముందే కనిపిస్తున్నా చూసి చూడనట్టు వ్యవహరించడం వ్యాపారులకు కలిసి వస్తోంది. ఇకనైనా నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తే ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం సమకూరనుంది.

**అధికారులకు భయపడేదే లేదు**

చెరువు మట్టిని పట్టపగలే ఇటుక బట్టీలకు తరలిస్తూ ట్రాక్టర్,జెసిబి యజమానులు అధికారులకు భయపడేదే లేదన్నారు...లక్షల్లో ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన యంత్రాలను ఇంట్లో పెట్టుకుని ఉంటే నెలసరి ఇన్స్టాల్మెంట్లు ఎట్లా కడతామని ప్రశ్నిస్తున్నారు.? రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తుంటే లేని తప్పు,చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తే తప్పేంటని వాదిస్తున్నారు.! అధికారులకు కలిసిన తర్వాతనే పట్టపగలే చెరువు నుండి మట్టిని ఇటుక బట్టిలకు తరలిస్తున్నామని ఇటుక వ్యాపారులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు..మరిపెడలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై జిల్లా స్థాయి అధికారులు ఎలా స్పందించారో వేచి చూడాల్సిందే?

## పెరుగు తిన్న వెంటనే
# నీళ్లు తాగితే.?



పెరుగు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వేసవిలో పెరుగు తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఎండాకాలంలో పెరుగును సూపర్ ఫుడ్స్ చెబుతారు. పెరుగులో కాల్షియం, లాక్టిక్ ఆమ్లం, విటమిన్ బి12 వంటి అనేక పోషకాలు ఉన్నాయి. అయితే పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా? పెరుగు తిన్న వెంటనే నీరు తాగడం హానికరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపు ఆమ్లాన్ని పలుచన చేస్తుందని అంటున్నారు. పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే కడుపు నొప్పి, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే ప్రోబయోటిక్ లక్షణాలు తగ్గిపోతాయి. దీంతో పెరుగు వల్ల కలిగే ప్రయోజనాలు తగ్గిపోతాయని చెబుతున్నారు. అందుకే ఆహారం తినే సమయంలో పెరుగు తినండి,



వెంటనే నీళ్లు తాగకండి అని చెబుతున్నారు.. అంతేకాదు.. పెరుగు తిన్న వెంటనే పండ్లు, చేపలు, గుడ్లు, వేయించిన ఆహారాలు, ఊరగాయలు, టీ, కాఫీ, ఉల్లిపాయలు తినకూడదని చెబుతున్నారు. పెరుగు తిన్న తర్వాత కనీసం అరగంట సేపు నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. పెరుగును సాయంత్రం, రాత్రి సమయంలో తినకూడదు. తింటే జలుబు, దగ్గు సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

పెరుగులో విటమిన్ సి ఉంటుంది. కాబట్టి వేసవిలో ప్రతిరోజు ఒక కప్పు పెరుగు తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు విటమిన్ సి కి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. పెరుగుని తినడం వల్ల సీజనల్ వ్యాధులను నివారించవచ్చు. రోగనిరోధక శక్తి కోసం రోజూ కాల్షియం అధికంగా ఉండే పెరుగు తినడం ద్వారా మీ ఎముకలను బలోపేతం చేసుకోవచ్చు. ఎముకలు బలహీనపడ కుండా నిరోధించడంలో పెరుగు సహాయపడుతుంది. ఎముకలు బలంగా ఉంటాయి.

## పెరుగు తింటే..!



సాధారణంగా చాలా మంది మధ్యాహ్నం టైమ్‌లో హెవీగానే తింటరు. కూరలు ఎక్కువగా కలుపుకుంటారు. దీని వల్ల కడుపు బరువుగా ఉంటుంది. కొన్నిసార్లు ఇది జీర్ణమవ్వడానికి టైమ్ పడుతుంది. అయితే, అలాంటప్పుడు పెరుగుతు తీసుకుంటే ఇందులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకి హెల్ప్ అవుతాయి.

అధిక బరువు..
పెరుగు తినడం వల్ల మన ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని సరిగ్గా తీసుకుంటే ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ తగ్గుతుంది. దీంతో బరువు, ఊబకాయం తగ్గుతుంది. ఇందులోని ప్రత్యేక గుణాలు సూక్ష్మక్రిముల నుండి మనల్ని కాపాడే ఇమ్యూనిటీని పెంచుతాయి. యోని ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి.

ఇలా తినొద్దు..
అదే విధంగా, చాలా మంది పెరుగు, పండ్లతో కలిపి తీసుకుంటారు. ఇలా సిట్రస్ ఫ్రూట్స్‌తో కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ పెరుగుతుంది. పెరుగుని ఆకుకూరలతో కూడా కలిపి తినొద్దు. దీని వల్ల పోషకాలను బాడీ గ్రహించలేదు. .

## ఈ నీరు అమృతం కన్నా
# పవర్‌ఫుల్..



### రోజూ ఓ గ్లాస్ తాగితే ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..



బార్లీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీని గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ ఆరోగ్యానికి చాలామంచిది.. ఇది శరీరానికి ఎన్నో పోషకాలు అందించడంతోపాటు.. చల్లగా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో బార్లీ నీరు రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. శరీరాన్ని చల్లగా ఉంచడంతోపాటు.. నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఈ బార్లీ పానీయం డైలీ ఉదయం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి.

**బార్లీ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు**

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బార్లీ నీరు ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉంటుంది. గ్యాస్, గుండెల్లో మంటతో బాధపడేవారు క్రమం తప్పకుండా ఈ బార్లీ నీటిని తాగవచ్చు. ఇందులో ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

**డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది:**



వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బార్లీ నీటిని తాగడం ద్వారా మీరు ఈ సమస్యను నివారించవచ్చు. అంతేకాకుండా, ఈ డీటాక్స్ పానీయం వేడి వాతావరణంలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.

**మూత్రపిండాలు క్లీన్ అవుతాయి:**

బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి. ఇది మూత్రపిండాలలో ఏదైనా హానికంమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బార్లీలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి.

**బరువు తగ్గుతుంది**

బరువు తగ్గడానికి ఉదయం మధ్యాహ్నం జిమ్‌కు వెళ్లేవారు ఇప్పుడు బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను గ్రహిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**రక్తపోటు అదుపులో ఉంటుంది:**



మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నప్పటికీ బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దానితో పాటు, మీరు తీసుకునే ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి. దీనివల్ల మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. డయాబెటిస్ లో మేలు చేస్తుంది: బార్లీలో ఫైబర్ ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంటే డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తీసుకోవచ్చు.. అంతేకాకుండా, బార్లీ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

### బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి..




భారతదేశంలో బార్లీ ట్రెండ్ కొత్తది కాదు. కానీ ఈ ధాన్యాన్ని ఉపయోగించి డీటాక్స్ నీటిని తయారు చేసే పద్ధతి కొంచెం ఆధునికమైనది. కానీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా బార్లీ గింజలు లేదా పొడి వేసి రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, ఆ నీటిని మరిగించి, ఆ తర్వాత తాగాలి.

## అందాన్ని పెంచే
# పువ్వులు

కొన్ని ప్రత్యేకమైన పూలు మన ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ పూలను స్మూతీల్లో, టీల్లో లేదా వంటల్లో జోడించటం ద్వారా మీరు ఆరోగ్యంతో పాటు చర్మాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చు. ప్రతి పువ్వు అందాన్ని పెంచడానికి ప్రత్యేకమైన గుణాలను కలిగి ఉంటుంది. వాటిలో కొన్ని ముఖ్యమైన పూల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



గులాబీ



గులాబీ పువ్వులు చర్మానికి హైడ్రేషన్‌ని అందిస్తాయి. వీటి సహజ లక్షణాలు చర్మాన్ని తడిగా ఉంచి అందాన్ని రెట్టింపు చేస్తాయి. గులాబీ పువ్వులతో బాదం పాల స్మూతీ తయారు చేసి తాగడం ద్వారా చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. అలాగే గులాబీ పూలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందిస్తాయి.

లావెండర్



లావెండర్ పూలు చర్మానికి శాంతియుత ప్రభావాన్ని చూపుతాయి. ఇవి చర్మం పై ఉన్న వాపులను తగ్గిస్తాయి. అలాగే చర్మానికి మృదువైన శుభ్రతను కూడా అందిస్తాయి. ఈ పూలను స్మూతీల్లో కలిపి ఉపయోగించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడతాయి.

క్యాలెండులా (బంతిపూలు)



క్యాలెండులా పువ్వులు నారింజ రంగులో ఉంటాయి. వీటిలో య ాంటీ ఆక్సిడెంట్లు అధి కంగా ఉంటాయి. ఇవి గాయాలను త్వరగా మాన్పించడంలో, చర్మంపై ఉండే మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాలెం డులా పువ్వులు చర్మం మెరుగుపడటానికి సహాయపడుతాయి.

చామంతి
చామంతి పువ్వులు కూడా అందాన్ని పెంచే పూలలో ఒకటి. వీటితో తయారైన స్మూతీలు చర్మానికి చాలా మంచివి. ఈ పువ్వులు ముఖంపై ఉన్న వాపును తగ్గించి ముఖం మీద ప్రకాశం పెంచుతాయి. చామంతి పువ్వులలో ఉండే పోషకాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

నాస్టూర్టియం



నాస్టూర్టియం పువ్వులు స్మూతీల్లో జోడించ డానికి మంచి పువ్వులు. వీటిలో విటమిన్ సీ , ఐరన్ అధికంగా ఉంటాయి. ఈ పువ్వులు చర్మాన్ని మరింత మెరుగు పరచడానికి సహాయపడతాయి. వీటిని తినడం వల్ల చర్మం మరింత కాంతివంతంగా ఆరోగ్యంగా మారుతుంది.

శంఖు పువ్వులు
శంఖు పువ్వులు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. వీటితో బ్లూ టీ తయారు చేసి తాగితే చర్మ ఆరోగ్యం మెరుగవడంతో పాటు శరీరానికి కూడా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. శంఖు పువ్వుల సహాయంతో చర్మం శక్తివంతంగా, మెరుగైన టోన్ లో కనిపిస్తుంది.
ఈ పూలతో ఇలా మీరు మీ చర్మాన్ని అందంగా మార్చుకోవచ్చు. ప్రతి పువ్వు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.



**మందారం**

మందారం పూలలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయ డంలో సహాయపడుతుంది. మందారం పూల ను టీలో వేసి తాగడం వల్ల ముఖం మెరు గుపడుతుంది. ఇవి చర్మంపై శుభ్రమైన, ప్రకాశవంతమైన టోన్‌ని ఇచ్చేందుకు సహాయపడుతాయి.

# భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..



### దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి

దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.

మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం



పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.

చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. “వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు” అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఏడో రోజూ లాభాల్లో.. 80 వేల మార్క్ దాటిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### ఏఐ ఆధారిత ఉద్యోగాలకు గిరాకీ

**ముంబయి:** దేశీయ ఉద్యోగ విపణిలోకృత్రిమ మేధ (ఏఐ)కు ప్రాధాన్యం పెరుగుతోందని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక వెల్ల డించింది. ఏఐసంబంధిత ఉద్యో గాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)ను ఎంపిక చేసుకునేం దుకు ఉద్యోగసంస్థలు ముందు కొస్తున్నాయని పేర్కొంది. 2025 జనవరి–జూన్‌లో 74 శాతానికి పైగా కంపెనీలు ఫ్రెషర్స్ ను నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని ‘కెరీర్ అవుట్‌లుక్’ నివేదికలో టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపింది. దేశ వ్యాప్తంగా 649 యజమాన్య సంస్థలను సర్వే చేసి ఈ నివేదికను రూపొందించినట్లు వివరించింది.

**పట్టా కాదు.. నైపుణ్యమే కీలకం**

కంపెనీల నిర్వాహకులు డిగ్రీ పట్టాల ఆధారంగా నియామకాలు చేయదలచుకోవడం లేదు. డేటా విజువలైజేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యాలున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ‘ఫ్రెషర్లు అధిక ప్రభావవంత ఉద్యోగాల్లోకి అడుగుపెట్టడానికి, పరిశ్రమల్లో ఆవిష్కరణలకు కీలక చోదకులుగా మారడానికి ఈ మార్పు అద్భుతంగా ఉపయోగ పడుతుంద’ని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ హెడ్ ఆఫ్ ఎంప్లాయిబిలిటీ బిజినెస్ అండ్ సీఓఓ జైదీప్ కేవాల్‌రమణి వెల్లడించారు. ఇ–కామర్స్, టెక్నాలజీ అంకురాల నిర్వాహకుల్లో 70% మంది కూడా తాజా ఉత్తీర్ణులను నియమించుకోవాలని యోచిస్తున్నారు. తయారీ రంగంలో 66%, ఇంజినీరింగ్–మౌలిక సదుపాయాల రంగంలో 62% మంది నిర్వాహకులూ ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని చూస్తున్నారని నివేదిక వెల్లడించింది .బెంగళూరు, ముంబయి, చెన్నై వంటి నగరాలు కీలక ఉపాధి కేంద్రాలుగా ఉన్నాయి. ఈ నగరాల్లో నియామక అవకాశాలు వరుసగా 78%, 65%, 57 శాతంగా ఉన్నాయి. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, పర్ఫార్మెన్స్ మార్కెటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ రిస్క్ అనాలిసిస్‌ను అర్థం చేసుకునే ప్రతిభను కంపెనీలు కోరుకుంటున్నాయి. అవసరమైన టెక్నాలజీ టూల్స్‌లో ప్రొడక్టివిటీ అండ్ కొలాబరేషన్ టూల్స్ (83%), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ (73%), డేటా విజువలైజేషన్ టూల్స్ (64%)కు యజమానులు ప్రాధాన్యం ఇస్తున్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె%ా% ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు. రజతోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ముందుగా కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వములో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి. కనుమరుగు అయ్యాయి. కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం. తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ గారి నాయకత్వంలో తెలుగుదేశం , మరోటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్ర భాదితులు, యూనివర్సిటీ విద్యార్థుల గొంతుతో, లాగచెర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 30 నుండి 40 వేల వాహనాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పకడ్బందీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సులను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పడి చేస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఇప్పుడు సూర్యాపేట నుండి ఎడ్ల బండ్లు ఇక్కడికి బయలుదేరాయని అక్కడ రైతన్నలు జిల్లా కేంద్రం నుండి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని ఈరోజు సాయంత్రం వరకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ కేసీఆర్ పై ప్రేమతో ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ఎవరు కూడా వాహనాల రాకపోకల్లో చాలా జాగ్రత్తగా రావాలని ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని కోరారు. .కేసీఆర్ బహుశా నాలుగున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలో ఎగురవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కెసిఆర్ ఏం మాట్లాడతారు చూడడం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు .రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరించింది సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎత్తి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మదుసూద నా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్ల రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

# భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరం

- **ఎమ్మెల్సీ దండే విఠల్**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నూతన రెవెన్యూ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ తోపాటు జిల్లా కలెక్టర్ వెంకటేష్ తోత్రే, జాయింట్ కలెక్టర్ డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాటాడారు. నూతన చట్టంతో ధరణి లో అన్యా యంగా నష్ట పోయిన రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర



ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, భూమి హక్కులు రైతులకే ఉండాలని స్పష్టం చేశారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ధరణి సమస్యలు భూ భారతితో తొలగిపోతాయన్నారు. గతంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. 2017 డిసెంబరులో భూ రికార్డుల ప్రక్షాళన చేసిన ధరణి రైతులకు శాపంగా మారి, రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. అనంతరం పేద లబ్ధిదారుడు పెద్దల శంకర్, సుగుణ దంపతుల ఇంటిలో సన్న బియ్యం తో భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కినా ఎస్ఆర్ఎస్పీ అధికారులు





**సుల్తానాబాద్, ఎప్రిల్ 23(నినాదం న్యూస్):** లంచం తీసుకుంటూ ఎస్సా ర్ఎస్పీకి చెందిన ఇద్ద రు అధికారులు ఏసిబి వలలో చిక్కారు. బుధవా రం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కా ర్యాలయంలో ఏసిబి డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 20 వేల రూపాయ లు లంచం తీసుకుంటుండగా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ డివిజన్ 6 సూపరిటెండెంట్ శ్రీధర్ , సీని యర్ అసిస్టెంట్ సురేష్ లు పట్టుబడ్డారు. అదే కా ర్యాలయంలో పని చేస్తున్న ఇజాజ్ అనే ఉద్యోగి సిక్ లీవ్ పెట్టగా అది ధ్రువీకరించేందుకు గాను 20 వేల రూపా యలు లంచం అడగ్గా బాధితుడు ఏ సిబి అధికారులను ఆశ్రయించాడు, ఆరు నెలల నుండి రికార్డు అసిస్టెంట్ ఉద్యోగికి మూడు నెలల మెడికల్ రియంబర్స్మెంట్ జీతం ఇవ్వకుండా ఇ బ్బందులకు గురి చేస్తు న్నారని మనోవేదనకు గురై ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు ఇజాజ్ తె లిపారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులు దా డులు నిర్వహించి ఇద్దరు అధికారులను అదు పు లోకి తీసుకున్నట్లు ఏసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపా రు. ఈ దాడుల్లో డిఎస్పీ వెంట సిఐలు కృష్ణ , చందర్ తదితరులు ఉన్నారు.

## శ్రీరాంపూర్ ఓసీలో చోరీకి దొంగల యత్నం

**- అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో చోరీకి దొంగలు యత్నించారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తం కావడంతో దొంగలు పరారయ్యారు. మంగళవారం సాయంత్రం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ద్వారం ముందు దొంగలు ఇనుప సామాగ్రిని ఆటోలో పెడుతు న్నారు. ఈ సమయంలోనే బొలెరో వాహనంలో రౌండింగ్ నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వారిని గమనించారు.ఎలాగైనా చోరీకి పాల్పడుతున్న దొంగలను పట్టుకోవాలని ప్రయత్నించారు. ఓసి రైల్వే ట్రాక్ వెనక నుండి నడుచుకుంటూ వెళ్ళగా గమనించిన దొంగలు ఇనుప సామాగ్రిని,ఆటోను అక్కడే వదిలి పరారయ్యారు. దీంతో పట్టుకున్న ఇనుప సామాగ్రిని, ఆటోను ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు. అప్రమత్తం వ్యవహరించి సెక్యూరిటీ సిబ్బందినీ పలువురు అభినందించారు.

## చెన్నూరులో డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించిన ఏసీపీ

**చెన్నూరు, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చెన్నూరు పట్టణంలో బుధవారం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధం ఉండడంతో బహిరంగంగా మద్యం సేవించరాదని సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ రోజు డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా. పరిణమిదని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని జైపూర్ ఏసిపి తెలిపారు. పట్టణంలో తిరుగుతున్న ద్విచక్ర వాహనాలు త్రిబుల్ రైడింగ్ వాహనాలను ఆపి జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో జైపూర్



ఏసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ సుబ్బారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ వేణు**



**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణం ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుభ్రపర్చి ఆరబెట్టిన, 17శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలని సూచించారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో మెలిగి వరి ధాన్యం కొనుగోళ్ల ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఆయన వెంట ఏడిఎ అంజని, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి.నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం లోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతనంగా చేసిన భూ భారతి 2025 చట్టం అమలు చేసినందుకు మండల రైతాంగంతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ తో కలిసి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో హిందువులపై దాడికి నిరసనగా బీజేపీ రాస్తారోకో

- **ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**

**పెద్దపల్లి, ఏప్రిల్ 23(నినాదం) :** జమ్ముకాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లాలో కేవలం హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తా రొఖో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. హిందువులను చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్



పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌటాల ఎస్సైగా జి.విజయ్, కెరమెరి ఎస్సైగా ఎన్.మధుకర్





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, కెరమెరి పోలీస్ స్టేషన్ల లో పనిచేస్తున్న ఎస్సైలు బదిలీ అ య్యారు. గతంలో కెరమెరిలో పనిచేసిన ఎస్సై గుంపుల విజయ్ కౌటాలకు బదిలీ కాగా, కౌటాలలో ఇంతకాలం పనిచేసిన ఎన్. మధు కర్ కెరమెరికి బదిలీ అయ్యారు. వీరిద్దరూ బుధ వారం ఆయా పోలీస్ స్టేషన్ల లో బాధ్య తలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభ ద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల లో పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐలకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయే

- **అంబేద్కర్‌కు నిజమైన వారసుడు నరేంద్రమోదీ**
- **భారతరత్న ఇవ్వాలని సిఫారసు చేసింది బీజేపీయే**
- **దళితమోర్చ రాష్ట్రాధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల**

**పెద్దపల్లి, ఏప్రిల్23 (నినాదం):** అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయేనని,అంబేద్కర్ కు నిజమైన వారసుడు నరేంద్ర మోడీ యేనని,ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి,ఆయనను అనేక అవమానాలకు గురిచేసిన విదేశీ బానిసత్వాన్ని పునికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరెత్తే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.రాజ్యాంగ అవగాహన సదస్సులో భాగంగా రంగంపల్లిలోని సాయిగార్డెనులో అంబేద్కర్ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ పల్లె సదానందం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక పార్టీగా బిజెపి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటేలా పార్లమెంటులో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం,పంచ్ తీర్థ్ పేరుతో పర్యాటక స్థలాలను నిర్మించడం, స్మృతివనాలను నెలకొల్పడం వంటి అద్భుతమైన పనులు ప్రధాని నరేంద్రమోదీ చేతిలో రూపుదిద్దుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజ్యంగానికి తూట్లు పొడిచి,సొంత అజెండాను అమలు చేసి,రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని తెలిపారు.ప్రస్తుతం అదే పార్టీకి చెందిన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నోటు పుస్తకాన్ని చూపిస్తూ ఆందోళన చేపట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తమ ఇంటి పనిమనిషిని అంబేద్కరుపై పోటీకి దించి ఓడించిన నీచపు ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని మండిపడ్డారు. అంబేద్కరుకు భారతరత్న



ఇవ్వాలని లోకసభలో సిఫారసు చేసిన బిజెపిపై విషంచిమ్మడం కాంగ్రెసుకు అలవాటయ్యిందని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాలులో రాజ్యాంగంపై దాడి జరుగుతోంటే,దళితులు, గిరిజనుల మానప్రాణాలను జిహాదీ ముస్లీములు దోచుకుంటుంటే పల్లెత్తు మాట మాట్లాడని రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడతం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల,అంబేద్కరు పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడుతోందని,త్వరలోనే ఆ పార్టీకి సమాధి కట్టడం ఖాయమని ఇరువురు విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,కంకణాల జ్యోతిబసు, మచ్చ విశ్వాస్,మిట్టపల్లి సతీష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,ఎమ్మార్పిఎస్ నాయకులు సిరిసిల్ల శంకర్,అరికెల లక్ష్మణ్,పర్శ సమ్మయ,వెల్లంపల్లి శ్రీనివాస్,జంగ చక్రధరరెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్,రమేష్,నారాయణస్వామి, కరుణాకర్,ఓదేలు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మం థని మండలం, చిన్న ఓదెల గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ శిభిరాన్ని మున్నూరు కాపు సంఘం ఎడ్ల పద్మ బాపు ప్రారం భించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడి కవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కె టింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన చెన్నూరు విద్యార్థిని : రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు



**చెన్నూరు ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ ప్రథమ సంవ త్సరం ఫలితాల్లో చెన్నూరు కు చెందిన విద్యార్థిని సత్తా చాటింది. చెన్నూరు పట్టణానికి చెందిన సుధాకర్ గౌడ్ కుమార్తె సంజన ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కు లకు 467 మార్కులు ...సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే విజయ రహస్యమని ఆమె పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆమెను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రభంజనం




**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** మంగళవారం విడుద లైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయఫలితాల్లోవివిధ కళాశాలలో చదువుతు న్న ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో లయన్స్ క్లబ్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంయుక్తంగా ఇంటర్ ఫలితాల్లో అత్య ధిక మా ర్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భం గా పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, లయన్స్ క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మా టేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తూ తల్లిదండ్రుల ఆశలు ఆశ యాలను నెర వేర్చాలని కోరారు. భవిష్యత్తులో చక్కటి ప్రతిభ పాట వాలు ప్రదర్శిస్తూ, ఉత్తమ పౌరులుగా సమా జం గర్వించే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. మార్కులు సాధించిన విద్యార్థులలో బి శ్రీనిధి 458, శశి కుమార్ 467, సాయి విష్ణు 464, సాయి అవినాష్465, బి అభిరామ్ 467, డి శ్రీజ 466, ఏ రోహిత్ 451, అమూల్య 471, శ్రీ సంజ న465, జి సాయినాథ్ రెడ్డి 455, విశ్వతేజ 468,పి స్వేచ్ఛ 990, శివకుమార్ 978, సుశాంత్ 977, ఓ కావ్య972 ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు,లయన్స్ క్లబ్ సభ్యులు ఆడెపు సదానందం, పెరు మండ్ల హర్ష చక్రవర్తి, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, దావల్ల నరేందర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** జైపూర్ మండలంలోని టేకుమట్ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార ససంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. 17 కంటే తక్కువ మాయిశ్చర్ ఉండేటట్లు చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.,రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. మేలైన మొదటి రకం వరి ధాన్యానికి రూ 2320, రెండవ రకం ధాన్యానికి రూ 2300, ఒక క్వింటాల్ కంటికి ప్రభుత్వాన్ని నిర్ణయించిన ధరలను అంతేకాకుండా సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ప్రకటించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి ఫయాజుద్దీన్,మాజీ వైస్ ఎంపిపి సత్యనారాయణ రావు ,వ్యాపార వేత్త ముక్త శ్రీనివాస్, బల్ల వెంకటేష్, పాత ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ రైతులు సెంటర్ ఇంచార్జి శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో కాశ్మీర్ మృతులకు నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు

**సుల్తానాబాద్, ఎప్రిల్ 23(నినాదం న్యూస్) :** కాశ్మీర్లో జరిగిన మారణ హొమాన్ని సుల్తానాబాద్ మున్సిపాలిటీ బీజేపీ శ్రేణులు ముక్త కంఠంతో ఖండించారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు ని వాళులర్పించారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బి జెపి శ్రేణులు మాట్లాడుతూ, దేశంలో పాకిస్తాన్ ఉ గ్రవాదులు దేశ ప్రజల పై దాడి చేస్తే ఊరుకునేేద ని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక శక్తులపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని పే ర్కొన్నారు.అమాయక ప్రజలను పొట్టన పెట్టుకు న్న తీవ్ర వాదులను అంతంచేయాలని, మరణిం చిన కుటుంబాలకు నివాళులర్పించారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు,బిజెపి యువ నాయకుడు కందునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పుష్కర పనులపై పర్యవేక్షణ చేయాలి

- పది రోజుల్లో పనుల ప్రగతిని సాధించాలి
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):** ప్రసిద్ధి గాంచిన కాళేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు సంబంధించిన పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గా తీసుకోకుండా సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.

పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తుందని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10 వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్లడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా క్వయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అలసత్వం లేకుండా ఎందుకు చెప్పున్నారని పీఈఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోలి లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసే పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలుపాలన్నారు. ఈ పరిశీలనతో జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన అవసరమే

- ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు

**కోరుట్ల, ఏప్రిల్ 23:** బాల్యం నుండే బడీడు పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం అవసరమే నని కోరుట్ల గడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో పోషణ జాతరలో భాగంగా పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఆర్. హనిక, దేశవేణి ధరణికి ప్రధానం చేశారు. పోషణ జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింత అరుణ, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, వకుళభరణం ప్రేమలత, కే.ప్రసన్నలక్ష్మి, రేంజర్ల రాజమణి, పోతుగంటి పద్మ పాల్గొన్నారు.



# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఎం.పి.సి.లో అనుష్క (987), హర్షిత (982), బీపీసీలో వైజాలి (986), హాసిని (973), సీఈసీ లో ప్రతిమ దేవి (932), కె.శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల %% జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## మొదటిసారి ప్రయత్నించాను.. కానీ ఈ అనుభవం విలువైనది

సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. తెలుగు సినిమాలతో పాటు, తమిళ, మలయాళం సినిమాల్లో కూడా కీలక పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందుతుంది. ఐశ్వర్య ముఖ్యంగా తెలుగులో భారీగా అవకాశాలు దక్కించుకుంటుందని చెప్పుకోవచ్చు. ఐశ్వర్య అద్భుతమైన నటనకు ఇప్పటికే నాలుగు సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్, ఒక కౌన్స కృష్ణమూర్తి, ఫేమస్ లవర్, రిపబ్లిక్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో జనాల్లో మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ నటుడు వెంకటేష్.. అలాగే మీనాక్షి చౌదరి ముఖ్య పాత్రలో నటించారు. వెంకటేష్కు భార్యగా ఐశ్వర్య రాజేష్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. ఇదంతా పక్కన పెడితే... ఈ హీరోయిన్ తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటుందన్న విషయం తెలిసిందే. వృత్తిపర, వ్యక్తిగత విషయాల్ని పంచుకుంటూ అభిమానులతో టచ్లో ఉంటుంది. తాజాగా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియా వేదిక అయిన ఇన్స్టాగ్రామ్లో ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం ఈ నటి హాలీడేస్ను ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 'మహాభారతం' సినిమాతో వచ్చేస్తున్న మరో స్టార్ హీరో..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇటీవల 'సికందర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్గా నటించగా.. సత్యరాజ్, కాజల్ అగర్వాల్, శర్మన్ జోషి తదితరులు ప్రధాన పాత్రల్లో కనిపించి మెప్పించారు. ఇక రిలీజ్కు ముందే ప్రమోషనల్ కంటెంట్తో ఈ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. భారీ అంచనాల మధ్య మార్చి 30న థియేటర్లలో రిలీజైంది. ఇక మొదటి షోతోనే యావరేజ్ టాక్ తెచ్చుకున్న చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయంపాలైంది. దీంతో సల్మాన్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. తర్వాత చేసే సినిమాతో అయినా తమ స్టార్ హీరో హిట్ కొడతాడా లేదా అని సందిగ్ధంలో మునిగిపోయారు. ఈ క్రమంలోనే సల్మాన్ ఖాన్ నెక్స్ట్ ప్రాజెక్ట్పై ఓ ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది.



## లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 2018లో 'ధడక్' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తన నటన, అందంతో ఆడియన్స్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈమె.. అనతికాలంలోనే స్టార్డమ్ను సొంతం చేసుకుని ప్రజెంట్ వరుస చిత్రాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇక 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అమ్మడు ప్రజెంట్ రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో నటిస్తుంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే స్టార్ట్ అయినట్లు తెలుస్తుంది. అలాగే.. 'దేవర పార్ట్ 2'లో నటిస్తుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. ఇదే కాకుండా.. రీసెంట్గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలో కూడా చాన్స్ అందుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. ఇలా తెలుగు, హిందీ అని తేడా లేకుండా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న జాన్వీ కపూర్.. ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టిందట. ఈ సినిమాతో జాన్వీ తమిళం లోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. ఇదొక వెబ్ సిరీస్ అని తెలుస్తుందగా.. పా రంజిత్ దీనికి దర్శకత్వం వహిస్తున్నట్లు టాక్. ఈ వెబ్ సిరీస్ ఈ జూలై నుంచే ప్రారంభం కానుందని తమిళ వర్గాల నుంచి టాక్ వినిపిస్తుండగా.. దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్మెంట్ రానున్నట్లు టాక్. ఇక జాన్వీ తమిళ ఎంట్రీకి కూడా సిద్ధం అవుతుందనే వార్త ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆల్ ది బెస్ట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## 40 ఏళ్ల తర్వాత తెరపైకి రియాల్టీ స్టోరీ..

కన్నడ నటి యామీ గౌతమ్ 'నువ్విలా' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత అల్లు శిరీష్ సరసన 'గౌరవం', తరుణ 'యుద్ధం' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోయింది. దీంతో బాలీవుడ్ పై ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. ప్రజెంట్ అక్కడ వరుస చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే గతేడాది 'ఆర్టికల్ 370' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకుంది. ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో యామీతో పాటు ప్రియమణి, రాజ్ అర్జున్, స్కంద సంజీవ్ ఠాకూర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించి మెప్పించారు. ఇప్పుడు 'షాబానో బేగం' చిత్రంతో బిజీగా ఉంది. ఇది 1985లో జరిగిన నిజ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన అండ్ వివాదాస్పద తీర్పులలో ఒకటైన మహమ్మద్ అహ్మద్ ఖాన్ వర్సెస్ షాబానో బేగం కేసును ఇప్పుడు 40 ఏళ్ల తర్వాత తెరపైకి తీసుకొస్తున్నారు డైరెక్టర్ సుపర్ణ వర్మ ఇందులో ఇమ్రాన్ హష్మి యామీ గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. యామీ షాబానో బేగం పాత్రలో నటిస్తుండగా.. ఆమె మాజీ భర్త మహమ్మద్ ఖాన్ పాత్రలో ఇమ్రాన్ నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. 40 సంవత్సరాల క్రితం జరిగిన ఓ నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న ఈ కథలో యామీ ఓ శక్తివంతమైన మహిళ పాత్రలో నటిస్తుందా.. ఈ సినిమాపై సినీ ప్రేమికులతో పాటు ఫ్యాన్స్లో ఎంతో ఆశక్తి నెలకొంది. కాగా.. 1978లో, ఐదుగురు పిల్లల తల్లి అయిన 62 ఏళ్ల షా బానోతో తన భర్త మొహమ్మద్ అహ్మద్ ఖాన్ ఏకపక్షంగా ట్రిపుల్ తలాక్ ద్వారా విడాకులు తీసుకున్నాడు. పోరాటం తర్వాత సుప్రీంకోర్టు 1985లో ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.



## వారి సహకారంతోనే అది సాధ్యం అయింది..

పాన్ ఇండియా హీరోయిన్ వైరల్ కామెంట్స్

చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఇక మొదటి సినిమాతో పాన్ ఇండియా రేంజ్లో హిట్ అందుకున్న ఈ అమ్మడు.. కేజీఎఫ్-2 తర్వాత తన గ్రాఫ్ మరింత పెంచుకుంది. ఇప్పుడు నేచురల్ స్టార్ నాని సరసన 'హిట్-3' నటిస్తుంది. ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్న ఈ అమ్మడు.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తెలుగు భాష నేర్చుకోవడంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. నేచురల్ స్టార్ నాని డైరెక్టర్ శైలేష్ కొలను కాంబోలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3'. హిట్ ఫ్రాంచైజీలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తుంది. నాని సొంత బ్యానర్ వాల్ పోస్టర్ సినిమాతో కలిసి యూనిమస్ ప్రొడక్షన్స్పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నా ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ ఫస్ట్ లుక్ వంటి అప్డేట్ ఆకట్టుకున్నాయి. దీంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక భారీ అంచనాల మధ్య ఈమూవీ మే 1న గ్రాండ్గా థియేట్రికల్ రిలీజ్కు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఇందులో భాగంగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీ నిధి శెట్టి మాట్లాడుతూ.. 'తెలుగు ఇండస్ట్రీ లఅడుగుపెట్టినప్పుడు కాస్త భయం అనిపించింది. అయితే నానితో కలిసి పని చేయడం స్టార్ట్ చేశాక చాలా కంఫర్ట్గా ఫీల్ అయ్యాను. ఇక తెలుగు నేను 70శాతం నేర్చుకున్నాను. తెలుగులో కొన్ని పదాలు పలికినప్పుడు వాటి పదాలు చాలా బాగా అనిపిస్తాయి. నాని, మా మూవీ టీమ్ సహాయంతో తెలుగు మరింత వేగంగా నేర్చుకోగలిగాను. వారి సహకారంతోనే ఇది ఇంత త్వరగా సాధ్యం అయింది' అంటూ చెప్పుకొచ్చింది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741